


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 01.08.2024 | సంపుటి : 11 సంచిక : 22 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## వివాదాస్పద ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్‌పై వేటు..

- ఐఏఎస్‌ను రద్దు చేస్తూ యూపీపీఎస్సీ ఆదేశాలు
- ఎలాంటి పరీక్షలకు హాజరు కాకుండా నిషేధం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** మహారాష్ట్రకు చెందిన వివాదాస్పద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ పై అవినీతి ఆరోపణల వ్యవహారంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆమె ప్రొవిజినల్

మిగతా 2లో..

## కేవీల్లో ఎంపీల కోటా పునరుద్ధరణ లేదు

స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం



**దిల్లీ(జనంసాక్షి):** కేంద్రీయ విద్యాలయాల ప్రవేశాల్లో పార్లమెంటు సభ్యులకు గతంలో ఇచ్చిన కోటాను పునరుద్ధరించే అంశాన్ని కేంద్ర

మిగతా 2లో..



# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

### ప్రమాణం చేయించిన చీఫ్‌జస్టిస్ అలోక్ అరాధే

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులు కాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం. కాగా అంతకుముందు జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో జిష్ణుదేవ్ శర్మ దంపతులకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారితో

మిగతా 2లో..

## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు

# రద్దుకావొచ్చు



### గత ప్రభుత్వం కొన్ని సాంప్రదాయాలు నెలకొల్పింది

- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్‌ల సభ్యత్వాలు రద్దు చేయలేదా!?
- నన్ను కూడా ఏ రోజూ అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు
- నా దగ్గరకు 10మంది భారాస ఎమ్మెల్యేలు వచ్చి కలిసి వెళ్లారు
- సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు
- నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలేదు
- గతంకన్నా మిన్నగా ..ప్రజాస్వామ్యంగా సమావేశాలు
- మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** కొందరు ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేయలేదా?అని ప్రశ్నించారు. ''గతంలో కొన్ని సంప్రదాయాలు నెలకొల్పారు. నన్ను ఏ రోజూ అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు. నా దగ్గరకు 10 మంది భారాస ఎమ్మెల్యేలు వచ్చి కలిసి వెళ్లారు'' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ శాసనసభ గురువారానికి వాయిదా పడిన తర్వాత రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు.'' సబితా ఇంద్రారెడ్డి మోసం అనే పదానికి భట్టి విక్రమార్క స్పష్టంగా సభలో చెప్పారు. సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్తే నాపై రెండు కేసులు పెట్టారు. భారాసలోకి వెళ్లిన సునీతా లక్ష్మారెడ్డి నాపై ఉన్న కేసులు కూడా తీయించలేదు. నేను సబితా ఇంద్రారెడ్డి పేరు ఎక్కడా తీయలేదు. ఆమెను సొంత అక్కలా భావించా. నన్ను కాంగ్రెస్‌లోకి

మిగతా 2లో..

# అసెంబ్లీలో అక్కా, తమ్ముడి లొల్లి



## రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

- ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
- తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
- సబిత మోసం చేసింది నిజమే అన్న సీఎం రేవంత్
- కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
- దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం

## ద్రవ్యవినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్

అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

వార్త 2లో

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య విని మయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకు న్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సు మారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.మంత్రి సీతక్క భారాసపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన

మిగతా 2లో..

## కాంగ్రెస్ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చినట్లు నిరూపిస్తే

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

### బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల మేరకే ఉద్యోగాల భర్తీ



- అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్
- అప్పలే కాదు.. సంపదనూ సృష్టించి ఇచ్చాం
- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అధ్వాన్నంగా ఉంది
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ చర్చలో కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపె ట్టారు. ఆపై ద్రవ్య వినిమయ బిల్లుపై సభలో చర్చను బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ మొదలు పెట్టారు. పదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి.. తెలంగాణ చీకట్లతో నిం డిపోతుందని చెప్పారని.. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా?.. అని ఉమ్మడి రాష్ట్రంలో హేళన చేశారని గుర్తుచేశారు. పదేళ్లలో రాష్ట్ర సంపద పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చాక.. మాట మారుస్తున్నారన్నారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ – తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి

మిగతా 2లో..

### కేటీఆర్ వందశాతం ఆర్టిఫీషియల్.. సున్నాశాతం ఇంటిలిజెన్స్

- బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్
- నిఖత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు
- చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా
- అసెంబ్లీలో కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు సమాధానం


**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారా స్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే

మిగతా 2లో..

# తుడిచిపెట్టుకుపోయాయి

### వయనాడ్ విపత్తులో ఆనవాళ్లే లేకుండా పోయిన గ్రామాలు

- ఘోర దుర్ఘటనలో 163కు చేరిన మృతుల సంఖ్య
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- వరద ప్రాంతాల్లో నేడు రాహుల్, ప్రియాంకల పర్యటన



**తిరువనంతపురం(జనంసాక్షి):** వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తుచేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది

మిగతా 2లో..

## వయనాడ్ విపత్తుపై ముందే హెచ్చరించాం

- రాజ్యసభలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన
- లేదు.. అంతా అబద్ధం
- కేరళకు ముందస్తు హెచ్చరికలేమీ చేయలేదు
- అమిత్ షా వ్యాఖ్యలపై కేరళ సీఎం పినరయి విజయన్

2లో

### అసెంబ్లీ ప్రాంగణంలో

## భారాస నిరసన

- సీఎం క్షమాపణ చెప్పాల్సిందే..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల డిమాండ్
- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు

**హైదరాబాద్ (జనంసాక్షి):** బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ పోడియంలోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారం నశించాలి అని డిమాండ్ చేస్తున్నారు. సబితకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని

మిగతా 2లో..

# హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

### సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా దారుణ హత్య

### ఇరాన్‌లో గార్డుతో సహా హనియాను కాల్చిచంపిన దుండగులు



**టెహ్రాన్(జనంసాక్షి):** గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ తో పోరాటం చేస్తున్న హమాస్ కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా (62) ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌ను ఉటంకిస్తూ ఈ కథనం ప్రసారం చేసింది. మరోవైపు హమాస్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశాడు. ఇది కుట్రపూరిత చర్య. దీనికి బదులు తప్పదు అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు. ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ తెలుసుకుంది. అయితే, వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికార ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయాలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలోని ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990లో తొలిసారిగా హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్

మిగతా 2లో..

### కోచింగ్ సెంటర్లో ముగ్గురు విద్యార్థుల మృతి

## అధికారులు ఎవరైనా జైలుకు వెళ్లారా?

### ఢిల్లీ మున్సిపల్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రావూస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృతి చెందిన ఘటనలో మున్సిపల్ అధికారుల తీరుపై దిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇప్పటివరకు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. ఉచితాలకు ప్రాధాన్యం ఇస్తే ఇలాంటి పరిణామాలే ఎదుర్కోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. విద్యార్థుల మరణాలపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేయాలంటూ

మిగతా 2లో..

### నార్సింగిలో చిన్నారిపై అత్యాచారం,హత్య కేసు..

## దోషికి ఉరిశిక్ష సరైందే



### దిగువ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలోని నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో దోషికి హైకోర్టు మరణ దండన విధించింది. 2018లో నార్సింగిలో చిన్నారిపై సెంట్రింగ్ కార్మికుడు దినేశ్ కుమార్

మిగతా 2లో..

# తెలంగాణ రైతురుణమాఫీ భేష్

### హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి

మిగతా 2లో..

# జిఎస్టీ వాతలపై గడ్కరీ గరం గరం

- కేంద్ర బడ్జెట్‌పై సొంత పక్షం నుంచే నిరసన గళం
- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జిఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం జిఎస్టీని ఉపసంహరించుకోవాలని

మిగతా 10లో..

## తెలంగాణ గవర్నర్‌గా
# జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

పాటు డీజీపీ జితేందర్ ఘన స్వాగతం పలికారు. అలాగే త్రివిధ దళాల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఇతర ఉన్నత అధికారులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. అనంతరం గవర్నర్ సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన రాష్ట్ర గవర్నర్‌గా బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. మొన్నటి వరకు తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణ వ్యవహరించిన విషయం తెలిసిందే. రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది.

# తుడిచిపెట్టుకుపోయాయి

వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలపై సుదర్శన్ అనే డ్రైవర్ తన అనుభవాలను వివరించారు. మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మెలకువ వచ్చింది. ఎప్పుడూ వినని నీటి ప్రవాహన శబ్దాలు వినిపించాయి. వెంటనే లేచాను. కరెంటు లేదు. చుట్టూ చీకటి అలుముకుంది. ఇన్వర్టర్ కూడా పని చేయడం లేదు. ఇంట్లో ఉన్న పరిస్థితి చూస్తే అది నీటిలో కొట్టుకు పోయిందని అర్థమైంది. ఇంటి బయట ఉండాల్సిన నా జీపు తలుపులు పగలగొట్టుకొని ఇంట్లోకి వచ్చేసింది. ఇంట్లో ఉన్న చాలా వస్తువులు పూర్తిగా నీట మునిగిపోయి ఉన్నాయి. రెండు అడుగులు కూడా వేయడానికి లేని పరిస్థితి ఉంది. ఏదోలా బయటకు వచ్చి చూస్తే మొత్తం మట్టి దిబ్బలే కనిపించాయని అన్నారు. వాయనాడ్‌లోని చూరల్‌మలలో ఉంటున్న సుదర్శన్ డ్రైవర్‌గా వర్క్ చేస్తున్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల గురించి పొరుగు వారితో మాట్లాడుతూ ఏం జరుగుతుందో అని భయపడ్డారు. అనుకున్నట్టే ఆ రాత్రి భయానక వాతావరణం వాళ్లకు అనుభవంలోకి వచ్చింది. మొదట ముండక్కై పట్టణాన్ని కొండచరియలు ముంచేశాయి. తర్వాత చూరల్‌మల గ్రామాన్ని కమ్మేశాయి. సుదర్శన్ భయపడింది వాళ్ల అమ్మ భవానీ కోసం. ఆమె క్యాన్సర్ రోగి. తన ఇంట్లో మరికాసేపు ఉంటే కచ్చితంగా తామూ మునిగిపోతామని గ్రహించి సుదర్శన తన తల్లిని తీసుకొని అతి కష్టమ్మీద టెర్రస్‌పైకి వెళ్లాడు. 'ఆ క్షణంలో మా అమ్మను రక్షించుకోవాలనే ఆలోచన ఒక్కటే నా బుర్రలో తిరుగుతోంది. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.

**నేడు వయనాడ్‌లో రాహుల్, ప్రియాంకల పర్యటన**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం కేరళలోని వయనాడ్‌ను సందర్శించి కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటన బాధితులను పరామర్శిస్తారని వర్గాలు తెలిపాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాహుల్, ప్రియాంక బుధవారం వయనాడ్‌ను సందర్శించవలసి ఉండగా భారీ వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా వారు అక్కడకు చేరుకోలేరని అధికారులు తెలియచేశారు. దీంతో వారిద్దరూ తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మేప్పడిలోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాల, సెయింట్ జోసెఫ్ అప్పర్ ప్రైమరీ స్కూలులో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను రాహుల్, ప్రియాంక గురువారం సందర్శిస్తారని వర్గాలు తెలిపాయి. మేప్పడిలోని డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీని కూడా వారిద్దరూ సందర్శిస్తారని వారు చెప్పారు.

# వయనాడ్ విపత్తుపై ముందే హెచ్చరించాం

**న్యూఢిల్లీ,తిరువనంతపురం(జనంసాక్షి):** కేరళ విలయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుగానే హెచ్చరించామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. జులై 23నే వయనాడ్ ప్రకృతి వైపరీత్యంపై సీఎం పినరయ్ విజయన్‌కి కేంద్ర బలగాలు హెచ్చరించాయని వెల్లడించారు. అయితే కేరళ ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోలేదని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బెటాలియన్‌ల రాకతో కూడా అప్రమత్తం కాలేదని విమర్శించారు.కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 185కి చేరగా, ఇంకా 225 మంది ఆచూకీ లభించలేదు. ఈ విషాద ఘటన తరుణంలో మోదీ ప్రభుత్వం కేరళ సర్కార్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ఏడు రోజుల ముందే జులై 30న ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, జులై 24న మరో హెచ్చరిక పంపినట్లు షా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. అప్పటికే 9 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపినట్లు వివరించారు. అయితే కేంద్రం ముందస్తు హెచ్చరికలతో ఒడిశా, గుజరాత్ సహా పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయని, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే కేరళ ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గేదని తెలిపారు. అయితే ఇప్పటివరకు 185 మృతదేహాలను వెలికితీసినట్టు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు.

**కేరళకు ముందస్తు హెచ్చరికలు చేయలేదు**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అయిన కేరళ రాష్ట్రం వయనాడ్‌కు భారత వాతావరణ శాఖ ముం దుగానే రెడ్ అలర్ట్ జారీ చేసిందన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను కేరళ సీఎం పినరయి విజయన్ ఖండించారు. ఈ విషయంలో తమకు ఎలాంటి ముందస్తు అప్రమత్తత సంకేతాలు జారీ చేయలేదని పేర్కొన్నారు. 'విపత్తుకు ముందు కేంద్రం వయనాడ్‌కు రెడ్ అలర్ట్ ప్రకటిం చిందనేది అవాస్తవం. అధికారులు హెచ్చరికలు జారీ చేయడానికి ముందే కొండచరియలు విరిగిపడ్డాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పును ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడానికి ఇది సమయం కాదు. కష్టా?లో ఉన్న ప్రజలకు భరోసానివ్వాల్సిన సమయమిది. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలి. ఇందుకోసం కేంద్రం మాకు సంపూర్ణంగా సహకరించాలి.

# కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు కావొచ్చు

ఆహ్వానించి.. ఆమె భారాసలోకి వెళ్లారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ తీసుకో నేను పనిచేస్తా అని చెప్పి.. టికెట్ రాగానే సబిత భారాసలోకి వెళ్లారు. జగదీశ్‌రెడ్డి గంటా 10 నిమిషాలు మాట్లాడారు. కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డిలు మొత్తం 6గంటలు మాట్లాడారు. సబితకు మాట్లాడే అవకాశం ఇచ్చాం. ఆమె వ్యక్తిగత ప్రస్తావన తెస్తే.. మిగిలినది నేను చెప్పా. కేసీఆర్, హరీశ్‌రావు సభ్కకు ఎందుకు డుమ్మా కొట్టారు. సబితా ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా కేసీఆర్, హరీశ్‌రావు అండగా నిలవాలి. సభలో గందరగోళం చేసేందుకే కేటీఆర్ సభకు వస్తున్నారు.మేం సరిపోతం అంటే ఫ్లోర్ లీడర్‌గా కేసీఆర్ ఎందుకు? కేటీఆర్ ఉండొచ్చు కదా. బాధ్యత లేని వ్యక్తి కేసీఆర్. అధికారం లేపోతే ప్రజలు అవసరం లేదన్నట్టు ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌పై ఇంత చర్చ జరగలేదు. ప్రజాస్వామ్యబద్ధంగా సభ నడుస్తోంది. కేంద్ర బడ్జెట్‌కు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ పెట్టాం. ఈ రోజు మొత్తం బడ్జెట్‌కు ఆమోదం తెలిపాం" అని సీఎం వివరించారు .నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది.. కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా ఆలోచన..అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్‌కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు. నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ తాగారు.. కలవడం, అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాక పోవచ్చు..అని అన్నారు.

## కేటీఆర్ వందశాతం ఆర్టిఫీషియల్..
## సున్నాశాతం ఇంటిలిజెన్స్

రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు.

## తెలంగాణలో
## రైతురుణమాఫీ భేష్

చట్టబద్దత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఔఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ ప్రక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

## దోషికి మరణదండన సరైందే

కిరాతకానికి ఒడిగట్టిన ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది.ఈ కేసులో నిందితుడికి రంగారెడ్డి కోర్టు 2021లో ఉరిశిక్ష విధించగా.. ఆ తీర్పును అతడు హైకోర్టులో సవాల్ చేశాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని సమర్థించింది.

## అసెంబ్లీ ప్రాంగణంలో భారాస నిరసన

బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు.ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ కలుగజేసుకుని.. మాజీ మంత్రి సబితా అని పేరు తీసుకోవటంతో ఆమెకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. అయినప్పటికీ స్పీకర్.. ఒవైసీ మాటలను పట్టించుకోలేదు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనను ప్రభుత్వం పట్టించుకోవట్లేదు

## ద్రవ్య వినిమయ బిల్లుకు
# అసెంబ్లీ ఆమోదం

**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లను ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడింది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు టా÷-గ్గ÷ట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## కేవీల్లో ఎంపీల కోటా పునరుద్ధరణ లేదు

ప్రభుత్వం మరోసారి తోసిపుచ్చింది.అటువంటి ప్రతిపాదన లేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌధరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు."ఎంపీల కోటాతోసహా ప్రత్యేక విభాగాల్లో ప్రవేశాలు కల్పించేందుకు అవకాశం ఉండేది. దాంతో తరగతుల్లో విద్యార్థి-టీచర్ నిష్పత్తి భారీగా పెరిగిపోతుంది. ఇది బోధనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఈ క్రమంలో ఈ కోటాను పునరుద్ధరించే ప్రతిపాదనేదీ ప్రస్తుతానికి కేంద్రం వద్ద లేదు" అని వెల్లడించారు.ఎంపీల కోటాలో భాగంగా కేవీల్లో ఒక ఎంపీ గరిష్ఠంగా 10మంది పిల్లలను సిఫార్సు చేయొచ్చు. లోక్‌సభ, రాజ్యసభ కలిపి 788 సభ్యులుండా వీరందరికి ఏడాదిలో 7880 మంది విద్యార్థులను కేవీల్లో చేర్పించే విచక్షణాధికారం ఉండేది. అటు జిల్లా మేజిస్ట్రేట్‌లు కూడా 17 మందిని సిఫార్సు చేసే అధికారం ఉండేది. ఇలా కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు విద్యార్థులను సిఫార్సు చేసే పలు కోటాలను కేంద్రం 2022 ఏప్రిల్‌లో రద్దు చేసింది. తిరిగి వాటిని పునరుద్ధరించే యోచన లేదని మరోసారి స్పష్టం చేసింది.

# అసెంబ్లీలో అక్కాతమ్ముడి లొల్లి

ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చు కున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆ రోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. నేను చెప్పింది నిజమో.. కాదో.. సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని రేవంత్ చెప్పారు. ఈ క్రమంలో కేటీఆర్ వెనకాల ఉన్న అక్కల మాట వినొద్దని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపారు. వెల్ లోకి దూసుకొచ్చి ఆందోళన చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వచ్చారని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని తమ్ముడిగా పార్టీలోకి ఆహ్వానించానన్నారు. సీఎం రేవంత్ పదే పదే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే స్పీకర్ కలుగజేసుకుని సభా నాయకుడిని అగౌరవ పరుస్తున్నారని సబితకు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సబితా అనుభవించిన పదవులు మొత్తం అన్నీ ప్రస్తావించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ఓ దళితుడికి ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. 'కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..?' అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు. చర్చ పక్కదోవ పట్టడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

## హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయపరమైన సలహాలిస్తూ ఆయనకు కుడి భుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత.. హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా ఎంపికై గాజా పట్టీని పాలించాడు. అయితే, 2007 జూన్‌లో పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు. నాటి నుంచి గాజాలో ఫతా-హమాస్ యుద్ధం జరుగుతోంది. దీంతో అబ్బాస్ ఆదేశాలను పక్కనపెట్టి గాజాలో ప్రధాని బాధ్యతల్లో కొనసాగాడు. 2017 హమాచ్ చీఫ్‌గా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అమెరికా అతడిని ప్రపంచ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. 2019లో గాజా పట్టిని వీడి అప్పటి నుంచి ఖతర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హనియా ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు, మనవరాళ్లు మరణించినట్లు అప్పట్లో హమాస్ ప్రకటించింది.

## అధికారులు ఎవరైనా జైలుకు వెళ్లారా?

దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం తాజాగా విచారించింది. ఈనేపథ్యంలో అధికారుల తీరును తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలుచేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. బాటసారులపై పోలీసుల చర్యలు ఉంటాయి. కానీ, ఎంసీడీఅధికారులపై లేవం టూ విమర్శించింది. పట్టణ నిర్వహణ ప్రణాళికపై అధికారులను ప్రశ్నించింది. మీరు ఈ కేసులో జూనియర్ అధికారులను అయితే తొలగించారు. కానీ, పర్యవేక్షించాల్సిన సీనియర్ అధికారుల సంగతేంటి? ఎంసీడీ నుంచి ఎవరైనా జైలుకు వెళ్లారా?' అని కోర్టు ప్రశ్నించింది.

## కాంగ్రెస్ ఉద్యోగం ఇచ్చినట్లు నిరూపిస్తే
# రాజకీయ సన్యాసం తీసుకుంటా

పోతాయన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు టాప్-4 స్టేట్స్‌లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదని ప్రశ్నించారు. ఓట్లకు ముందేమో అభయహస్తం.. ఓట్ల తర్వాత శూన్యహస్తమని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. మంచి నిర్ణయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలా దివాలా తీసిందనడం కరెక్ట్ కాదన్నారు. కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కరోనా ముందు తాము కూడా జీతాలు సక్రమంగానే ఇచ్చామని చెప్పారు. రైతుబంధు, పింఛన్లు, కల్యాణలక్ష్మి ఆగవద్దని అనుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సాయం ఆపకూడదని నిధులు మళ్లించి ఉండవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాలు లేవని.. బీఆర్ఎస్ పాలనలో అప్పులు.. రెవెన్యూ బిల్లులకు లోబడి ఉన్నామన్నారు. మేం చేసిన నికర అప్పు రూ.3,85,340 కోట్లు మాత్రమే. మేం చేసిన అప్పులు చెప్పినవాళ్లు.. మేం ఇచ్చిన ఆస్తుల గురించి చెప్పాలి. సందప చూస్తేనే అప్పులు ఇస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే.. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అశోక్‌నగర్ వచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. నిజంగా రాహుల్ ట్వీట్, వీరి నిర్వాకం చూసిన తర్వాత గోబెల్స్ బతికి ఉంటే వీళ్ల దగ్గర ట్యూషన్ నేర్చుంటా అని పోతుండే. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని బ్జడెట్‌లో చెప్పారు. నోటిఫికేషన్లు ఎప్పుడు ఇచ్చారు.. పరీక్ష ఎప్పుడు జరిగింది. నియామకాలు ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్**

కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతలాకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకొని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు.

## వివాదాస్పద ప్రొబేషనరీ
## పూజా ఖేడ్కర్ పై వేటు

అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. అంతేగాక, భవిష్యత్తులో మళ్లీ నియామక పరీక్షలు రాయకుండా డిబార్ చేసింది. ఈమేరకు అధికారులు బుధవారం ఆదేవాలు ఇస్తూ వివరాలు వెల్లడించారు. పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్ పై అధికార దుర్వినియోగంతో పాటు యూపీఎస్సీలో తప్పుడు అఫిడవిట్ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ వ్యవహారంపై యూపీఎస్సీ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే ఆరోపణలపై వివరణ ఇవ్వాలంటూ ఖేడ్కర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే, దీనికి ఆమె నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. జులై 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించాం. కానీ, ఆమె ఆగస్టు 4 వరకు గడువు కావాలని కోరింది. ఇందుకు తిరస్కరించి.. జులై 30 వరకు అదనపు సమయం కల్పించాం. ఇదే చివరి అవకాశమని.. ఎలాంటి పొడిగింపులు ఉండవని స్పష్టంచేశాం. కానీ, ఆమె గడువులోగా తమ సమాధానాన్ని సమర్పించలేదు. అందువల్ల సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్-2022లో ఆమె ప్రొవిజినల్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తున్నాం. భవిష్యత్తులో కమిషన్ నిర్వహించే నియామక పరీక్షలు/ఎంపికలకు హాజరుకాకుండా శాశ్వతంగా డిబార్ చేస్తున్నాం అని యూపీఎస్సీ ఓ ప్రకటనలో వెల్లడించింది. యూపీఎస్సీ పరీక్ష నిబంధనల్ని అతిక్రమిస్తూ అవకాశాలు వాడుకొని ఆమె నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించామని గతంలో కమిషన్ పేర్కొంది. తన పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఫొటోగ్రాఫ్/సంతకం, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, చిరునామాకు సంబంధించిన పత్రాలన్నీ మార్చడం ద్వారా మోసపూరిత ప్రయత్నాలకు పాల్పడ్డారని వెల్లడించింది. ఈ క్రమంలోనే ఆమె ప్రొబేషన్‌ను నిలిపివేసి.. ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించగా ఆమె అక్కడికి వెళ్లలేదు.

# మత సామరస్యాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలి





- ద్వేషభావాన్ని తగ్గించే కార్యక్రమాలను నిర్వహించాలి
- ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్
- మతోన్మాదులను సైద్ధాంతికంగా ఓడించాలి
- మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్
- మతోన్మాదం - సెక్యులరిజంపై వామపక్ష పార్టీల రాష్ట్ర సదస్సు

**హైదరాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** ప్రజల్లో మతసామరస్యాన్ని పెంచే, ద్వేషభావాన్ని తగ్గించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ సూచించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం హైదరాబాద్లోని బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మతోన్మాదం–సెక్యులరిజం అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఓట్లు, సీట్లపరంగా మతోన్మాద శక్తులు బలహీనపడ్డట్టు కనిపిస్తున్నా, దేశంలో దాని ప్రభావం ఇంకా ఉందని తెలిపారు. అది నాటిన విష అవశేషాలు కొన్ని దశాబ్దాల పాటు ఉంటాయని హెచ్చరించారు. చరిత్రను పునర్ వ్యాఖ్యానిస్తూ మత విభజన, తీవ్ర జాతీయవాదంతో కార్పొరేట్ ఆధిపత్య దిశగా సాగుతున్నదని వివరించారు. మతతత్వం, జాతీయవాదం కలిసి మత జాతీయవాదంగా మారి ప్రమాదం పెరిగిందన్నారు. సోషల్ ఫాసిజం మరింత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. మతసామరస్య శక్తులు, వామపక్షాల వైఫల్యం కూడా మతోన్మాద శక్తుల పెరుగుదలకు దోహదం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మతోన్మాదులు వదులుతున్న కథనాలకు (న్యారేటివ్స్ కు) విరుగుడు కథనాలను (కౌంటర్ న్యారేటివ్స్) సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ మతోన్మాదులను ఓట్లపరంగా ఓడించడం తాత్కాలికమేననీ, సైద్ధాంతికంగా ఓడించాలని సూచించారు. మతోన్మాద ప్రమాదంపై చేస్తున్న ప్రచారం తటస్థులు, మతోన్మాద అనుకూలురు వద్దకు వెళ్లే భాషను ఉపయోగించాలని సలహా ఇచ్చారు. ప్రజల సామాజిక, ఆర్థిక అంశాలు ముందుకొస్తే మత రాజకీయాలు వెనుకబాటు పడతాయని తెలిపారు. మైనార్టీ మతోన్మాదం మెజార్టీ మతోన్మాదం పెరగడానికి కారణమవుతున్నదనీ, అందుకే మైనార్టీ మతోన్మాదాన్ని కూడా ఏ మాత్రం ఉపేక్షించడం సరికాదని అభిప్రాయపడ్డారు. సెక్యులరిజాన్ని నిర్దిష్ట రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇందు కోసం నూతన ప్రచార శైలి అవసరమని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి నర్సింహారావు, హైదరాబాద్ సిపిఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్, సిపిఐఎంఎల్ మాస్లైన్, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ, ఎస్యుసిఐ, సిపిఐఎంల్ లిబరేషన్, ఆర్ఎస్పి, పార్టీల నుండి రాష్ట్ర నాయకులు ప్రసంగించారు.

# కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలి

- వ్యవసాయ రంగాన్ని కాపాడాలి
- కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు



**హైదరాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడి, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని ఈరోజు (జూలై 31న) సుందరయ్య పార్క్ దగ్గర జరిగిన కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రుణమాఫీ చేయాలని, ఎరువుల సబ్సిడీకి కోత విధించడాన్ని ఆపాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, పరిశోధన రంగాన్ని కార్పొరేట్ విత్తన కంపెనీలకు అప్పగించొద్దని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్, పశ్య పద్మ, పి. ప్రభాకర్, మామిడాల బిక్షపతి, ఆర్ వెంకట్ రాములు, విస్సా కిరణ్ ,కన్నెగంటి రవి మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసిందని, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని,రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నదని, 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి గారు ప్రకటించారని అన్నారు. స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించి,కొనుగోలుకు చట్టబద్దత కల్పించాలి కానీ ధరల స్థిరీకరణ నిధి లో కోత పెట్టిందని అన్నారు. ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కోత విధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదు. సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదని,పైగా బిజెపి యం ఎల్ ఏ మోటార్ లకు మీటర్లు పెడితే తప్పేముందని మాట్లాడుతున్నరంటే, రైతులకు ఉచిత విద్యుత్ ను వ్యతిరేకిస్తున్నారని స్పష్టమౌతున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పి జంగారెడ్డి, మూడు శోభన్, డి బాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు యం ధర్మానాయక్,కోట రమేష్, శ్రీ రాములు, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేరుతో ఫేక్ మెసేజ్‌లు



**వరంగల్ ప్రతినిధి, జూలై 31(జనంసాక్షి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ సత్య శారద పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేక్ నంబర్లతో డబ్బులు కావాలంటూ సందేశాలు పంపిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త.. కలెక్టర్ సత్య శారదా మీటింగ్ లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 94784977145 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు.ఈ సందేశాన్ని గమనించిన కలెక్టర్ సత్య శారదా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. మరియు వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

# ఉద్యోగాలపై కెటిఆర్ విమర్శలు

- కోట కోడి కథలు చెప్పొద్దని ఎద్దేవా
- విమర్శలు తిప్పికొట్టిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూలై31 (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. ద్రవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ సందర్భంగా కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామిలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని.. మేము చేయకపోతే ప్రజలు బుద్ది చెబుతారని.. ప్రతిపక్ష నేతలు కొంచం ఓపికగా ఉండండాలని ఆమె సూచించారు. పదేళ్లలో మీరు చేయలేదనే మమ్ములను ఎన్నుకున్నారని, పదినెలలకూడా కాకుండానే విమర్శలు చేస్తే ఎలా అని సీతక్క నిలదీశారు. ఇంటింటికీ ఉద్యోగం పేరుతో పదేళ్లపాటు బీఆర్ఎస్ మోసం చేసిందని.. దీంతో పదేళ్ల పాటు ఓయూకు వెళ్లలేని పరిస్థితి తెచ్చుకున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. వారి ఉద్యోగాల వ్యవహారం కోట శ్రీనివాసరావు కోడి కథలా ఉందన్నారు. అశా వర్కర్లు, అంగన్‌వాడీల తల్లిదండ్రుల పింఛను గత ప్రభుత్వం తొలగించిందని, చిరుద్యోగుల తల్లిదండ్రుల పింఛను తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేకే ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని అన్నారామె. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు కూడా ఇవ్వలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలలపాటు జీతాలు ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు. అయితే ఓపికగా ఉండాల్సింది మంత్రులేనని.. తాము కాదని కేటీఆర్ అన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామిలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారని, సన్నాసులు గ్రూప్ టూ వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని, జీవో 46 సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు కష్టానికి ఖరీదు కట్టడమే తప్పని.. రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామన్నారని.. బడ్జెట్లో ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఓట్లు లేవు కాబట్టి రైతు భరోసా ఇస్తారా? ఎత్త గొడతారా?.. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన మాట నిలుపుకోవాలన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తే రెండుసార్లు ప్రకటనలు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేవలం రూ. 12వేలు మాత్రమే రుణ మాఫీకి ఖర్చు చేశారని కేటీఆర్ అన్నారు.



## గుణకు న్యాయరత్న అవార్డు

(మంచిర్యాల, జనంసాక్షి) : జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13న (తాను హాజరవ్వలేదు) దేశవ్యాప్తంగా 105 మందికి ప్రకటించిన అవార్డులో న్యాయవాది ఎం.వి. గుణ కు న్యాయరత్న అవార్డు ఇచ్చారు. బుధవారం తనకు న్యాయరత్న అవార్డు చేరిందని పేర్కొన్నాడు.

## ఎపి కేబినేట్ భేటీ వాయిదా

**అమరావతి, జూలై 31 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ఆగస్టు 2న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగవలసిన సమావేశం వివిధ ప్రభుత్వ కార్యాక్రమాల వల్ల వాయిదా వేశారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు పింఛన్ల (పంపిణీ కార్యక్రమం ఉండడంతో సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. పింఛన్ల పంపిణీని పండుగ వాతావరణంలోఅన్ని నియోజకవర్గాలు, గ్రామాల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది.

# సిఎం రేవంత్‌తో మంత్రాలయ పీఠాధిపతి భేటీ

**హైదరాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామిజీ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసారు. ఆగష్టు 20,21,22న మంత్రాలయంలో జరిగే రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు ముఖ్యమంత్రిని పీఠాధిపతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. స్వామితో పాటు ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, చిట్టెం పర్ణికా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డిలు సిఎంను కలిశారు. ఈ సందర్భంగా సిఎం పీఠాధిపతిని సన్మానించారు.






# ప్రభుత్వానికి సినీ పరిశ్రమ సహకరించడం లేదా?

- గద్దర్ అవార్డులపై ఎందుకీ ఆలస్య స్పందన
- గద్దర్ పేరు పెట్టడం ఇష్టం లేకనేనా?
- సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ



**హైదరాబాద్, జూలై31 (జనంసాక్షి) :** సినీపరిశ్రమ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ప్రకటించినా పెద్దగ ఆస్పందన రాలేదు. మరోమారు దీనిపై ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేరుగానే చెప్పాను. నంది అవార్డులకు బదులుగా గద్దర్ అవార్డులు ఇస్తామని చెప్పినా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ వైపు నుంచి ఎలాంటి ముందడుగు పడలేదని.. కనీసం సంప్రదించలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చిరంజీవి స్పందించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఫిలిం చాంబర్ ను అప్రమత్తం చేశారు. నేడో రేపో ఇండస్టీ బృందం ప్రభుత్వ పెద్దల్ని కలవొచ్చు. కానీ అసలు సమస్య అది కాదని.. రేవంత్ సినీ ఇండస్టీ నుంచి మరింత సహకారం కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. సిఎంను కలసి మాట్లఅడుతామన నిర్మాత తమ్మారెడడ్డి భరద్వాజ కూడా తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొంత మంది సినీ ప్రముఖులు కలిశారు. అవన్నీ వ్యక్తిగత భేటీలు. ఇండస్టీ తరపున ఎవరూ ప్రత్యేకంగా ప్రతినిధి బృందంగా కలవలేదు. సహకారం కోరలేదు. గత ప్రభుత్వంతో ఇండస్టీ పెద్దలు ఎంతో సఖ్యతగా ఉండేవారు. అయిన దానికి కాని దానికి సపోర్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. ఉదాహరణకు.. మొక్కలు నాటే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం పిలుపునిస్తే.. సినీ ప్రముఖులంతా మొక్కలు నాటి వాటిని సోషల్ మీడియాలో పెట్టేవారు. గొప్ప కార్యక్రమం చేపట్టారని అభినందించేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం పిలుపునిచ్చినా స్పందన కానరావడం లేదు. కొద్ది రోజుల క్రితం.. సినిమా ప్రారంభానికి ముందో తర్వాతో.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా సందేశం ఉండాలని రేవంత్ ప్రకటించారు . దీనిపై ఒకరిద్దరు తప్ప పెద్దగా ఎవరూ స్పందించలేదు. సిద్దార్థ్ ఇంకా వ్యతిరేకంగా స్పందించారు. తమకు ఉన్న బాధ్యత గురించి ఆయన చెప్పాలా అన్నట్లుగా మాట్లాడారు. తర్వాత క్షమాపణలు చెప్పారు కానీ..అప్పటికే నెగెటివ్ గా వెళ్లిపోయింది. ఇండస్టీ మొత్తం ఈ అంశంపై ఓ తీర్మానం చేసి.. సీఎం నిర్ణయం ద్వారా... సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తామని సమైక్యంగా చెప్పలేకపోయారు. ఇది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహనానికి గురి చేసి ఉంటుందని అంటున్నారు. సినిమా ఇండస్ట్రీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోంది. భారీ సినిమాలు వస్తే ఎక్స్ ట్రా షోలు, టిక్కెట్ రేట్ల పెంపకం వంటి విషయాల్లో వారు అడినట్లుగానే ఉత్తర్వులు ఇస్తున్నారు. కనీసం తిప్పించుకోవడం లేదు కూడా. ఈ మాత్రం సహకారం అందే ప్రభుత్వం పట్ల ఇండస్టీ నిర్లక్ష్యంగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామన్నారు. ఈ అవార్డులపై ఇండస్ట్రీ ఆసక్తి చూపించలేదు. బహుశా పేరు కారణం కావొచ్చన్న వాదన ఉంది. కానీ గద్దర్ అవార్డులు అనేది గొప్పగా లేవని.. ఓ అవార్డుకు ఆ పేరు పెట్టి మిగతా మొత్తానికి నంది లేదా.. మరో ఉన్నతమైన పేరు పెట్టాలన్న ఆలోచనను యినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉందన్న అభిప్రాయం ఉంది. అయితే అదే విషయం చర్చించవచ్చు. కానీ అలాంటిదేమీ లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సినీ ఇండస్టీ .. ఏపీ ప్రభుత్వంలోనే ఎక్కువ సఖ్యతగా ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు ఇప్పటికీ ఏపీ ప్రభుత్వానికే రిపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ తర్వాత కొన్ని ఘటనలు జరిగాయి. డ్రగ్స్ కేసులు.. కొన్ని చెరువుల ఆక్రమణలు.. రోడ్ల వెడల్పు వంటి అభివృద్ధి పనులు ఇలా వరుస పెట్టి జరగడంతో సీన్ మారిపోయింది. అంతా బీఆర్ఎస్ పెద్దలకు దగ్గరయ్యారు. అప్పట్నుంచి బీఆర్ఎస్ కు సపోర్టుగా ఉంటూనే వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ సహకరిస్తున్నా.. అంతగా సహకారం చూపించడం లేదు. కానీ రేవంత్ కూడా గతంలో ప్రభుత్వంపై చూపించినంత ప్రేమ తన ప్రభుతవంపై చూపించాలని కోరుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది.

# నా భూమి నాకు పట్టా చేయండి

- పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు ఆవేదన

**పెద్దవంగర జూలై 31(జనం సాక్షి) :** నా భూమి నాకు పట్టా చేయాలని ఓ రైతు ఆవేదన. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం లో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోచారం గ్రామానికి చెందిన. కాలేరు సోమయ్య తెలిపిన వివరాల ప్రకారం..పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన రైతు కాలేరు సోమయ్యకు పోచారం గ్రామ శివారులో తాతల ఆస్తి గల 98 15.16 గుంటల భూమి కలదు తాత అయిన షంబయకు ఇద్దరు కుమారులు వారికి సమానంగా భూమి 7.28 గుంటలు కలదు చిన్న కుమారుడైన లక్ష్మయ్యకు ముగ్గురు కుమారులు వారి భాగంలో నుండి 5 ఎకరాల 20 గుంటలు సర్వేనెంబర్ 98 3.02 మరియు 91 2.18 గుంటలు శ్రీశ్రీకి అమ్మినారు సర్వే నెంబర్ 98/1లో 3.02 వ్యవసాయ భూమి ఉన్నది.గతంలో కాలేరు సోమయ్య పేరు మీద పట్టాగా ఉన్న తెలంగాణ పట్టా పాస్ బుక్ వచ్చి ఉంది కానీ ఇటీవ కాలంలో 2022 వ సంవత్సరం లో ఉన్నది.కాలేరు శ్రీ శ్రీ తన పేరు మీద గత తహసీల్దార్ పెండింగ్ మోటివేషన్ అప్లై చేయగా వారికీ పట్టామార్పి జరిగింది.ఆ తరువాత తన భార్య కాలేరు స్రవంతి పేరు మీదకి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించాడు.పోయిన యాసంగి సీజన్లో రైతుబంధు రాకపోవడం తో ధరణి లో చూడగా తమ పేరు రాకపోయేసరికి రైతు ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 98/2 కి మార్చారని, 98/1సర్వే నెంబర్ రికార్డు లో మొత్తానికి లేకుండా చేశారని రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనితో తాము తహసీల్దార్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకున్నామని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అధికారులు మా సమస్యను పరిష్కరించడం లేదని కాలేరు సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే భూమి వేరే వాళ్లకు అమ్ముతున్నారని తెలిసి తహసీల్దార్ కార్యాలయం రాగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా,సోమయ్య కుటుంబం ఆత్మహత్యకు యత్నించడంతో తహసీల్దార్ కార్యాలయం నుండి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని సోమయ్య కుటుంబానికి నచ్చజెప్పి అక్కడి నుండి పంపించారు. ఈ విషయం పై తహసీల్దార్ ను వివరణ కోరగా ధరణిలో స్లాట్ బుక్ అయిన తర్వాత స్లాట్ ఆపడం మా పరిగణలో లేదని స్లాట్ బుక్ అయిన తర్వాత స్లాట్ చేయవలసిందిగా తెలిపారు.

# మనిషి కక్కుర్తి-ఆక్రమణలు-వరదలు



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మనిషి కక్కుర్తితో అక్రమణలకు పాల్పడుతున్నాడు. తాను బతుకడం కోసం ప్రకృతి ఇచ్చిన మలినం లేని ప్రకృతి మీద జులుంకు పాల్పడుతున్నాడు. కనీస పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటించడం లేదు. నదులు, వాగులు వంకల పట్టింపు లేదు. నది ఒడ్డున బంగులాలు, ఇండ్లు నిర్మించుకుంటున్నారు. వాటిని నిర్భందిస్తున్నారు. చుట్టూ గోడలు కడితే నది ఆగుతుందా? భారీ వర్షాలప్పుడు రోడ్ల మీదికి, ఇండ్ల మీదికి నీళ్లు వచ్చేస్తున్నాయి. నదులు మనిషి తన అవసరాల కోసం తన దారులను ఆక్రమించిన దారులకే అవి మళ్ళీ వచ్చేస్తున్నాయి. నదుల మీద ఇంత మనిషి విధ్వంసం అవసరమా? ప్రకృతి తో శత్రుత్వం అవసరమా? ప్రకృతికి ఎదురీదడం ఎందుకు? బతుకడానికేనా? సంపాదించుకోడానికేనా? దేశంలో గత పది ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా వరదల భీభత్సమ్ అటు ముంబై, ఢిల్లీ, బెంగుళూర్, హైదరాబాద్, కోల్ కత లాంటి పెద్ద సిటిలను కూడ వదులలేదు..అక్రమ కట్టడాలు ఈ సిటీ లకు ఒక శాపం అయిపోయినాయి.

### వయనాడ్ విషాదం

వరదల కారణంగా కేరళ లోని వైనాడ్ లాంటి 150 మంది వరకు మరణించిన, వెయ్యిమంది దాకా కనిపించకుండా పోయిన సంఘటనకు కు సంబందించిన విషయం మీద ఒక సీరియస్ ఆలోచన పాలకులకు, ప్రజా ప్రతినిధులకు ఉండదు. ఒక సారి పరిశీలిస్తే గరిష్టంగా కొండచర్యలు విరిగి పడే రాష్ట్రాలు మన దేశంలో 11 వరకు ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశ్ లోని 16 జిల్లాల్లో, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ లో 14 జిల్లాలు, ఉత్తరా ఖండ్, జమ్మూ, కాశ్మీర్ లలో ఒక్కొక్కటి 13 జిల్లాల్లో, హిమాచల్, మహారాష్ట్ర, అస్సాం, లల్లో 11 జిల్లాల్లో, మిజోరం లో 8,నాగాలాండ్ లో 7 జిల్లాల్లో కొండచర్యలు విరిగి పడుతూ ఉంటాయి. భారతదేశం లో కొండచర్యలు విరిగిపడడం వల్ల ప్రతి ఏడాది కనీసం వంద చదరపు కిలో మీటర్లలో ఒక మరణం నమోదు అవుతున్నది. భారతదేశం బౌగోళిక ప్రాంతం లోని 12.6 ప్రాంతం లో కొండచర్యలు విరిగి పడే అవకాశాలు ఉన్నాయి. ఇందులో మంచుతో కప్పబడిన ప్రాంతం ను మినహాయించవచ్చు! 1998 నుంచి 2022 వరకు మొత్తం 147 జిల్లాల్లో 80,000 దాకా సంఘటనలు జరిగాయి. ఇందులో గత 25 ఏండ్లలో మిజోరం లో 12,385 సంఘటనలు జరుగగా, ఉత్తర ఖండ్ లో 11,219 సంఘటనలు జరిగాయి. ప్రధానంగా హిమాలయాలు, పచ్చిమ కనుమలలో కొండచర్యలు విరిగి పడడానికి వర్షపాతం ఒక్కటే కారణం కాదు. అక్కడ ప్రకృతి ఇచ్చిన అద్భుత వాతావరణం ను మనిషి తన అవసరాల కోసం నాశనం చేయడం కూడ ఒక కారణం గా పేర్కొనవచ్చు! గతంలో హిమాచల్, ఉత్తర ఖండ్, కేరళ లలో ఎక్కువ ప్రకృతి ఉగ్రరూపం దాల్చడం వందల మంది ఊపిరి కోల్పోవడం జరిగింది. పవర్ ప్రాజెక్ట్స్ కొట్టుకు పోయాయి. ప్రమాదాలు సంభవించడానికి కారణం, ఒక రకంగా, వాతావరణం లో సమల్యం పాటించక పోవడం కూడ ఒక కారణం అనక తప్పదు. కొండచర్యలు కూలి పడడం, నదులు సైతం చీలిపోవడం, భారీగా అటవీ ప్రాంతం నరికి వేత, స్వేచ్ఛగా ప్రకృతి ఇచ్చిన అందాల వాగులు, వంకలు ను అడ్డుకుని మనిషి అవసరాల కోసం వాటిని డిస్టర్బ్ చేసి ఖనిజాల ద్వారా సంపాదనకోసం మొత్తం పర్యావరణం ను దెబ్బ తీసి, రోడ్ల కోసం, వంతెనల కోసం, ప్రాజెక్ట్స్ కోసం, గ్రైనైడ్ కోసం, కరెంట్ కోసం గుట్టలను విచ్చలవిడిగా చీల్చడం వల్ల ప్రకృతి కోపం చూపుతున్నది. ఈ పరిస్థితి హిల్ ఏరియా లు ఉన్న ప్రతి చోట మనకు కానిస్తున్నది. ఇది అభివృద్ధి పేరు మీద మనిషి జరుపుతున్న విధ్వంసం! పక్కాగా మానవ తప్పిదం! భారీ వర్షాల సందర్బంగా చాలా చోట్ల వాగులు, వంకలు ఉప్పొంగడం, పొలాలు, పంటలు నాశనం కావడం, ఇండ్లలోకి, కాలనీల్లో కి నీరు రావడం, కట్టడాలు కూలి వాటి కింద మనుషులు చనిపోవడం, మట్టిలో ఇరుక్కుపోయి, నీళ్లలో కొట్టుకు పోయి చావడం లాంటి సంఘటనలకు మొత్తం మానవ తప్పిదమే కారణం! ప్రతి సారి భారీగా మానవ నష్టం, వనరుల నష్టం, ఆస్తుల నష్టం జరగడం, కాస్తో, కూస్తో ప్రభుత్వం పరిహారం, ఇన్సూరెన్స్ ఇవ్వడం, బాధితుల పరామర్శలు, ఓదార్పులు, షరా మాములు అయిపోయాయి తప్ప, పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన కృషి ఏమిలేదు. చర్విత చరణం లా గుట్టల మధ్యన చీల్చుతు రోడ్లు, రైలు ట్రాకులు వేయడం మొదలవుతుంది. ఎవరు విషయాన్ని సీరియస్ గా తీసుకోవడం లేదు.

జనంసాక్షి





### వయనాడ్ దుఃఖం ఇంతా, అంతా కాదు

వైనాడ్ దుఃఖం ఇంతా, అంతా కాదు. ఎవరిని ఓదార్చుతారు, ఎంత మంది దుఃఖంలో పాలు పంచుకుంటారు. కనీసం కనిపించకుండా పోయిన వెయ్యి మంది గురించి ఏమి చెప్పుతారు. ఈ వర్షం ఎందుకు వచ్చింది? వర్షం ను తట్టుకునే ముందస్తు అప్రమత్తత లేని,పరిస్థితి లేని పాలకులు ఏమి సమాధానం చెబుతారు. ప్రకృతి కేరళను గత కొన్ని సంవత్సరాలలో పలుమార్లు ముంచి వేస్తున్నది. ఆపన్నులను, బాధితులను ఆదుకోడానికి, పరామర్శించడానికి ఎవ్వరు వెళ్లలేని అంత డామేజ్ అక్కడ జరిగింది. ఊళ్లకు ఊళ్ళు కొట్టుకు పోవడం, మనుషులు బురదలో కూరుకు పోవడం,రెస్క్యూ కోసం,సహాయానికి, కేంద్ర సహాయక బృందాలు చేరుకొని సహాయక పనుల్లో నిమగ్నం అయ్యారు.

## ఎడబాటు

మన ఎడబాటును
కన్నీటినీ రాసిన
చేతులకు,
మనసుకు
ఈ అక్షరాలు ఎట్ల
దొరికినయో..!
ఏ జన్మల చేసిన పాపమో
ఏ కన్నీటికి కారణం కానీ మనం
కన్నీళ్ళ పాలైతిమి...!
కలిసి నడిసిన కాళ్లకింది
గడ్డి ఉసురు తాకిందో
కడదాకా కాటిదాక
తోడుగన్న బంధం
కడ ముట్టక పాయే..!
జారుతున్న
ఏరులాంటి
ఎడబాటు ఘోషను
ఎంత అపుదమన్నా
గా దినాలు
మనం కలిసి బతికిన దినాలు
ఎద నిండా నిండి
ఎదను నింపుకొస్తున్నై..!
జారిపోతున్న ప్రతి
అక్షరాన్ని ఎరుకుంటున్నా
జ్ఞాపకాల మాల చేసి
ఎదమీద ఏసుకొని
ఎదురు చూస్తున్నా..!
తిరిగిన తొవ్వ
పలికిన పలుకులు
ఎన్నటికైన
ఏ పొద్దుకైన
యప్తికొచ్చి
మళ్లీ
అప్పటిలా కాకున్నా
మనసు తో మనసు కలిపి
గడిచిన కమ్మని
ఆ రోజులతో
మళ్లీ ఎదను తడుపుకోమా అని..!

**మచ్చూరి వెంకట్**

జనంసాక్షి

## భావకవిత బాంధవుడు దేవరకొండ
# బాలగంగాధర తిలక్



"నా అక్షరాలు కన్నీటి జడలలో తడిసే దయాపారా వతాలు". "నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు"."నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు"నా కవిత్వం కాదొక తత్వం మరి కాదు మీరనే మనస్తత్వం" "కాదు ధనిక వాదం కాదు స్వామివాదం కాదయ్యా అయోమయం జరామయం" "గతమంతా తోలుబొమ్మలాడిన ఒక తెర". వర్తమానం నీ కన్నులు గప్పిన ఒక పొర"అంటూ మొదలైన బావ అభ్యుదయ కవిత్వానికి ఆధ్యుడు.

సామాజిక అభ్యుదయ చైతన్య కవిత కీర్తి పతాకం దేవరకొండ బాలగంగాధర్ తిలక్. అభ్యుదయం, భావకవిత్వం సంకేతం. దేవరకొండ బాలగంగాధర తిలక్ 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ వ్యక్తిత్వం ఆధునిక తెలుగు కవి, కథకుడు, నాటకకర్తగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. తిలక్ కవిత్వం తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయి. వారి కవిత్వం మన హృదయాలను తాకి, మన జీవితాలను మార్చుకొని సత్తువ కలిగి ఉంది. వారి కవిత్వం మనకు జీవితాన్ని ఒక కొత్త కోణంలో చూడటానికి సహాయపడుతుంది. తిలక్ 1921 ఆగస్టు 1న పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు దగ్గర ఉన్న మండపేటలో జన్మించారు. ప్రాచీన, ఆధునిక తెలుగు సాహిత్యాలే కాకుండా, పాశ్చాత్య సాహిత్యాన్ని కూడా అభ్యసించారు. సాహిత్య ప్రస్థానం: 11వ ఏటనే మొదటి కథను రాసిన తిలక్, 16వ ఏటనే తొలి కవితా సంపుటిని ప్రచురించారు. వారి రచనల్లో భావుకత, అభ్యుదయం ముఖ్య లక్షణాలు. మానవీయ విలువలను, సామాజిక అసమానతలను తమ రచనల ద్వారా ప్రతిబింబించారు. **రచనలు :** కవిత్వం, కథ, నాటకాలతో పాటు, తిలక్ అనేక రచనలు చేశారు. కొన్ని ముఖ్యమైన రచనలు,కవితా సంపుటాలు, ప్రభాతముసంధ్య, గోరువంకలు, కఠినోపనిషత్తు, అమృతం కురిసిన రాత్రి. కథా సంపుటాలు, సుందరి – సుబ్బారావు, ఊరిచివరి ఇల్లు, తిలక్ కథలు,నాటకాలు, **నాటికలు:** శుశీలపెళ్లి, సుప్తశిల, సాలెపురుగు, సుచిత్ర **ప్రణయంవిశిష్టత:** తిలక్ రచనలలో సున్నితమైన భావోద్వేగాలు, సమాజం పట్ల ఉన్న అభిమానం స్పష్టంగా కనిపిస్తాయి. వారి రచనలు తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశనుచూపించాయి. భావుకత మరియు అభ్యుదయం, తిలక్ కవిత్వం భావోద్వేగాలతో నిండి ఉంటుంది. అదే సమయంలో, సమాజంలోని అసమానతలను ప్రశ్నిస్తూ అభ్యుదయాన్ని కోరుకుంటుంది. సామాజిక చైతన్యం, తిలక్ రచనలు సమాజంలోని వివిధ తరగతుల ప్రజల జీవితాలను ప్రతిబింబిస్తాయి. వారి రచనలు సమాజంలో మార్పును తీసుకురావడానికి ప్రేరణగా నిలిచాయి.

జనంసాక్షి

తిలక్ తెలుగు భాషను చాలా సమర్థవంతంగా ఉపయోగించారు. వారి రచనలు భాషా ప్రయోగాలకు నిదర్శనం. దేవరకొండ బాలగంగాధర్ తిలక్ రాసిన అమృతం కురిసిన రాత్రి1968 సంవత్సరంలో ముద్రితమైంది. ఇది ఒక విశ్లేషణ ఆత్మకమైన కవితా సంపుటి. ఇందులో భావోద్వేగాల ప్రవాహం ఈ కవితలలో ప్రేమ, విరహం, ఆశ, నిరాశ, కోపం, ద్వేషం, అన్ని రకాల భావోద్వేగాలు ఈ కవితలు ప్రతిబింబిస్తాయి. సామాజిక చైతన్యంతో సమాజం లోని అసమానతులను అన్యాయాలను ఎండగట్టి పేదరికమనిషివేత అవినీతి వంటి సమస్యలతో తీవ్రంగా స్పందించారు. మానవయ్య విలువలను ప్రోత్సహిస్తూ ప్రేమ, కరుణా, సహనం, వంటి విలువలను ప్రజల్లో రగిలిచ్చే ప్రయత్నం చేశారు. తెలుగు భాషను చాలా సమర్థవంతంగా ఉపయోగించి సరళమైన భాషలో అర్థవంతంగా ఉండే కవిత్వాన్ని అందించారు. ఈ కవితా సంపుటిలో ప్రేమ కవితలు సామాజిక చైతన్యం కలిగించే కవితలు దేశభక్తి కవితలు కవితలు ఉన్నాయి. తిలక్ మరణానంతరం కుందుర్తి ఆంజనేయులు పీఠికతో 1968లో ముద్రితమైన "అమృతంకురిసినరాత్రి"కవిత సంపుటికి 1971లో కేంద్ర ప్రభుత్వం కేంద్ర సాహితీ అకాడమీ అవార్డును ప్రకటంచింది. కవితా సతి నుదుట రసగంగాధర తిలకం సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందింది తిలక్ రచించిన అమృతం కురిసిన రాత్రి అని కొంతమంది కవి ప్రముఖులు ప్రకటించడం గమనార్హం తిలక్ అందగాడు, మానసికంగా మెత్తనివాడు, స్నేహశీలి కవితా రసజ్ఞుడు. ప్రగతిశీలుడైన మానవతవాది, మనిషిలో మంచిని నమ్మిన మహాకవి బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా అక్షర కవిత నమస్సుమాంజలిలు.

**(ఆగస్టు1 దేవరకొండ బాలగంగాధర్ తిలక్ జయంతి)**



**పూసపాటి వేదాద్రి**
కవి సాహితి విశ్లేషకులు
9912197694

# బడ్జెట్లు ఎవరి కోసం?



కేశవ్

బడ్జెట్ ఏ సంవత్సరం వచ్చినా సరే, ప్రజల్లో ఉత్కంఠ పెంచేస్తుంది. బడ్జెట్ అనేది భారతదేశానికి చాలా మేలు చేకూరుస్తుందనీ, పేదరికం అంతం చేసేస్తుందనీ, మధ్యతరగతి వర్గానికి మంచి జీవితం అందిస్తుందనీ కలలు పంచుతుంది. ఏళ్ల తరబడి బడ్జెట్ల కోసం వేచి చూడడం, బడ్జెట్లు రావడం ఆ అంకెల గారడీల్లో, మాయల్లో భారత ప్రజానీకం ఆశలు అడియాశలు కావడం, అలా ఆ ఏడాది ముగిసిపోవడం, మరలా మరో బడ్జెట్ కోసం భారత ప్రజానీకం కలలు కంటూ వేచి చూడడం కొనసాగుతునే ఉంది. అత్యంత సాధారణమైన ప్రజల విషయానికి వస్తే, వారికి ఈ బడ్జెట్లు ఏమిటో తెలీదు. ఆ రోజుకి తనకు పని దొరికితే చాలు. నాలుగు మెతుకులు దొరికితే చాలు. బడ్జెట్ అన్నది మధ్యతరగతి,ధనికుల, కార్పొరేట్ల పాత్యాంశం.

2024-25 ఆర్థిక సంవత్సరం కోసం 48 లక్షల 20 వేల 512 కోట్ల రూపాయల బడ్జెట్ పార్లమెంటు ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. ఉపాధి నైపుణ్యాల పెంపు పథకం కింద రాబోయే 5 సంవత్సరాలలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పనా, నైపుణ్యాల పెంపు ఇతర అవకాశాలు ఉంటాయి. అందుకోసం 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈపిఎఫ్ఓలో అదనంగా, కొత్తగా చేరిన అభ్యర్థులకు రెండు సంవత్సరాల కోసం కేంద్రం ఆర్థిక భృతి అందిస్తుంది. ఏపీకి 15 వేల కోట్ల రూపాయలు మల్టీ లేటరల్ సంస్థల నుండి సహాయం చేస్తామని చెప్పారు. 20 లక్షల మంది యువకులకు, నిరుద్యోగులకు స్కిల్ ట్రైనింగ్ అని ఈ బడ్జెట్ ప్రతిపాదించింది. దాదాపు 500 కంపెనీలలో ఈ నిరుద్యోగ యువకులు ఇంటర్న్‌షిప్ చేస్తూ పనిచేస్తారు. ప్రభుత్వం సహకరిస్తుంది. ఇదంతా బాగానే ఉంది. ప్రాక్టికల్‌గా ఏం జరుగుతుందో తర్వాత తెలుస్తుంది.

**బడ్జెట్ అన్నది ఒక ప్రణాళిక.** దేశం ఏ రంగాల కోసం ఏ రకమైన కేటాయింపులు చేయాలనుకుంటుంది? ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటుంది? పన్నుల సేకరణ కోసం ఎలాంటి ప్రణాళికలను చేపట్టబోతుంది? ఆ పన్నులు సాధారణ ప్రజానీకం మీద ఎలాంటి ప్రభావం కలిగిస్తున్నాయి? మొదలైనవి అంతర్గత ప్రణాళికగా ఒక బడ్జెట్ వస్తుంది. వివిధ రంగాల కోసం దేశానికి ఎంత నిధి అవసరం? ఎంత ఖర్చు పెట్టాలనుకుంటుంది? ఆ ఖర్చు పెట్టాలనుకున్న నిధులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా?బడ్జెట్ లోటు అనే పదం ద్వారా అదనంగా సమకూర్చుకోవాల్సి ఉంటుందా?ఒకవేళ ఉంటే, ఆ బడ్జెట్ లోటు ఎంత? వివిధ రంగాల కోసం ఎంతెంత నిధుల్ని సమకూర్చుకోవాలి? మొదలైన ఆర్థిక లావాదేవీలన్నీ కూడా ఈ బడ్జెట్‌లో కనిపిస్తాయి. ఆర్థిక శాస్త్రంతో, కామర్స్ శాస్త్రంతో పరిచయం ఉన్న భారత పౌరుడికి ఈ బడ్జెట్ కొంతవరకు అర్థమవుతుంది. మిగిలిన వేలకోట్ల సాధారణ ప్రజలకి ఇదేదో అంకెల గారడీలానే మిగిలిపోతుంది. నిరుద్యోగులకు స్కిల్ బిల్డింగ్ మాట పక్కన పెట్టి నేటి భారతదేశంలో కాలేజీల నుండి, విశ్వవిద్యాలయాల నుండి బయటకు వచ్చిన యువతకు ఉద్యోగాలు ఎక్కడున్నాయి? వారికి ఉపాధి కల్పించకపోవడం ప్రభుత్వాల వైఫల్యం కాదా?డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన చదువుకున్న యువతకు ఇంతవరకు ఉద్యోగాలు ఎక్కడ లభించాయి? ఉత్పత్తి రంగాల్లో చైనా చాలా ముందుకు వెళ్ళిపోయింది. అమెరికాకు సవాల్ గా నిల్చుంది. మనం మేక్ ఇన్ ఇండియా అనే స్లోగన్ తప్పితే వాస్తవంగా ఏం చెయ్యగలిగాం? ఎంతసేపూ,హిందూ, ముస్లిం అని నాయకులు విద్వేషాన్ని రెచ్చగొట్టే ఉపన్యాసాలు తప్పితే 'రండి అన్ని మతాల వాళ్ళం కలసి ఈ దేశాన్ని బాగు చేద్దాం.మన సమస్యలను పరిష్కరించుకుందాం' అని ఎప్పుడైనా అన్నారా? ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన ఉత్తర ప్రదేశ్ నాయకులు కూడా నేటికీ దుకాణాల ముందు ఓనర్ల పేర్లు రాయమంటున్నారూ అంటే ప్రజల్ని ఇంకా మతాల పేర్ల మీద విడగొట్టడమే తప్పితే అభివృద్ధి కోసం ఆలోచించే ప్రయత్నం ఎక్కడ ఉంది? హోటల్లో భోజనం చేయాలనుకున్న వ్యక్తికి ఆ హోటల్లో ఏ ఆహార పదార్థాలు ఉన్నాయి అనే లిస్టు అవసరమవుతుంది.అంతే గాని అది ఎవరు వండారు? ఆ హోటల్ ఓనర్ ఎవరు? దాంతో పనేం ఉంటుంది? ప్రపంచీకరణ అనీ ఒకవైపు చెబుతూ, మరోవైపు ఈ విభజన రేఖలు ఏమిటి? స్వాతంత్రం కోసం అన్ని మతాల వారు శ్రమించారు కదా! మరి, ఈ నేపథ్యంలో మన ముందుకు వస్తున్న బడ్జెట్ సాధారణ ప్రజలకు ఏ రకమైన సామాజిక న్యాయం అందిస్తుందని మనకు అనిపిస్తుంది?

ఏదైనా ఒక బడ్జెట్ పార్లమెంటు ఆమోదం చేసేటప్పుడు అంతకు ముందు ఆ బడ్జెట్ ఆ ప్రభుత్వం ఏర్పరుచుకున్న ఆర్థిక ప్రణాళికలకు అనుగుణంగా తయారై వస్తుంది. 1990ల తర్వాత భారతదేశం దేశ ఆర్థిక రంగాన్ని పూర్తిగా ప్రపంచీకరణ అని ప్రపంచం ముందు తెరిచి ఉంచింది. ఏ రకమైన అడ్డు అదుపు లేకుండా విదేశీ పెట్టుబడులు భారతదేశ రంగాల్లోకి ప్రవేశించడానికి అడ్డుగా ఉన్న చట్టాలను సవరించారు. అంటే, అప్పటికే దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వర్గాన్ని మరింత శక్తివంతంగా మార్చారు. స్వాతంత్రం ముందు , తర్వాత అవతరించిన బడా బూర్జువా వర్గం మరింత బలపడింది. ప్రపంచీకరణ తర్వాత ఈ వర్గానికి బయటి దేశం నిధులు అంది, రెండు పెట్టుబడులు కుమ్మక్కై పెట్టుబడిదారీ వ్యవస్థ మరింత బలమైంది. ఇదే సందర్భంలో, పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల నుండి వేల కోట్ల రుణాలు కార్పోరేట్ల చేతిలో పెట్టారు. పెద్ద ప్రాజెక్టులకు ఈ రుణాలు ఇచ్చారు. ఇదంతా బ్యాంకుల్లో ఉంచుకున్న ప్రజల డబ్బే. అందులో చాలా భాగం మొండి బాకీలయ్యాయి. అవి తిరిగి రాలేదు. కాస్త కూస్తా సోషలిస్టు ఛాయలు అక్కడక్కడ ఆర్థిక విధానాల్లో అంతకుముందు ఉన్నవి కూడా ఈ బలమైన పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు మోకరిల్లి అంతమయ్యాయి. కార్మికవర్గం సంఘటితంగా ఎన్నెన్నో సమ్మెలు చేస్తూ సాధించుకున్న కనీస హక్కులు ఆ తర్వాత మెల్లమెల్లగా అంతరించి పోయేలా చేశారు. 8గంటల పని విధానం ఒక అంతర్జాతీయ హక్కుగా ఉంది. కానీ ఈరోజు, మన దేశంలో 14 గంటలు రోజుకు పని చేయమని బాహాటంగా పెద్ద పెద్ద కార్పొరేట్ మహానుభావులు సెలవిస్తున్నారు. అలా పనిచేస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సెలవిస్తున్నారు. అభివృద్ధి చెందేది కార్మికులా? కార్పొరేట్ వర్గమా? అనేది మనకు ప్రతిసారి వచ్చే ఆక్స్‌ఫాం నివేదిక తెలియజేస్తూనే ఉంది. కార్మికులు అప్పుడూ పని చేశారు. ఇప్పుడూ పని చేస్తున్నారు. మరి కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పు కనిపించడం లేదు ఎందుకు? అదే సమయంలో కార్పొరేట్లు విపరీతమైన లాభాలను ఆర్జించగలుగుతున్నారెందుకు? ఈ బడ్జెట్లు ఏ వర్గాన్ని పెంచి పోషించాయి? నెహ్రూ హయాంలో కాస్త కూస్తా ఉన్న సంఘటిత రంగం అంతా కూడా నేడు మోడీ హయాంలో పబ్లిక్ సెక్టార్ చేతుల్లోంచి ప్రైవేట్ సెక్టార్ చేతుల్లోకి మారింది. వేల కొలది ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. డిజిన్వెస్ట్‌మెంట్ అనే పదాలను వాడుతూ అప్పటివరకు ప్రభుత్వం పబ్లిక్ సెక్టర్‌కు బడ్జెట్‌లో సమకూర్చిన నిధుల్ని మెల్లమెల్లగా వెనక్కి జరిపింది. ఫలితంగా ఆయా పబ్లిక్ సెక్టార్ రంగాలు బలహీనమయ్యాయి. లేదా మూతపడ్డాయి. ఏయేడు బడ్జెట్టయినా ఆ బడ్జెట్ పాలకులు అమలుచేస్తున్న పాలిసీలకు అనుగుణంగానే ఉంటాయి. ఈయేడు కూడా దానికి అతీతంకాదు. పాలకుల పాలసీలు ఎలా ఉన్నాయి అంటే బాగా బలిసిన కార్పొరేట్ రంగానికి మరింత ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని అందించే విధంగా ఉన్నాయి.సాధారణ కార్మికుడు తిండి లేక, ఉద్యోగం లేక అస్థిరతతో బాధపడుతుంటే, రైతు పండించే పంటమీద పెట్టే పెట్టుబడిరాబట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉంటే, మరోవైపు బడా కార్పొరేటర్లు తమ కుటుంబ సభ్యుల వివాహాల కోసం ఐదేసి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు.ఖర్చు పెట్టడం వారి వ్యక్తిగత విషయం. అందులో మన ప్రమేయం ఎందుకు అనుకున్నా సరే దాన్ని వేలంవెర్రిగా ప్రదర్శనకు పెట్టడం, అన్ని రకాల మీడియాలలో అవే ట్రెండింగ్ కావడం ఏ రకమైన ఆర్థిక విధానాలకు సంకేతం? ఏ రకమైన సామాజిక జీవితాలకు సంకేతం? మరి భారతదేశం ఆకలిలోనూ, నిరుద్యోగంలోనూ చాలా చాలా దేశాల కంటే ముందు ఉన్నప్పుడు, అదే దేశాల్లో సంఘటిత రంగం మెల్లమెల్లగా తన అస్తిత్వాన్ని కోల్పోతున్నప్పుడు, అదే దేశంలో కార్మిక చట్టాలు మెల్లమెల్లగా కార్పొరేట్లకు అనుకూలంగా మారిపోతున్నప్పుడు, అదే దేశంలో పెద్దపెద్ద కార్పొరేట్లు ఒక ఉద్యోగి రోజుకి 14 గంటలు పని చేయాలని తప్పుడు సూత్రాలు బాహాటంగా చెప్పేటప్పుడు ఇలాంటి విలాసాల ప్రదర్శన ఏ రకమైన సామాజిక జీవితాలకు నాంది?

స్వాతంత్రం వచ్చిన నుండి ఈరోజు వరకు మనం రెండు రకాల భారతీయుల్ని సృష్టించుకున్నాం. ఒక భారతీయుడికి తిండి లేదు. ఉద్యోగం లేదు. జీవించడానికి సరైన జీవితం లేదు. మరో భారతీయుడికి విపరీతమైన డబ్బు. విపరీతమైన విలాసాలు. ఎంత ఖర్చు పెట్టినా తరగని సంపద. సమస్యలే లేని ఐశ్వర్యం. ఇలా రెండు రకాల భారతీయుల కోసమా గతంలో భారతీయులు, ప్రజలు, రచయితలు, కళాకారులు ఏళ్ల తరబడి ఒక సామ్రాజ్యవాద దేశంతో పోరాడారు? ప్రాణాలర్పించారు. భయంకరమైన అండమాన్ జైల్లో నలిగిపోయారు? సంపద పంపకాలలో అసమానతలు తగ్గించాల్సి ఉండగా మన ప్రజాస్వామ్య దేశాలు ఆ తేడాలని ఆ అసమానతల్ని పెంచుకుంటూ పోతున్నారు. ఆక్స్‌ఫాంనివేదిక గత కొన్ని సంవత్సరాల నుండి సంపదలో అసమానతల గురించి చెబుతూనే ఉంది.

బడ్జెట్లు ఎన్నొచ్చినా సరే భారత్‌లో విద్యా, వైద్య రంగాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయాయి. కొత్త ఉద్యోగాలను సృష్టించలేకపోయాయి. రిటైరైన ఉద్యోగాల స్థలంలో కొత్త ఉద్యోగాలు వచ్చేలా ప్రణాళిక వేయలేకపోయాయి. అది రైల్వేలో ఉంది. విద్యాసంస్థల్లో ఉంది. ఆసుపత్రులలోనూ ఉంది. అన్ని రంగాల్లోనూ ఈ సమస్య ఉంది. దేశం గర్వపడాల్సిన రైల్వే రంగం ఎలా ఎక్కడికి దారితీసిందంటే ఆ రంగానికి ఒక బడ్జెట్ కూడా లేకుండా పోయింది. లక్షల కొలది కార్మికులు ఈ రైల్వే మీద ఆధారపడి ఉన్నారు. ఈ రంగానికి ఇంతకు ముందున్న బడ్జెట్ ఈనాడు అవసరం లేదని వెనక్కి జరిపేసారు. ఫలితంగా రైల్వేబడ్జెట్ అనేది లేకుండా పోయింది. ఆర్థిక సరళీకరణలు దేశాన్ని, దేశ ప్రజల్ని అభివృద్ధి పదంలో పయనింపజేయాలి. అంతేగాని, ఇలా ఉన్న బడ్జెట్లు కూడా లేకుండా చేసి రైల్వే రంగాన్ని మరింత బలహీనంగా మార్చేయడం కాదు కదా! ఫలితంగా మనం ఆకర్షితమైన వందే భారత్‌ల మాట వింటున్నాం. కానీ సాధారణ రైళ్లలో సాధారణ భారతీయ పౌరుడు ఎలా అష్టకష్టాలు పడి ప్రయాణాలు చేయాల్సి వస్తుందనే విషయం ఏ బడ్జెట్ కూడా ఆలోచించడం లేదు. 1950 తర్వాత 2024 వరకు ఎన్నెన్నో బడ్జెట్లు మన పార్లమెంటు ఆమోదించింది. నేటికీ కూడా ఏ బడ్జెట్ ద్వారా కూడా నిరుద్యోగాన్ని అంతం చేయలేకపోయారు. ప్రజలకు కనీస ఉపాధి కోసం ఏ రకమైన ప్రణాళికలు కూడా వెయ్యలేకపోయారు. పాలకులు ఏ ప్రణాళికలయినా వేస్తున్నారంటే అవి ఉచితంగా అందించే ఫ్రీ బీలు మాత్రమే. ప్రజల్లో అసంతృప్తి చెలరేగకుండా, ప్రజలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం రాకుండా వారికి వివిధ రకాల పేర్లతో ఫ్రీబీల పంపకం మాత్రమే కొనసాగుతుంది. విపరీతమైన రుణాలను తీసుకుంటూ ఆ రుణాలు వాటి వడ్డీలు నియమం ప్రకారం చెల్లించాలంటే బడ్జెట్లో పన్నుల వడ్డన సాధారణ ప్రజల మీద పడాల్సిందే. కార్పొరేట్లకు విపరీతమైన డిస్కౌంట్లు, సాధారణ పౌరులకు విపరీతమైన ప్రత్యక్ష, పరోక్ష పన్నులు.అనారోగ్యానికి గురైన ఒక భారతీయుడికి అన్ని రకాల పన్నులను కడుతున్న భారతీయుడికి కష్టాలు వస్తే ఆరోగ్యంలో ఇబ్బందులు వస్తే నేనున్నాను మా ఆసుపత్రులు ఉన్నాయి. మీరు ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని ఇంతవరకు దేశం ఏ బడ్జెట్లోను ఏ రకమైన ప్రణాళికలు కనిపించలేదు. బడ్జెట్లో ఏ రంగానికి ఎన్ని లక్షల రూపాయలు ఎన్ని కోట్ల రూపాయలు సమకూర్చారు అనేది ఈ వ్యాసం యొక్క లక్ష్యం కాదు. ఆ సంఖ్యలు ఏ వార్తాపత్రిక తిరగేసినా అర్థమయిపోతుంది. ఆ సంఖ్య కూడా శాశ్వతం కాదు. అది ఒక అంచనా మాత్రమే. ఆ అంచనా వాస్తవ రూపం దాల్చేటప్పటికీ అంకెలు పూర్తిగా మారిపోతాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇటీవల 15 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందించిందని బడ్జెట్ ద్వారా తెలుస్తుందని అక్కడక్కడ చదువుతున్నాం. ఈ నిధి కూడా కేంద్ర ప్రభుత్వం ఒక గ్రాంటుగా ఇచ్చిందా లేక ఇది కూడా అప్పుగా ఇచ్చిందా అనేది స్పష్టత లేదు. ఒకవేళ ఈ 15వేల కోట్ల రూపాయలు ఏదో ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్ నుండి తెచ్చుకున్న అప్పుగా అనుకున్నా సరే ఆ భారం కూడా ఆ రాష్ట్రం మీదనే పూర్తిగా గాని లేక కొంతవరకు కానీ పడుతుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ విపరీతమైన అప్పుల్లో ఉంది. విచక్షణారహితంగా ఫ్రీ బీల పంపకాలతో, తప్పుడు ఆర్థిక విధానాలతో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ విపరీతమైన అప్పుల్లో మునిగి ఉంది. ఇక ఈ అమరావతి స్కీం కూడా ఈ తెలుగు రాష్ట్రానికి నిజంగా వరమేనా లేక మరో పెద్ద అప్పుగా తల మీద భారం వేయబోవుతుందా అనేది భవిష్యత్తు తెలియజేస్తుంది. ఒక రాజధాని నిర్మించేటప్పుడు అది బడ్జెట్లో రాసుకున్న సంఖ్య తోనే పూర్తికాదు. దానికి మరో 10 వేల కోట్లు అదనంగా కూడా ఖర్చు పెట్టాల్సి రావచ్చు. అది కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజల మీదనే పడుతుంది. అయితే , కాంట్రాక్టర్ల పండుగ సందడిగా ఉంటుంది దొరికిన వాడు దొరికింది దోచుకుంటాడు బడా బూర్జువా వర్గం, రియల్ ఎస్టేట్ వ్యాపార వర్గం విపరీతంగా ప్రయోజనాలు పొందుతుంది.విపరీతమైన లాభాలు కార్పొరేట్ వర్గాలకు ఉంటాయి. రియల్ ఎస్టేట్ వర్గం విపరీతమైన లాభాలను అనుభవి స్తుంది. వడ్డీలు, అప్పులు సాధారణ పౌరులకు మిగులుతాయి. కాబట్టి బడ్జెట్ల మీద బడ్జెట్లు దాటిపోతున్నాయి.ఈ 2024 బడ్జెట్ వెళ్లి 2025 బడ్జెట్ కూడా వచ్చేస్తుంది. సాధారణ ప్రజలకి కనిపించే వెలుగు చాలా దూరంలోనే ఉంది. కానీ బడా కార్పొరేట్లు మాత్రమే తమ ఆస్తులు విపరీతంగా పెంచుకుంటూనే పోతున్నారు. కార్మికుడికి సాధారణ జీవితానికి అవసరమైన జీతాలు ఇవ్వకపోగా వారు ఓవర్ టైం చేస్తూ బతకాల్సిన అవసరం రావాల్సి ఉండగా, ఇంకా రోజుకి 14 గంటలు పని చేయమని అంతర్జాతీయ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గానికి సూచిస్తున్నారు. 14 గంటలు కార్మికుడు పని చేసిన తర్వాత ఆ కార్మికుడి శారీరక అనారోగ్యాలకు బాధ్యులు ఎవరు అవుతారు? పటిష్టమైన పెన్షన్ విధానం లేదు. పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థ లేదు. పటిష్టమైన విద్యారంగం లేదు. రెండు రకాల భారతీయులు ఉన్న దేశంగా కాకుండా అసమానతలు లేని అందరూ ఒకేలా జీవించగలిగే భారతీయుల కోసం బడ్జెట్ ఏ రోజు వస్తుంది? సాధారణ భారతీయ పౌరుడికి ఈ అంకెలు కేటాయింపులతో పనిలేదు నాణ్యమైన ఉన్నత ప్రమాణాలు కలిగిన జీవితాన్ని, బతకడానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వగలిగితే, మంచి విద్యను అందించగలిగే విద్యా విధానం దేశంలో అమలు చేయగలిగితే ధనికులకు ఒక రకం విద్యా విధానం పేదలకు మరొక రకం విద్యా విధానం కాకుండా అందరికీ ఒకే విద్యా విధానం అందుబాటులో ఉంచగలిగితే ఆరోగ్య సేవలు కూడా ధనికులకు ఒకలాగా పేదలకు ఒకలాగా కాకుండా అందరికీ ఒకే రకమైన ఆరోగ్య సదుపాయాలు అందించగలిగితే అదే భారతీయుడికి నిజమైన బడ్జెట్.

జనంసాక్షి

**అధ్యాపకులు రచయిత,
ఆర్థిక విశ్లేషకులు, జాగృతి సమీక్ష సంపాదకులు**

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- అభివృద్ధి పనుల పురోగతి సాధించాలి
- ఆరు గ్యారంటీ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనంసాక్షి) :**
అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా పాలన, అంగన్వాడి, గ్రామపంచాయతీలో చేపడుతున్న భవనాల పురోగతి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, పారిశుధ్యం తదితర అంశాలపై ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు పొందేలా చూడాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి ద్వారా విద్యుత్తు సున్నా బిల్లు కు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, లబ్ధి పొందుతున్న సంఖ్య ఎంత అనే వాటిపై దృష్టి సారించి వాటిని లబ్ధిదారులకు పొందలేని పక్షంలో సాంకేతిక సాంకేతిక లోపాలను సరిచేసి వారం రోజుల్లో అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏవేని సమస్యలు ఉంటే పరిష్కరించేందుకుగాను సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 20 లోపు అంగన్వాడి లలో చేపడుతున్న మరమ్మత్తులు, పెయింటింగ్ పనులను పూర్తి అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వెంటిలేటర్లకు మెస్ (జాలి)లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీలలో అసంపూర్తిగా ఉన్న వివిధ భవన నిర్మాణ పనుల వివరాలను సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టి పూర్తి చేసిన పనుల వివరాలతో పాటు పనులు చేపట్టకు ముందు, పూర్తి అయిన తర్వాత తీసిన ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ భూములను యుద్ధ ప్రాతిపదికన చదును చేసే విధంగా పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 37 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులకు సంబంధించి చెల్లింపులపై ఆరా తీశారు. పనులు పూర్తి అయినప్పటికీ చెల్లింపులో జ్యాప్యం ఎందుకని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తయిన వాటికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, సిపిఓ అశోక్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ వెంకటేశ్వరమ్మ, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, డిఎల్పిఓ లు సంధ్యారాణి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తా

## కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**ఎల్బీనగర్, జూలై 31 (జనం సాక్షి)**
అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యటనలో భాగంగా డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగాకాలనీ వాసులుకు కాలనీలో సరిపడా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం తరచు డ్రైనేజ్ పొంగి దుర్వాసనతో బస్తీ వాసులకి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అదేవిధంగా కాలనీ లో స్ట్రీట్ లైట్స్ కొరత ఉందని వారు తెలిపారు.అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా కాలనీలో మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ముదిరాజ్, అనిల్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ

## ఘనంగా సన్మానించిన ఇంచార్జ్ డైరెక్టర్

**ఖైరతాబాద్, జూలై 31 (జనం సాక్షి) :**
నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు బుధవారం పదవీ విరమణ చేశారు. లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి ఇంచార్జ్ డైరెక్టర్, డీన్ ప్రొ.జా రాజశేఖర్ వారిని ఘనంగా సత్కరించి వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో రాంబాబు ల్యాబ్ టెక్నీషియన్, రంగా రెడ్డి థెటర్ అసిస్టెంట్, జయంతి నర్సింగ్ ఆఫీసర్, సుగుణ మేరీ నర్సింగ్ ఆఫీసర్, నీలా నర్సింగ్ ఆఫీసర్, న ర్సింగ్ రావు క్లాస్-4లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా.శాంతీవీర్, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పదవీ విరమణ చేస్తున్న తోటి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రజలకు పోలీసులపై భరోసా కల్పించాలి
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనం సాక్షి):**
ఎక్కడ పని చేసిన ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఏయస్ఐలు, హెచ్‌సిలు మరియు పిసిల బదిలీలు.జిల్లాలో సిబ్బంది సాధారణ బదిలీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ 7 మంది ఏ ఎస్ ఐ లు, 6 మంది హెడ్ కాన్స్టేబుల్ లు మరియు 49 మంది పోలీస్ కాన్స్టేబుల్ లను కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి బదిలీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు గతంలో పని చేసిన పోలీస్ స్టేషన్ వివరాలు, సీనియరిటీ లిస్ట్ ప్రకారం కౌన్సిలింగ్ ఏర్పాటు వారికీ పోస్టింగ్‌లు ఇవ్వడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేసి జిల్లా పోలీస్‌కి మంచి పేరు తీసుకోని రావాలి, పోలీస్ అధికారులు ఎక్కడ పని చేసిన ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలి. ప్రజాలకు మేమున్నాం అని భరోసా కల్గించి, పోలీస్



స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను ప్రశాంతమైన వాతావరణం కల్గించి వారికీ పోలీస్ అధికారులు ఉన్నారనే నమ్మకం కల్గించాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏవో జోతిర్మనీ, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ రాజు, బి సెక్షన్ సూపరింటెండెన్ మోహనప్ప, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ టి. అశోక్ ఏఎస్ఐ హెచ్‌సి, పిసిలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీల పాత్ర కీలకం

## పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలకు సన్మానం

**చేవెళ్ల, జూలై 31 (జనంసాక్షి)**
చేవెళ్ల గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించారని చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. చేవెళ్ల గ్రామ ప్రజలకు ఐదేళ్ల పాటు సేవలందించిన పంచాయితీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు లకు వీడ్కోలు సమావేశం నిర్వహించి శాలువలు, పూలమాలలతో సత్కరించారు. అదేవిధంగా చేవెళ్ల నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యత చేపట్టిన రాఘవేందర్ కు స్వాగతం పలికి సన్మానించారు. ఐదేళ్లు గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు దేవర సమతా రెడ్డి, మాజీ ఉప సర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లా రెడ్డి, యండి గాయసుద్దిన్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ఓజోన్ ఆసుపత్రిలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు

**అవగాహన సదస్సులో వివరాలు వెల్లడించిన ఓజోన్ ఆసుపత్రి వైద్యుల బృందం**



**ఎల్బీనగర్, జూలై జులై 31 (జనం సాక్షి)**
ప్రస్తుత తరుణంలో వైద్యం అత్యంత ఖరీదైంది. సామాన్యులు వైద్యం చేయించుకో వాలంటే ఆస్తులు అమ్మినా కూడా సరిపోను పరిస్థితులు సంఘటనలు ఎన్నో. ఇక మారుమూల ప్రాంతంలో జీవించే ప్రజలకు అత్యంత ఖరీదైన వైద్యం పొందే సదుపాయం లేనట్టే. సాధారణంగా చిన్నాచితక పనులు చేసుకుని అనారోగ్య సమస్యల గురైన సందర్భం లో ఆ నిరుపేదలకు వైద్యం ప్రస్తుత తరుణంలో కలగానే మారిపోయింది. వైద్యం చేయించుకునే స్థోమత లేక ఎన్నో కుటుంబాలు కుటుంబ సభ్యులను కోల్పోయింది దిక్కుతోచని స్థితిలో జీవనం గడుపుతుండడం దారుణ పరిస్థితులకు అద్దంగా నిలుస్తుంది. సామాన్య పల్లె ప్రజల నుండి పట్టణాల వరకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఓజోన్ ఆసుపత్రి వైద్య బృందం అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలకు కేంద్రంగా కొత్తపేట లోని ఓజోన్ ఆసుపత్రి తీర్చిదిద్దింది. ఎంతో మెరుగైన వైద్య సేవలను ప్రజలకు వివరించాలని సదుద్దేశంతో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. అత్యంత ప్రాణాంతకమైనటువంటి గుండె, మెదడు,నరాల బలహీనత, కిడ్నీ, లివర్ ఫంక్షనింగ్(పనితీరు) తదితర ప్రాణాంతకమైనటువంటి జబ్బులను సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పంతో ఓజోన్ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్యం అనే దృఢ సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు, వైద్యం అందించేందుకు తాము ముందున్నామని అవగాహన సదస్సులకు శ్రీకారం చుట్టింది. వివరాల్లోకి వెళితే..నల్గొండ పట్టణంలో ఓజోన్ ఆసుపత్రి వైద్య బృందం హృద్రోగ (గుండె), మెదడు సంబంధిత అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో కార్డియాక్, న్యూరో డిపార్ట్మెంట్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన వారి వైద్య బృందంచే నిర్వహించబడింది. ఈ సదస్సులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న డాక్టర్ సంజీవరావు గుండె శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు. గడిచిన 25 సంవత్సరాల కాలంలో నుండి 88 వేలకు పైగా ఆపరేషన్లు చేసిన వైద్యులు కొన్ని ఆపరేషన్లు ఇండియాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో ప్రథమంగా చేసిన ఆపరేషన్లు ఎన్నో వారి ఖాతాల్లో చేసినటువంటి చికిత్సలు వేలాదిమందికి ప్రాణబిక్ష పెట్టే అనడంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు నల్గొండ ప్రాంతంలో కేవలం జనరల్ స్పెషలిస్ట్ వైద్యులు మాత్రమే అందుబాటులో ఉండేది కానీ వారి సేవలను పునాదిగా వేసుకొని ఈరోజు స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆ రోజుల్లో పట్టణాల్లో స్థిరపడే అవకాశం ఉన్న వారు ఆ ప్రాంతాలు మీద ఉన్న ప్రేమతో ఇక్కడ పునాదులు వేయడమనే విషయం మనకు విదితమే అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వైవి రాజశేఖర్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ కృష్ణమాచారి, జనరల్ ఫిజీషియన్ మాతృ, ఫిజీషియన్ సాయి శ్రీనివాస్, న్యూరో ఫిజీషియన్ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

# సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ జూలై 31 (జనంసాక్షి)**
మఖ్తల్ నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గళమెత్తారు. ఈ సందర్భంగా టూరిజంపై జరుగుతున్న చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే మఖ్తల్ నియోజకవర్గం పర్యాటక పరంగా అత్యంత వెనుకబడి ఉందని చెప్పారు. మఖ్తల్‌లో చంద్రగఢ్ కోట, వల్లభాపుర దత్త పీఠం, తంగిడి సంగమ క్షేత్రం, అనేక ఆలయాలకు నిలయమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇప్పటి వరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోయారు. ఇక నియోజకవర్గ కేంద్రం మఖ్తల్‌లో డిగ్రీ కళాశాల, కోర్టు, ఫైర్ స్టేషన్‌లు లేవని, సొంత భవనాలు లేక చాలా కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, గత పదేళ్లుగా ఒక్క డబుల్ బెడ్ రూం మఖ్తల్ నియోజకవర్గంలో నిర్మించలేదని విమర్శించారు. ఆత్మకూరు ఆస్పత్రిలో ఆరుబయట పోస్ట్ మార్టం చేసే దుస్థితి ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక సమస్యలకు పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.



# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

## కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ జూలై 31 (జనం సాక్షి)**
కొత్తపేట డివిజన్ మారుతి నగర్‌లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో వచ్చే ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలు వున్నాయని గతంలో డ్రైనేజ్ లైన్ వేసి ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేసారని వర్షాకాలంలో రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి బురదగా మారి ఇబ్బందికరంగా ఉందని కార్పొరేటర్ కి కాలనీవాసులు తెలియజేశారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడటం జరిగింది. కాలనీవాసులకు బోనాల పండుగ ఉత్సవాలు ఉండడంతో రోడ్లన్నీ గుంతలు ఏర్పడి బురదగా మారి ఇబ్బందికరంగా ఉందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కాలనీ వాళ్లకు బోనాల పండుగ ఉత్సవాలు ఉండడంతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. వారు వెంటనే మరమ్మత్తు పనులు చేయిస్తామని అన్నారు, రోడ్డు పక్కనే ఉన్నటువంటి మట్టి కుప్పలు బురదనంతా లేకుండా శుభ్రం చేసేలా చూడాలని సానిటైజేషన్ అధికారులను అక్కడే ఉన్నటువంటి ఏఈ మాతృనాయక్‌కి తెలియజేశారు. ఈ పర్యటనలో స్థానికులు భూపాల్ యాదవ్, క్రిష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమరవాణా చట్ట రీత్యా నేరం

## దౌల్తాబాద్ ఎస్సై రవి కుమార్ గౌడ్



**దౌల్తాబాద్ జులై 31(జనం సాక్షి):**
దౌల్తాబాద్ మనవ అక్రమ రవాణ చట్టరిత్య నేరమని దౌల్తాబాద్ మండల ఎస్సై రవికుమార్ గౌడ్ అన్నారు. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని గొకఫస్ల బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అక్రమ రవాణా అనేది చాలా నేరమని ఎవ్వరూ కూడా ఎవ్వరినీ నమ్మొద్దన్నారు. నమ్మి మోసపోయేవాల్లె ఎక్కువ ఉన్నారని అదికూడా అక్రమ రవాణాగా మారుతుందన్నారు. నమ్మించి బయటికి తీసుకెళ్ళి మోసం చేసి వదిలిపెట్టడం కూడా అక్రమ రవాణగా పరిగణిస్తారు పేర్కొన్నారు. బ్రతుకుతెరువు కోసం మోసపూరిత మాటలు చెప్పి బయటికి తీసుకెళ్ళి శ్రమ దోపిడీ, శారీరిక దోపిడీ చేయడం అక్రమం అన్నారు. అదే విధంగా అధికారంతో సిబ్బందిని లేదా ఇతరులను అధికారం అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేయటం కూడా చట్టరీత్య నేరమని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో వెంటనే పోలీసులకు 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు వెంకట్, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

## ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఏసురత్నం

**కుత్బుల్లాపూర్ జూలై 31 (జనంసాక్షి)**
భవన నిర్మాణ కార్మికులకు అండగానిలుస్తుందని రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులు ఏసురత్నం అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికులను జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ కార్మికుల అడ్డా వద్ద యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ పలుమార్లు నగరంలోని (టంగుటూరి అంజయ్య భవన్) కార్మిక శాఖ ప్రధానకార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత అడ్డా ప్రభుత్వం నిర్మించాలని,మౌలిక సదుపాయాలు అయినటువంటి మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని,కార్మికులకు ఐదు రూపాయల భోజనం సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసిన అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదని విమర్శించారు.జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో ఉదయం సాయంత్రం వేళల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు,వ్యాపార సముదాయాల(మడిగల) యాజమానులతో గొడవలు అయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు.ప్రస్తుతం హెచ్ఎంటి ఖాళీ స్థలంలో రాంకీ డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా చేసుకొని అక్కడి నుండి పనులు చేసుకోవాల్సిందిగా కార్మికులకు సూచించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత భవన నిర్మాణంతో పాటు,వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాసులు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి. హరినాధరావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగప్ప,జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు రాములు, సామ్యూల్,ముసలయ్య, యాదగిరి,రత్నం,ఆశప్ప, సభ్యులు శ్రీను,శంకర్,గిరి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీళ్లు మృత్యుంజయులు



- భవనం కూలి శిథిలాల కింద చిక్కిన తప్పిన ప్రాణ ముప్పు
- స్థానికుల సహాయక చర్యలు అభినందనీయం
- వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షేత్ర గాత్రులు

వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనం సాక్షి):
పొద్దున్నే సద్ది కట్టుకొని.. పొట్టకూటికోసం పనికి వెళ్తే మృత్యు వెంటాడి వాళ్లని మింగేయాలని చూసింది. పాడుబడిన భవనాన్ని మరమ్మత్తులు చేస్తుండగా భవనం కూలి ఇద్దరు కూలీలు శిథిలాల కింద చిక్కుకొని ప్రమాదాన్ని జయించి మృత్యుంజయులుగా బయటపడ్డారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో బుధవారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ క్యాంపు కార్యాలయానికి వెనక భాగమున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి భవనం శిథిలవస్థకు చేరుకుంది. కొన్ని శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవన నిర్మాణం మరమ్మతుల కోసం కుల్కచర్ల మండలానికి చెందిన ఇద్దరు భవన నిర్మాణ అసంఘటిత కార్మికులు పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు భవనం శిథిల వస్థకు చేరింది. మరమ్మతులు జరుగుతుండగా భవనం స్లాబ్ కూలి శిథిలాల కింద దినసరి కూలీలు చిక్కుకున్నారు. అటుగా వెళుతున్న ప్రజలు గమనించి స్థానికుల సహకారంతో శిథిలవస్థల కింద ఉన్న ఇద్దరు భవన నిర్మాణ కార్మికులను ప్రమాదం ముప్పు నుంచి రక్షించారు. శిథిలాలను వేగవంతంగా తొలగించి అంబులెన్స్ ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భవన శిథిలాల కింద గాయపడి చిక్కుకున్న దినసరి కూలీలు కుల్కచర్ల కు చెందిన శివ మరో వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. కార్మికులు మృత్యుంజయులుగా బయటపడడంతో సానికులు ఊపిరి పీల్చుకున్నారు. శిథిలవస్థకు చేరిన ఇండ్లను భవనాలను బావులను పూడ్చివేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ ప్రమాదంలో గాయపడిన దినసరి కూలీలు వికారాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ డిమాండ్ చేశారు.

# సీసీ కెమెరాలు పెట్టుకుందాం- నేరాలను నివారిద్దాం

**కొడంగల్ జూలై 31(జనం సాక్షి):**
కొడంగల్ పట్టణ గ్రామ ప్రజలకు కొడంగల్ పోలీస్ వారి విజ్ఞప్తి కొడంగల్ పట్టణంలో ప్రతి వ్యాపార కేంద్రాల ముందు తమ తమ షాపుల ముందు ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు పెట్టుకోవాలి. రాత్రిపూట దొంగలు రహస్యంగా సంచరించి తాళాలను విరగొట్టి షాపులను ఇండ్లను దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించి ప్రతి వ్యాపారవేత్త తమ తమ షాపుల ముందు వ్యాపార కేంద్రాల ముందు రోడ్డుపై వెళ్లే వాహనాలు వ్యక్తులు కనిపించే విధంగా ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు పెట్టుకోవాలన్నారు. సీసీ కెమెరాలు పెట్టుకుందాం నేరాలను నివారిద్దాం అని కొడంగల్ పోలీస్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

# కల్వకుర్తిపై ముఖ్యమంత్రికి సవితి ప్రేమ

- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతులను ఆదుకోవాలి
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్



**కల్వకుర్తి జులై 31(జనంసాక్షి)**

ముఖ్యమంత్రి హెూదాలో కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రివర్యులు సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కోసం మొదటిసారి కల్వకుర్తికి విచ్చేసిన రేవంత్ రెడ్డికి పార్టీలకతీతంగా స్వాగతం పలుకుతున్నామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. గతంలో జైపాల్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గనికి నాలుగు సార్లు శాసన సభ్యులుగా రంగారెడ్డి పాలమూరు నల్గొండ పార్లమెంటు స్థానాలకు పార్లమెంటు మెంబర్ సేవలందించడమే కాకుండా కేంద్ర మంత్రిగా దేశస్థాయిలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్న నేతగా మేము ఆయనకు తగిన గౌరవం ఇస్తామని అన్నారు. కానీ ఆయన విగ్రహ ఆవిష్కరణలో కనీసం సమాచారం ఇవ్వకుండా విగ్రహ ఆవిష్కరించడం చాలా బాధాకరమని అన్నారు. ఎప్పుడైనా విగ్రహం ఆవిష్కరించిన తర్వాత సభ నిర్వహించాలని దానికి విరుద్ధంగా సభ నిర్వహించారన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రోటో కాల్ ప్రకారం ప్రతి ఒక్కరికి సమాచారం అందించాలని కానీ రాజకీయ పార్టీగా సభ నిర్వహించుకొని ఆయన పేరు చెప్పుకొని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. రేపు జరగబోయే క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం జైపాల్ రెడ్డిపై గౌరవం ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకనికి ఆయన పేరు పెట్టి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జాతీయ హెూదాతో పాటు 10 వేల కోట్లు తీసుకురావాలని అన్నారు. అప్పుడున్న మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ నాయకత్వంలో నార్లాపూర్ ఏదుల కరివేనా ఉదండాపూర్ వట్టెం రిజర్వాయర్ కంప్లీట్ చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియోజకవర్గనికి 5000 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేశానన్నారు. కల్వకుర్తికి రెండో ఎమ్మెల్యే అని చెప్పుకునే ముఖ్యమంత్రి కల్వకుర్తిపై ప్రేమ ఉంటే తక్షణమే 1000 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. కల్వకుర్తి ప్రజలకు నిరాశ మిగిల్చారని ఈ ప్రాంత నికి న్యాయం చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, పిఎస్‌సిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి లింగం, ధరమోని గణేష్, వట్టెప్ కిషోర్ వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి



**పోలీస్ కమిషనర్ బి. అనురాధ**

**సిద్ధిపేట బ్యూరో జులై 31 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా కమిషనరేట్ కార్యాలయం పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి (800) మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహెూత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, హుస్నాబాద్ ఎసిపి సతీష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదమ్మ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా నిఘా పెట్టాలి

**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి బ్యూరో జులై 31 (జనంసాక్షి)**



విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల జోలికి పోకుండా అవగాహనతో పాటు నిఘా ఉంచాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల, కే.జి.బి.వి ల్లో కమిటీ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు నిఘా పెట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా మత్తు పదార్థాలను గుర్తించి శునకాలతో తనిఖీ చేయించాలని పోలీస్ శాఖను సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులపై వివరాలు అడిగారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్థాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు నాయక్, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- జిల్లా నార్కోటిక్ అనాలిసిస్ బ్రాంచ్ ఏర్పాటు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 31 (జనంసాక్షి)**

జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ శాఖ, ఆబ్కారీ శాఖతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా "నషా ముక్త్ భారత్ పఖ్వారా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపైన ఉందని యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వ్యవధిలో ఎలాంటి పాన్ షాప్‌లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉండటానికి వీలులేదని, అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెలవారి పేరెంట్ టీచర్ మీటింగ్‌లో భాగంగా డ్రగ్ నిర్మూలన గురించి చర్చించాలని, విధ్యార్థులు ఎవరైనా డ్రగ్‌కు అలవాటు పడుతున్నారా లేదా అని, వారి కదలికలను గమనించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విధ్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్ళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని, విద్యార్థులు డ్రగ్ బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇప్పించడం జరుగుతుంది అన్నారు.డ్రగ్ ఇన్స్పెక్టర్స్ తమ తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా వుంచాలని, ప్రతి నెల ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రావాణాపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతర్ పంటగా వేసిన సంబంధిత రైతుల భూమిని జప్తు చేయడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే 8712656777కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ...వివిధ శాఖల మధ్య సమన్వయనంతో సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకోవడం వలన గంజాయి, డ్రగ్ సంబంధిత తదితర నేరాలలో సత్:ఫలితాలు రాబట్టవచ్చు అన్నారు. డ్రగ్ నిర్మూలకై జిల్లా పోలీసు శాఖ తరపున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సోషల్ మీడియా పోస్టర్ల ద్వారా చైతన్య పరచడం జరుగుతుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉన్నట్లైతే 8712656777కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సేవాలు 24/7 అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ రమేష్, రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, ఎక్సైజ్ కమిషనర్ నవీన్ చంద్ర, డియంహెచ్ఓ గాయత్రి దేవి, డిఇఒ వెంకటేశ్వర్లు, వివిధ విద్యాసంస్థలకు చెందిన అధికారు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అనంతరం భరోసా సెంటర్ సభ్యులను కౌన్సిలింగ్ చేయు విధానం రికార్డ్ అప్డేట్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు పోక్సో, రేప్ కేసులు మొత్తం 36 మంది బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, అందులో 16 మంది బాధిత మహిళలకు పరిహారం కొరకు పంపడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పోక్సో మరియు రేప్ కేసులకు సంబంధించి స్టేట్మెంట్స్ రికార్డ్ చేయడం జరుగుతుందని మరియు షీ టీమ్స్‌తో కలిసి మహిళాలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో హింసకు గురైన మహిళలకు ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో కుటుంబంలో సంఘంలో కార్యాలయంలో, మహిళలకు శారీరక, మానసిక, లైంగిక, వయస్సు, కులం, విద్య, వైవాహిక స్థితి, జాతీ వంటి వాటిలో ఎలాంటి బేధాలు లేకుండా వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న బాధిత మహిళలకు భరోసా కేంద్రంలో ప్రత్యేక సేవలు అందించబడతాయని తెలిపారు. భరోసా కేంద్రంలో 24 గంటల పాటు మహిళా పోలీసులు అందుబాటులో ఉంటూ బాధిత మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని, బాధిత మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని,164 స్టేట్మెంట్స్ రికార్డు చేయడం జరుగుతుందని అన్నారు. దళిత మహిళలకు షెల్టర్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఎస్ఐ సునీత, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల,సపోర్ట్ పర్సన్ దేవి,రిసెప్షనిస్ట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అధికారిని సత్కరించిన జిల్లా ఎస్పీ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. పోలీస్ శాఖలో 36 సంవత్సరాలుగా డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ పోలీస్ శాఖలో ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన బి. మోహన్‌ను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన మోహన్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి రమణా రెడ్డి, ఏవో రుక్మిణి బాయి, రాంరెడ్డి, ఎస్పీ సీసీ శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ఆర్ఐ వెల్ఫేర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు

**వెయ్యి పడకల ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సిద్ధిపేట బ్యూరో జులై 31 2024 (జనం సాక్షి)**



జిల్లా కేంద్రంలోని ఎన్సాన్ పల్లిలో నూతనంగా నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రిని టిజి ఎంఐడిసి ఇంజనీర్లు, సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అధునాతన ఉచిత వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఈ వెయ్యి పడగల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి రెండు అంతస్తులను అత్యవసర సేవలతో పాటు అన్ని ముఖ్య విభాగాల వైద్య సేవలు అందించేందుకు వీలుగా అవసరమైన అన్ని వసతులతో సిద్ధం చేయాలని టీజీఎంఐడిసి ఈ శ్రీనివాస్, డిఈ విశ్వప్రసాద్ లను ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో మంజూరు అయినా వైద్యులు వేయి పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటి వివరాలను అందించాలని సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. కిషోర్ కుమార్‌ను ఆదేశించారు.



# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

**ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డిప్రతినిధి, జులై 31(జనంసాక్షి)**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# రైతు భరోసా అమలుకు కొర్రీలు

- భరోసానివ్వని పంటల పెట్టుబడి సాయం
- పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యం
- అన్నదాతల్లో పెరుగతున్న ఆందోళన

**వనపర్తి, జూలై 31 (జనం సాక్షి):**

అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అడ్డగోలుగా హామీలు ఇవ్వడం పరిపాటిగా మారింది. అందుకోసం తెలంగాణలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీలు ఓటర్లను ఆకర్షించడానికి ఆపద మొక్కుల్లాగా అలవి కాని హామీలు ఇవ్వడంలో పోటీపడ్డాయి .చివరికి ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా రావడంతో రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు దీరింది. అయితే డిసెంబర్ 9 వ తేదీ రోజే అన్ని గ్యారెంటీలు అమలు చేస్తామన్న వాగ్దానాలను అమలు చేయడానికి ప్రభుత్వం తంటాలు పడుతున్నదని విపక్షాలతో పాటు లబ్దిదారులు సైతం ప్రభుత్వ పనితీరు పట్ల విమర్శలు చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైంది. కేసీఆర్ సర్కారు 'రైతు బంధు' పేరిట అమలు చేసిన ఆ పథకం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'గా మార్చిన సంగతి తెలిసిందే. ఆ పథకం కింద కేసీఆర్ హయాంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఈ పెట్టుబడి సాయాన్ని రూ.7,500 (ఎకరాకు ఒక పంటకు)కు పెంచుతామంటూ రేవంత్ హామీనిచ్చారు. ఎన్నికల్లో ఈ హామీ కాంగ్రెస్ కు పెద్ద ఎత్తున ఓట్లను రాల్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అసెంబ్లీ సమావేశాలు, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల కోడ్, అనంతరం ఎమ్మెల్సీ ఎలక్షన్ల కారణంగా రైతు భరోసాపై



ప్రభుత్వం దృష్టి సారించలేదు.

### ఖరారు కాని విధి విధానాలు

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం ద్వారా పొలం ఉన్న ప్రతి రైతుకీ పెట్టుబడి సాయం అందేది. రైతు బీమా కూడా వారికే దక్కేది. అయితే పొలం ఉంటే చాలు, దాన్ని సాగు చేయక పోయినా రైతుబంధు సొమ్ములు బ్యాంకుల్లో జమ అయ్యేవి. అనర్హులకు కూడా రైతుబంధు పడుతోందనే విమర్శలు వచ్చినా... కొందరు స్వచ్ఛందంగా ఆ సాయాన్ని వద్దనుకున్నారు. మరికొందరు మాత్రం సాగు చేయకపోయినా, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న వారయినా కూడా ప్రభుత్వం నుంచి వచ్చే రైతుబంధుని మాత్రం వదులుకునేవారు కాదు. ఇకపై ఇలా అనర్హులకు లబ్ధి చేకూరదు అంటున్నారు కాంగ్రెస్ నేతలు. రైతుబంధుని, రైతు భరోసాగా మారుస్తూ మేనిఫెస్టోలో కీలక హామీ ఇచ్చింది కాంగ్రెస్. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా సాయమందిస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చాక మాత్రం ఇంకా విధి విధానాల ఖరారు దగ్గరే ఆగిపోయింది. మొన్నటి వరకు లోక్ సభ ఎన్నికల కోడ్ అడ్డుగా ఉందని చెప్పారు నేతలు. ఇప్పుడు కోడ్ తొలగిపోవడంతో సంప్రదింపులు, సమీక్షలు అంటూ మరికొంతకాలం గడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.కేవలం అర్హులకు, అంటే వ్యవసాయం చేసేవారికి మాత్రమే రైతు భరోసా సాయం అందిస్తామని స్పష్టం చేశారు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రైతు సంఘాలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు స్వీకరించి, అసెంబ్లీలో చర్చించి నూతన విధివిధానాలు ఖరారు చేస్తామన్న ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

### భారం తగ్గించుకోడానికే కొర్రీలు

రైతు భరోసాపై కాంగ్రెస్ పక్కా వ్యూహాన్ని పన్నిందని, అందుకే రైతు భరోసా అమలుకు ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫామ్ హౌజులు , రియల్ ఎస్టేట్ స్థలాలు, వెంచర్లు తదితరాలకు మినహాయించే యోచన చేస్తున్నది. ఆ రూపంలో రూ.3 వేల కోట్ల వరకూ ఖజానాపై భారం తగ్గించుకోవచ్చని , భూములు సాగు చేస్తున్నా సరే 10 ఎకరాలకు పైబడిన రైతులకు భరోసా సాయాన్ని ఆపివేస్తే మరింత ఆర్థిక భారం తగ్గుతుందన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. ఒక వేళ అదే జరిగితే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నష్టం జరుగుతుందేమోనన్న భయం కాంగ్రెస్ పార్టీని వెంటాడుతున్నది. రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, ఖరీఫ్ లో వరి సేద్యం పనులు ముమ్మరంగా నడుస్తున్నందున పంట పెట్టుబడుల కొరకు ఇబ్బందులు కలుగకుండా రైతు భరోసా సాయాన్ని వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నది.




# ప్రపంచ ఐక్యతను ప్రోత్సహించటమే ఒలింపిక్స్ లక్ష్యం




**ప్రపంచ ఐక్యతకు ప్రతీక అయిన ఒలింపిక్ క్రీడలకు ప్రాచీన గ్రీస్ కాలం నాటి నుండి గొప్ప చరిత్ర ఉంది. ప్రతి నాలుగు సంవత్సరాలకు నిర్వహించబడే ఆధునిక ఒలింపిక్స్ ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా పోటీలు అన్నికలిపి ఒక ప్రదేశంలో నిర్వహించటం నిజంగా గ్రేట్. ప్రపంచ దేశాల మధ్య స్నేహం, సంఘీభావ స్ఫూర్తితో పోటీ పడేందుకు విభిన్న దేశాల క్రీడాకారులను ఒలింపిక్స్ ఒకచోట చేరుస్తుంది. ఈ అతిపెద్ద ఈవెంట్ సరిహద్దులను, సంస్కృతులను అధిగమించి ప్రపంచ సమాజం యొక్క ఐక్యతని పెంపొందిస్తుంది. అసలు ఒలింపిక్స్ యొక్క చరిత్రను పరిశీలించినట్లయితే దీని యొక్క మూలాలు 776 బిసి నాటి గ్రీస్‌లోని ఒలింపియాలో జ్యూస్ గౌరవార్థం మొదటి ఒలింపిక్స్ క్రీడలు జరిగాయి. ఆధునిక ఒలింపిక్స్ మాత్రం 1896లో పియరీ డి కూబెర్టిన్ చే పునరుద్ధరించబడింది, ఇక అప్పటి నుండి గణనీయంగా అభివృద్ధి చెంది ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల క్రీడల స్థాయి మరియు వాటి పరిధిని విస్తరించింది.**

అనేక రకాల సంస్కృతుల నుండి ప్రజలను ఏకం చేయగల సామర్థ్యం ఒలింపిక్స్ యొక్క ముఖ్య అంశాలలో ఒకటి. దేశాల మధ్య తరచుగా రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ఒలింపిక్స్ లో క్రీడాకారులు ప్రత్యర్థులుగా కాకుండా మానవ జాతికి ప్రతినిధులుగా పోటీపడే వేదికను అందిస్తాయి. ఒలింపిక్ నినాదం, "సిటియస్, ఆల్టియస్, ఫోర్టియస్" (వేగంగా, ఉన్నతమైనది, బలమైనది) ఇది మానవ సామర్థ్యాన్నిఅత్యంత వైభవంగా జరుపుకునే క్రీడా స్ఫూర్తిని కలిగి ఉంటుంది. ఒలింపిక్స్ ద్వారా దేశాల పరస్పర గౌరవం, అవగాహనను పెంపొందించుకుంటాయి.

ఒలింపిక్స్‌ను నిర్వహించడం ఆతిథ్య నగరం మరియు దేశంపై గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని చూపినప్పటికీ ఇది ఆ దేశం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధికి, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుంది. ఏది ఏమైనప్పటికీ, ఆర్థిక ప్రయోజనాలను ఖర్చులతో కూడా తూకం వేయాలి, ఎందుకంటే క్రీడా మైదానాల తయారీ ఆర్థికంగా చాలా భారంగా ఉంటుంది. కానీ ఆతిథ్య దేశానికీ అనేక సానుకూల అంశాలు ఉన్న ప్పటికీ, ఒలింపిక్స్ సవాళ్లు, వివాదాలు లేకుండా లేదు. డోపింగ్, అవినీతి, అథ్లెట్లపై విపరీతమైన ఒత్తిడి వంటి అంశాలు క్రీడల ప్రతిష్టను దెబ్బతీస్తాయి.

అంతేకాకుండా వేదికలను నిర్మించడం వల్ల కలిగే పర్యావరణ ప్రభావం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం ఆర్థిక భారం ముఖ్యమైనవి. అయినప్పటికీ ఒలింపిక్ క్రీడలకు ప్రపంచాన్ని ఏకం చేయగల శక్తిని కలిగి వుంది. సవాళ్లు, వివాదాలు ఎన్ని ఉన్నప్పటికీ ఒలింపిక్స్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం మాత్రం స్నేహం మరియు గౌరవం మాత్రమే.



**ఒలింపిక్ క్రీడల గురుంచి తెలియని వాస్తవాలు:**

- 1912 నుండి 1948 వరకు ఒలింపిక్స్ లో కళలలో కూడా పోటీలు నిర్వహించేవారు. సాహిత్యం, వాస్తుశిల్పం, సంగీతం, పెయింటింగ్ మరియు శిల్పకళలకు కూడా పతకాలు ప్రదానం చేయబడ్డాయి.
- 1896లో ఏథెన్స్‌లో జరిగిన మొదటి ఆధునిక ఒలింపిక్ క్రీడలలో మహిళలను పోటీ చేయడానికి అనుమతించలేదు. 1900 పారిస్ ఒలింపిక్స్ వరకు టెన్నిస్, సెయిలింగ్, క్రికెట్, గోల్ఫ్‌లలో పాల్గొనడానికి మహిళలు అనుమతించబడలేదు.
- 1992 వరకు సమ్మర్ మరియు వింటర్ ఒలింపిక్స్ ఒకే సంవత్సరంలో జరిగాయి. అయితే, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ప్రతి రెండు సంవత్సరాలకు వేరు చేయాలని నిర్ణయించింది. ఈ మార్పు 1994 నార్వేలోని లిల్లేహామర్‌లో జరిగిన వింటర్ ఒలింపిక్స్‌తో ప్రారంభమైంది.
- చరిత్రలో పొడవైన ఒలింపిక్ టార్చ్ రిలే 2008 బీజింగ్ ఒలింపిక్స్ కోసం జరిగింది. రిలే 85,000 మైళ్లకు పైగా ప్రయాణించింది.
- అనేక దేశాలు ఎన్నో ఏళ్లుగా ఒలింపిక్స్‌లో పాల్గొన్నా ఒక్కసారి కూడా పతకం సాధించలేదు. వాటిలో అండోరా, మొనాకో, భూటాన్ వంటి దేశాలు పోడియంపై నిలబడకుండా పోటీ చేసిన దేశాలకు ఉదాహరణలు.
- బతికి వున్న పావురాన్ని షూటింగ్ చేయటం1900 పారిస్ ఒలింపిక్స్‌లో ఒక ఆట. జంతువులను ఉద్దేశపూర్వకంగా చంపడం ఒలింపిక్ చరిత్రలో ఇది మాత్రమే. కానీ అది త్వరలోనే మట్టి పావురం షూటింగ్ ద్వారా భర్తీ చేయబడింది.

1896 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో 10 సంవత్సరాల వయస్సులో జిమ్నాస్టిక్స్‌లో పాల్గొన్న గ్రీస్‌కు చెందిన డిమిట్రియోస్ లౌండ్రాస్ అత్యంత పిన్న వయస్కుడైన ఒలింపియన్. 1920 ఆంట్‌వెర్ప్ ఒలింపిక్స్‌లో 72 ఏళ్ల వయసులో షూటింగ్‌లో పాల్గొన్న స్వీడన్‌కు చెందిన ఆస్కార్ స్వాన్ వయసులో అత్యంత పెద్ద ఒలింపియన్.

**ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్‌లో (2024) భారతదేశం పాత్ర:**

ఆగస్టు 1 నుండి 11 వరకు ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లలో పాల్గొనే 29 మంది అథ్లెట్లతో భారతదేశం అథ్లెటిక్స్‌లో అతిపెద్ద బృందాన్ని రంగంలోకి దించనుంది. షూటింగ్ టీమ్‌లో 21 మంది అథ్లెట్లు ఉన్నారు, జూలై 27 నుండి ఆగస్టు 5 వరకు పోటీపడతారు. ప్రస్తుత సమాచారం ప్రకారం మను భాకర్ స్వంతంగ ఒకటి మరియు సర్బ్జోత్ సింగ్ తో ఒకటి రెండు కాంస్య పథకాలు గెలుపొందారు. భారతదేశం ఆరుగురు ఆర్చర్లతో కూడిన పూర్తి జట్టును కలిగి ఉంది, జూలై 25 నుండి ఆగస్టు 4 వరకు పోటీపడుతుంది. 2012 తర్వాత పురుషులు మరియు మహిళల జట్లు క్వార్టర్-ఫైనల్‌కు అర్హత సాధించడం ఇదే తొలిసారి. బ్యాడ్మింటన్ లో ఇద్దరు పురుషుల సింగిల్స్ ఆటగాళ్లతో సహా ఏడుగురు షట్లర్లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. జూలై 27 నుండి ఆగస్టు 10 వరకు జరిగే ఈవెంట్‌లతో ఆరుగురు భారతీయ బాక్సర్లు పోటీపడతారు. రెజ్లింగ్ టీమ్‌లో ఆరుగురు అథ్లెట్లు ఆగస్టు 5 నుండి 11 వరకు పోటీపడతారు. గతంలో జరిగిన పోటీల్లో ఈ విభాగాల్లో అథ్లెట్ల పటిష్ట ప్రదర్శన కారణంగా షూటింగ్, ఆర్చరీ మరియు అథ్లెటిక్స్‌లో భారతదేశం అనేక విభాగాల్లో పతకాల కోసం ఆశగా ఉంది.

**ఎందుకు 140 కోట్ల జనాభా వున్న భారత్ పతకాల వేటలో మాత్రం ఎప్పుడూ వెనుకంజే ?**

చాలా మంది అథ్లెట్లకు ప్రపంచ స్థాయి శిక్షణా సౌకర్యాలు అందుబాటులో లేవు. మెట్రోపాలిటన్ ప్రాంతాల వెలుపల అనగా చిన్న పట్టణాలలో క్రీడల మౌలిక సదుపాయాలు అనగా స్టేడియమ్స్ కానీ, సరియయిన క్రీడా సదుపాయాలు అందుబాటులో లేవు. ఈ పద్ధతి తక్షణం మారాలి. కొద్దో గొప్పో సౌకర్యాలు వున్నచోట నిర్వహణ చెత్తగా ఉంటుంది. ఇది అథ్లెట్ల శిక్షణకు, వారి పనితీరుకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకొక ముఖ్య కారణం స్పోర్ట్స్ బడ్జెట్. ఇటీవలి సంవత్సరాలలో స్పోర్ట్స్ ఫండింగ్‌లో పెరుగుదల ఉన్నప్పటికీ, వివిధ విభాగాలలో అధిక సంఖ్యలో అథ్లెట్ల అవసరాలకు ఇది సరిపోదు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయిన క్రికెట్‌కు మాత్రమే నిధులు కేటాయించబడతాయి కానీ ఇతర క్రీడలకు కనీస మద్దతు కూడా లభించదు. చిన్నప్పటి నుంచి ప్రతిభ ను గుర్తించి, వాటిని పెంపొందించేందుకు తగిన నిర్మాణాత్మక కార్యక్రమాలు అసలే లేవు. మరొక చాల ముఖ్యమైన అంశం మన దేశంలో తల్లి తండ్రులు క్రీడాకారుల కంటే కంటే విద్యావేత్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు, క్రీడలను తక్కువ చేసి పిల్లల కెరీర్ కి ఇది ఉపయోగపడని వ్యవస్థ గా చూస్తారు. ఇది పిల్లలను తీవ్రంగా నిరుత్సాహపరుస్తుంది. అంతేకాకుండా భారతదేశంలో స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ బ్యూరోక్రసీ మరియు తరుచుగా అవినీతికి గురవుతుంది. ఇది అథ్లెట్ల పెరుగుదల, అభివృద్ధిని అణిచివేస్తుంది. అనేక క్రీడల్లో అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన కోచ్‌ల కొరత కూడా చాలా ఉంది. ఇంకొక ముఖ్యమైన అంశం అథ్లెట్లకు సరైన పోషకాహారం అందుబాటులో లేదు. ఇది వారి ఫిట్నెస్ మీద ప్రభావితం చేస్తుంది. ఇలా కర్ణుడి చావుకి ఎన్నో కారణాలు వున్నట్టే మన దేశంలో క్రీడారంగ అభివృద్ధికి ఆటంకాలు కోకొల్లలు.

**మరి మన ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలను అధిగమించట్లేదా?**

ఇటీవలి సంవత్సరాలలో పరిస్థితి కొంత మెరుగైందని చెప్పవచ్చును. అట్టడుగు స్థాయిలో క్రీడలను ప్రోత్స హించడానికి ఖేలో ఇండియా అనే ప్రోగ్రామ్ ప్రారంభించబడింది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ మరియు జెఎస్‌డబ్ల్యు స్పోర్ట్స్ వంటి కార్యక్రమాల ద్వారా క్రీడాకారులకు మద్దతు ఇవ్వడంలో ప్రైవేట్ రంగం ప్రమేయం కొంత పెరిగింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ వంటి కార్యక్రమాల ద్వారా మెరుగైన నిధులు ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలు కొంత ఆశను కలిగిస్తున్న ప్పటికీ ఇది చాలదు, ఇంకా మెరుగైన కార్యక్రమాలు నిర్వహించి ముమ్ముందు పతకాల పట్టికలో అమెరికా, చైనా సరసన మనమూ నిలుచుంటా మని ఆశిద్దాం.



**ఇట్లు :**
**ఇమ్మడి సంధ్య సతీష్**
**కోదాడ**



# గ్రామపంచాయతీ సమరానికి సమాయత్తం

- **ఓటర్ జాబితా సిద్ధానికి అధికారుల కసరత్తు**
- **గత రిజర్వేషన్లు కొనసాగేనా...!**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :**
గ్రామాలలో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. పల్లెల్లో ఊపు అందుకున్న ఆశావాహుల ప్రచారం, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధం అవుతుంది. గ్రామపంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావడంతో ప్రత్యేక అధికారుల పాలననే కొనసాగుతుంది.ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతూ ఉండడంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు వచ్చే అవకాశం లేదు.దీంతో ఓటర్ ఇది జాబితాకు రూపకల్పన చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో పాటు ఆగస్టు 2న కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవికాలం ఫిబ్రవరి ఒకటితో ముగిసి నేటికీ ఆరు నెలలు కావస్తుంది. సర్పంచులు పదవీకాలం ముగిసిన అనంతరం ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిం చింది. ప్రత్యేక అధికారులు తమ శాఖల బాధ్యతతో పాటు గ్రామ పంచాయతీ బాధ్యతలు నిర్వహించడం వారికి భారంగా మారింది. గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై పూర్తిస్థాయి లో అధికారులు దృష్టి సారించడం లేదన్న భావన గ్రామాల్లో నెలకొంది. సభలకు సమావేశాలకు వచ్చి వెళ్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించడం లేదని పంచాయతీ కార్యదర్శుల పైన పూర్తి భారం వేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. దీనికి తోడు గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాల పనులు చేపట్టడానికి పంచాయ తీ కార్యదర్శుల డబ్బులు వెచ్చించి బిల్లు వచ్చిన తర్వాత తిరిగి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్లు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.



**సీఎం ఆదేశాలతో ఎన్నికలపై కదలిక**

గ్రామపంచాయతీ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిపి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

గ్రామపంచాయతీలకు త్వరత గతిన ఎన్నికలు నిర్వహించడానికి సాధ్యసాధ్యాలపై దృష్టి సారించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్ జాబితా రాగానే తుది జాబితాకు రూపకల్పన ఇవ్వాలని సూచించారు. ఆగస్టు రెండున కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడంలో భాగంగా జిల్లా నుంచి ఐదుగురు ఆపరేటర్లను శిక్షణకు పంపనున్నట్లు తెలుస్తోంది.

**గత రిజర్వేషన్లు కొనసాగేనా..!**

గత బారాస ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు 15 లకు పెంచుతూ చట్టం తీసుకొచ్చింది. అయితే ప్రస్తుతం ఎస్సీ ఎస్టీల జనాభా, బీసీలకు ఓటర్ల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించనున్నారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీల రిజర్వేషన్లు పెంచడానికి గల సాధ్య సాధ్యంలో ప్రభుత్వం పరిశీలించనుంది. దీంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిజర్వేషన్లు కొనసాగు తాయా లేదా ప్రస్తుత ప్రభుత్వం రిజర్వేషన్ల ఆధారంగా మార్పు చేస్తుందా అన్న ఉత్కంఠ నెలకొంది.

**గ్రామాల్లో ఊపందుకున్న ఆశావాహుల ప్రచారం..**

ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల కసరత్తును ప్రారంభించ డంతో గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలకు పోటీ చేయాలనుకున్న ఆశవాలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముందస్తుగానే ప్రారంభించారు. రిజర్వేషన్లు ఏది వచ్చిన తమ పార్టీ అధినాయకత్వం అండదండలు ఆశీస్సులు పొందడానికి ప్రయత్నాలు చేయడంతో పాటు గ్రామంలోని పలుకుల సంఘాలు పెద్దమనుషులను కలవడంతో పాటు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గ్రామాల్లో కాకుండా ఇతర చోట్ల నివాసం ఉన్న ఓటర్లను కలిసి వస్తున్నారు. గెలిస్తే అన్ని విధాలుగా అండగా ఉంటామంటూ భరోసా ఇస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి విందు రాజకీయాలను ప్రారంభించారు.రిజర్వేషన్లు రాకముందే పలువురు ఆశావాహులు డబ్బులు ఖర్చు చేస్తున్నడంపై ఓటర్లు నిష్టంగా పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పల్లెలో ఎన్నికల సందడి ప్రారంభమైంది ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి మరి..




# రెడ్ క్రాస్ సేవలు విస్తృతంగా చేపట్టాలి

- **రక్తదాన శిబిరాలతో పేదల ప్రాణాలు కాపాడాలి**
- **జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ దిడ్డి బాలాజీ**
- **పట్టణ అధ్యక్షుడు వెల్లంకి పురుషోత్తం రెడ్డి**

**భువనగిరి ప్రతినిధి, జూలై 31 (జనం సాక్షి) :**
రెడ్ క్రాస్ సేవలు విస్తృతపరచాలని జిల్లా అధ్యక్షుడు దిడ్డి బాలాజీ పట్టణ అధ్యక్షుడు వెల్లంకి పురుషోత్తంలో కోరారు.విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి పేదల జీవితాలు కాపాడాలి అన్నారు పట్టణంలోని రెడ్ క్రాస్ భవనం లో మొదటి కార్య వర్గ సమావేశానికి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దిడ్డి. బాలజీ అద్యక్షతన సమావేశం జరిగినది. సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా వెల్లంకి పురుషోత్తం రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశం, కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారి కందుల శ్రీనివాస్, డైరెక్టర్ చంద్రశేఖర్, జిట్టా భాస్కరరెడ్డి, ఎండి. సుజావుద్దీన్ కె.నర్సిరెడ్డి, కె రఘునందన్, డాక్టర్. లింగా కిరణ్, టి. చంద్రశ్నేకి, సి. రాజుబీ డాక్టర్ పి సుమంతరెడ్డి, చల్లగురుగుల రఘుబాబు, శ్రీమతి చిట్లాల వెంకటమ్మ , బండారి శ్రీనివాసరావు, సోమ సాయికర్. కె. వర్పింగ్ రావు,ఎ వినోద్, డాక్టర్ ఎ. అనిల్ రెడ్డి, ఎన్ అశోకీ గౌడ్ కలామ్య మార్ రాజు ఏకగ్రీవ ఎన్నుకున్నారు. బాలాజీ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవ కార్యక్రమాలు విరివిగా చేయాలని కోరారు. పట్టగా చైర్మన వెల్లంకి మాట్లాడుతూ పట్టణ కార్యవర్గాన్నిఎన్నికలు జరిపించిన జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు . సందర్భంగాపట్టణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహంచుతామని తెలిపినారు. కార్యక్రమాలలో జిల్లా డైరెక్టర్స్ శేక్ హమీద్ పాష్, బి రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# పంట పెట్టుబడికి తిరిగి రుణాలు ఇవ్వాలి




- **రెండవ విడత రుణమాఫీ రైతులకు రెన్యువల్ చేయండి**
- **బ్యాంకర్లకు సూచన : కలెక్టర్ హనుమంతు కే.జండగే**

**భువనగిరి ప్రతినిధి, జూలై 31 (జనంసాక్షి):**
పంట పెట్టుబడికి తిరిగి రుణాలు ఇవ్వాలని రుణమాఫీ అయినా రైతులకు రెన్యువల్ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండేగా బ్యాంకర్లను ఆదేశించారు. పోచంపల్లి మండలం జుబ్లక్‌పల్లి కెనరాబ్యాంకును సందర్శించారు. రెండవ విడత రైతు రుణ మాఫీ జరుగుతున్న తీరును, వివరాలను ఆయన పరిశీలించారు. వెంట కెనరా బ్యాంక్ మేనేజర్ భిక్షమాచారి, పోచంపల్లి మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఎజాజ్ అలీ ఖాన్ ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పోచంపల్లి మండల కేంద్రంలోని వివేకానంద నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు, త్రాగునీరు వసతి, మైనర్ రిపేర్లు, టాయిలెట్స్ పనులు, విద్యుత్ పనులను పరిశీలించారు. వాటర్ ట్యాంకును ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేస్తుండాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధుల పట్ల, దోమల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్య చర్యలు పక్కాగా నిర్వహించాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంట పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ ఏ.ఈ. శ్రీరాములు ఉన్నారు.

# భూ వినియోగ పాలసీ చట్టం తెలంగాణకు తీవ్ర అన్యాయం

- **తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలి : రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**భువనగిరి ప్రతినిధి, జూలై 31 (జనం సాక్షి) :**
ల్యాండ్ యూజ్ పాలసీని (భూ వినియోగం) సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సవరణ ద్వారా ప్రభుత్వ భూములు, ప్రభుత్వరంగ సంస్థల భూములను కేంద్ర బొగ్గుగనుల శాఖ ద్వారా ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇచ్చి ఆ భూమిలో మైనింగ్ చేసేందుకు చట్టంలో అవకాశం కల్పించింది. ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో సింగరేణికి, రాష్ట్ర ప్రజానీకానికి ద్రోహం చేస్తున్నందున తక్షణం చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులను ప్రైవేటు సంస్థలకు ఇప్పటికే కేటాయించిన ప్పటికీ పాలసీ ఆటంకాల వల్ల తవ్వకాలు నిలిచిపోయాయి. ఆ రెండు బ్లాకులు కూడా సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. మరోవైపు శ్రావణపల్లి బ్లాకును వేలంపాట పెట్టకుండా సింగరేణికే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. కానీ కేంద్ర బీజేపీ సర్కారు ఈ చట్ట సవరణ చేయడం ద్వారా కోయగూడెం బ్లాకు, సత్తుపల్లి బ్లాకులో నిలిచిపోయిన మైనింగ్ను కొనసాగించడానికి మార్గం సుగమం చేసింది. ఇది సింగరేణికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. సింగరేణి కార్మికులకు, తెలంగాణ ప్రజానీకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం ఇది. తెలంగాణ బిడ్డ అని చెప్పుకునే కిషన్రెడ్డి గారు బొగ్గుగనుల శాఖా మంత్రి కావడంతో సింగరేణికి



భద్రత ఏర్పడుతుందని తెలంగాణ ప్రజలు, సింగరేణి కార్మికులు ఆశించారు. కానీ తెలంగాణ ప్రజానీకాన్ని, సింగరేణి కార్మికులను బిజేపి నాయకత్వం మోసం చేసింది. ఈ చట్టం ద్వారా సింగరేణికి రానున్న కాలంలో బొగ్గు బ్లాకులు వచ్చే అవకాశం లేదు. సింగరేణి పరిరక్షణ కోసం తెలంగాణ ప్రజానీకం సిద్ధం కావాలని, ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ(ఎం) కోరుతున్నది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో తక్షణమే తీర్మానం చేయాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేస్తున్నది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
01 ఆగష్టు 2024
తెలంగాణ

### ఏ రంగంలోనైనా కష్టపడి పని చేస్తే

# మంచి ఫలితం దక్కుతుంది

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్లగొండ బ్యూరో,జూలై 31,(జనం సాక్షి)**
ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం దక్కుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆవరణలో నిర్మాణంలో ఉన్న నైపుణ్యాల అభివృద్ధి కేంద్రం,అడ్వాన్సు టెక్నాలజీ కేంద్రాల( ఏటీసీ) పనులను తనిఖీ చేశారు.ప్రభుత్వ బాలుర,బాలికల పారిశ్రామిక శిక్షణ సంస్థలను సందర్శించడమే కాకుండా వివిధ వృత్తులలో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల తరగతి గదులకు వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు.అంతేగాక నూతనంగా ఐటిఐ లలో చేరిన అభ్యర్థులతో సైతం జిల్లా కలెక్టర్ మాట్లాడారు.కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రాం అసిస్టెంట్, ఎలక్ట్రీషన్ వర్క్ షాప్ తదితర తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.ఎక్కడినుండి వచ్చారని? ఏం చదివారని? ఏ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్నారని? ఐటిఐ లో చేరడం వల్ల ఉపాధి కలుగుతుందని ఎలా తెలిసిందని? విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ లోపు నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను పూర్తి చేసి అప్పగించాల్సిందిగా ఆయన కోరారు.వీటిని త్వరగా పూర్తి చేసేందుకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల వల్ల స్వయం ఉపాధి పెరుగుతుందని, విద్యార్థుల్లో నూతన సాంకేతికత ఆధారంగా ఉపాధి కల్పించేందుకు మంచి అవకాశం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి ఎట్టి పరిస్థితులలో వీటిని పూర్తి చేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, మేనేజర్ నాగరాజు, ప్రిన్సిపల్ నరసింహ తదితరులు ఉన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

### అక్రమ గంజాయిని విక్రయిస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్ : కే శివ రాం రెడ్డి, డీస్పీ

### వీరి వద్ద నుండి సుమారు రూ.40 వేల రూపాయల విలువ గల గంజాయి,నాలుగు సెల్ ఫోన్ లుమరియు ఒక బైక్ స్వాధీనం



**నల్గొండ, జులై 31(జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం,ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు,తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో బాగంగా నల్లగొండ జిల్లాలో ఎస్పి శరత్ చంద్ర పవార్, నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కొరకు మిషన్ పరివర్తన్ ను తీసుకు రావడం జరిగినది, ఇందులో బాగంగా యస్. పి ఆదేశాల మేరకు , డీస్పీ నల్గొండ పర్యవేక్షణలో 31.07.2024 రోజు న ఉదయం 08: 00 గం. లకు , నల్గొండ నుండి కనగల్ వెళ్ళే దారిలో, వేద ఫంక్షన్ హాల్, దర్వేశిపురం గ్రామం వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముచున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు, కనగల్ యస్.ఐ బి. రామక్రిష్ణ మరియు వారి సిబ్బంది తో యుక్తముగా వేద పంక్షన్ హాల్ వద్దకు వెళ్ళగా అక్కడ (4) మంది వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ తో పంక్షన్ హాల్ వద్ద గంజాయి పాకెట్ తో కూర్చొని ఉండగా,యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి, విచారణ చేయగా! వారు తమ పేర్లు పెద్దగోని అరవింద్, తండ్రి దశరథ, గ్రామం: బృందావనం కాలనీ, నల్లగొండ టౌన్, సీత వంశీ, తండ్రి: వెంకటయ్య, గ్రామం: చేపూర్ గ్రామం, గుర్రంపోడు మండలం,కొమ్ము అనిల్, తండ్రి: లింగయ్య, R/o చేపూర్ గ్రామం, గుర్రంపోడు మండలం, మరియు 4) ఛిన్నపాక అరుణ్ కుమార్ తండ్రి కోటయ్య, R/oగడ్డం వారి యడవెల్లి, మండలంఅని తెలిపి, ఇందులో పెద్దగోని అరవింద్మరియు సీత వంశీ లు అనే వారు విశాఖ పట్నం నుండి గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర ప్యాకెట్ లో 1 ½%ఎన్ట్ర% గంజాయి మొత్తం రూ.20,000/- గంజాయిని కొనుగోలు చేసి, అట్టి గంజాయిని వేద పంకన్ హాల్ వద్దకు తీసుకవచ్చివారి స్నేహితులు అయిన పై వ్యక్తులతో పాటు ఉండగాపోలీస్ వారు పట్టు బడి చేసి, వారి వద్ద నుండి అందాజ 1 ½ కేజీ గంజాయిని, (4) సెల్ఫోన్లు, మరియు గంజాయి తీసుక పోవటానికి ఉపయోగించిన స్ప్లెండర్ ప్లస్ బైక్ AP 28 BM 8929లను స్వాదిన పరుచుకున్నారు.పై వ్యక్తులు ఒక సంవత్సర కాలం నుండి ఇట్టి గంజాయి వ్యాపారం చేస్తున్నామని, ఇట్టి గంజాయిని విశాక పట్నం లోని గుర్తు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి, కనగల్ మరియు చుట్టు ప్రక్కల గ్రామాలలో అవసరమైన వ్యక్తులకు, లేబర్లకు, యువకులకు విద్యార్దులకు చిన్న చిన్న పోట్లాలుగా 50 gr మరియు 100 gr గా చేసి 200 రూ. మరియు 500 రూ. లకు గాను అమ్ముతున్నారు ఇందులో బాగముగా 20 మంది భాదితులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేయనయినది. మిషన్ పరివర్తన లో బాగంగా,నల్గొండ ,జిల్లా సమాచార నిమిత్తము, జిల్లా పోలీసు కార్యాలయము నంధు,గంజాయి పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగినధి, ధీని లో బాగంగా ఫోన్ నం. 8712670266 ను అంధుబాటులోకి తేవడం జరిగినది, జిల్లా ప్రజలు ఎవరైనా ఇట్టి నెంబర్ కు ఫోన్ చేసి గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వవచ్చును, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. ఇట్టి గంజాయికేసును ఛేదించిన నల్లగొండ డియస్పి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో బాగంగా,చండూర్ సి.ఐ ఎ. వెంకటయ్య ఆధ్వర్యంలో,కనగల్ యస్.ఐ.,బి. రామక్రిష్ణ, వారి సిబ్బంది రమేశ్, సురేష్, రైటర్ రమేష్, వెంకన్న, వీరయ్య, సర్ఫరాజ్ ఖాన్, వెంకట్ రెడ్డి, జానయ్య లను జిల్లా యస్.పి అభినందించారు.

# తొలిమెట్టులోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### గిరి నగర్ పీహెచ్సీ ఆకస్మిక పరిశీలన

### హనుమాన్ నగర్ గవర్నమెంట్ హైస్కూల్ సందర్శన

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జీవితానికి తొలిమెట్టు పదవ తరగతి నుండి మొదలవుతుందని, జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గిరినగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, హనుమాన్ నగర్ లో గల గవర్నమెంట్ హైస్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా గిరి నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఓపి రిజిస్టర్ ని పరిశీలించారు. వచ్చిన ప్రతి పేషెంట్ కి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ శాంపిల్స్ అన్నింటిని టీ హబ్ కు రెగ్యులర్ గా పంపుతున్నారా, రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు.డెంగ్యూ, మలేరియా కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇమినైజేషన్ చేస్తున్న తీరును ఏఎన్ఎం సువర్ణను అడిగారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి, మందులు అందజేయాలని తెలిపారు. అక్కడ నుండి హనుమాన్ నగర్లో గల గవర్నమెంట్ హైస్కూల్ ను సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులకు నాలెడ్జ్, నైపుణ్యం, పర్సనాలిటీపై వివరించారు.ఆటలు, స్నేహితులు ఉండాలి కానీ దేనికి ఇచ్చే సమయం దానికి ఇచ్చి చదువుపై శ్రద్ధ వహించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట హెచ్ఎం వై. యతిపతి రావు, టీచర్ ఎండి. గౌస్ ,మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### రాష్ట్ర గవర్నర్ కు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య మంత్రి, శాసనమండలి చైర్మన్

**నల్గొండ,జులై 31(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా రాజ్ భవన్ లో బాధ్యతలు స్వీకరించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మంత్రులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి జూలై 31(జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వి నియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి. పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి జూలై 31(జనంసాక్షి):**
రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇర్రిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



### సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
హుజూర్ నగర్ పీఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న హమీద్ హుస్సేన్ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ హమీద్ హుస్సేన్ ను కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సన్మానించారు. ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం, అభినందనీయమని హుస్సేన్ సేవలను కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషాలతో గడపాలని, ప్రజా సేవలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,సభ్యులు అంజన్ రెడ్డి, కృష్ణ, దాసు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంట పొలాలు, అభివృద్ధి సందర్శన

**కల్లూరు జూలై 31(జనంసాక్షి)**



కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామ పంచాయతీలో కంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షనాధికారులు గ్రామ సంఘంలో సమావేశాల నిర్వహణ జరుగుతున్న విధానం, గ్రామంలో పామాయిల్ తోటలు పంట పొలాల పరిశీలన, గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమా లకు ప్రభుత్వం ఇస్తున్న బ్యాంకు లింకేజీ శ్రీనిధి , మహిళల అభివృద్ధి కోసం చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలను ,మహిళల సమావేశంలో గ్రామ సంఘం రికార్డును పరిశీలించారు .పోస్ట్ ఆఫీస్ వెటర్నరీ హాస్పటల్ సందర్శించారు. ముఖ్యంగా ప్రజల ముఖ్య వనరులు చెరువులు పామాయిల్ తోటలు వరి పంట నాట్లను పరిశీలించారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం ప్రతినిధి జూలై 31(జనంసాక్షి):**
పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. విధినిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టి తీసుకవచ్చిన నేపధ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు.24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్ తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైనా మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగాఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హెూంగార్డు కార్యాలయం, క్లూస్ టీమ్ కార్యాలయం సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పల నాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగులుమీరా తదితరులుపాల్గొన్నారు.

# మార్కెట్లపై 'సెబీ' బాంబు




**న్యూఢిల్లీ, జూలై 31 (జనంసాక్షి) :** కరోనా తర్వాత భారత స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేవారితో పాటు ట్రేడర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. వాస్తవానికి దీనిపై అటు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇటు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ సైతం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా ఇంట్రాడే ట్రేడింగ్, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ నిర్వహించే రిటైల్ ఇన్వెస్టర్లు భారీ నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు సెబీ నివేదించింది.

ఈ క్రమంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వీటిపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది. సెబీ ప్రతిపాదించిన ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ చర్యలు అమలైతే స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలను తీవ్రంగా దెబ్బతీసే అవకాశం ఉందని తెలుస్తోంది. సెబీ నిర్ణయాలతో రానున్న కాలంలో మార్కెట్ వాల్యూమ్‌లు 30-40 శాతం పడిపోయే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ అంచనా వేస్తోంది. అలాగే ఇన్వెస్టర్ హెడ్‌కౌంట్‌లో తగ్గుదల పరంగా పెద్ద హిట్ అన్నారు. ఇది డిస్కౌంట్ బ్రోకర్లు ఎక్కువ ప్రమాదంలో పడతారని తెలిపింది.

డెరివేటివ్‌లలో రిటైల్ స్పెక్యులేషన్‌ను అరికట్టడానికి సెబీ ప్రతి ఎక్స్ఛేంజ్‌కు ఒకే బెంచ్‌మార్క్ ఇండెక్స్‌ను మాత్రమే ఉంచాలని ప్రతిపాదించింది. ఇదే అమలులోకి వస్తే మొత్తం వాల్యూమ్‌లలో 98 శాతంగా ఉన్న ఇండెక్స్ ఆప్షన్ కాంట్రాక్స్ భారీగా తగ్గే అవకాశం ఉంది. అలాగే కాంట్రాక్ట్ పరిమాణాన్ని 2-3 రెట్టుల పెంచటం మార్కెట్లోకి వస్తున్న అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లను అడ్డుకుంటుందని బ్రోకరేజ్ పేర్కొంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఎన్ఎస్ఈ ఆప్షన్స్ ట్రేడింగ్ నుంచి 60 శాతం ఆదాయాన్ని పొందుతుండగా, బీఎస్ఈలో 40 శాతం ఆదాయాన్ని పొందుతున్నాయి. ఇవి భారీగా క్షీణించటం ఆర్థికంగా ఎక్స్ఛేంజీలకు నష్టం కలిగించనుంది.

**రూ.60 వేల కోట్లను నష్టపోయారు : సెబీ చీఫ్**

భారత స్టాక్ మార్కెట్‌లోని పెట్టుబడిదారులు ఏడాదిగా డెరివేటివ్ ట్రేడ్‌లలో సుమారు రూ.60,000 కోట్లను నష్టపోయారని ఎన్ఎస్ఈ నిర్వహించిన ఓ కార్యక్రమంలో సెబీ చీఫ్ మాధబి పూరి బుచ్ వెల్లడించారు. చిన్న ఇన్వెస్టర్లు తమ గృహాల పొదుపు నుంచి ఫ్యూచర్స్, ఆప్షన్స్ వల్ల ఏడాదికి రూ.50-60 వేల కోట్లు పోగొట్టుకోవటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబ్బును రాబోయే ఐపీవోలు, మ్యూచువల్ ఫండ్‌లు లేదా ఆర్థిక వ్యవస్థలో వినియోగించుకోవచ్చున్నారు.

## విపణి

### ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పదవీ విరమణ



**హైదరాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ శ్రీ ఎల్‌కే శ్యాంసుందర్ కార్పొరేషన్ సేవల నుండి పదవీ విరమణ చేశారు. ఎల్ఐసీలో తన 36 సంవత్సరాల కెరీర్‌లో, అతను దేశవ్యాప్తంగా వివిధ పదవులను నిర్వహించారు. బహ్రెయిన్‌లో ఎల్ఐసీ ఇంటర్నేషనల్ జనరల్ మేనేజర్‌గా కూడా ఉన్నాడు. పునీత్ కుమార్ 15.04.2024న కొత్త బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిని చేపట్టడానికి ముందు, పునీత్ కుమార్ ముంబైలోని సెంట్రల్ ఆఫీస్‌లో చీఫ్‌గా పనిచేశారు. అతను థానే మరియు డెహ్రాడూన్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. వివిధ రంగాలలో అపారమైన అనుభవం కలిగి ఉన్నాడు. పదవీ విరమణ చేస్తున్న జోనల్ మేనేజర్ ఎల్‌కే శ్యాంసుందర్‌ను జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అభినందించారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 462 | ₹ 55 |
| వరంగల్ | ₹ 462 | ₹55 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

| | | |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 69,820 (24 క్యారెట్లు) | ₹ 64,000 (22 క్యారెట్లు) |
| చెన్నై | ₹64,200 (22 క్యారెట్లు) | ₹ 70,040 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹91,000

# ఇంటెల్‌లో లేఆఫ్స్




- హైదరాబాద్, బెంగళూరులో ఉద్యోగుల తొలగింపు?
- ఏఐ అప్లికేషన్లలో ఉపయోగించే చిప్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌తో కష్టాలు

**హైదరాబాద్, జూలై 31 (జనంసాక్షి) :** గత కొన్ని నెలలుగా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అయితే ఈ జాబితాలో చిన్న కంపెనీలతోపాటు అగ్ర సంస్థలు కూడా ఉండటం విశేషం. ఇదివరకు మైక్రోసాఫ్ట్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు లేఆఫ్స్ ప్రకటించగా, తాజాగా అమెరికన్ చిప్ తయారీ అగ్ర సంస్థ ఇంటెల్ కూడా ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలుస్తోంది. క్షీణిస్తున్న మార్కెట్ వాటా నుంచి కొలుకునే చర్యల్లో భాగంగానే వేలాది మంది ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. అయితే ఈ నివేదికపై ఇంటెల్ స్పందించడానికి నిరాకరించింది.

ఇంటెల్ సీఈఓ పాట్ గెల్సింగర్ తమ సంస్థ పోటీతత్వాన్ని తిరిగి పొందడం, తయారీ ఖర్చులను పునరుద్ధరించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో అధునాతన చిప్ టెక్నాలజీలో పెట్టుబడి పెట్టడం, కొత్త మార్కెట్‌లలోకి విస్తరించడంపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. అక్టోబరు 2022లో రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం 2023లో వార్షిక వ్యయాలను 3 బిలియన్ డాలర్లకు తగ్గించే లక్ష్యంతో ప్రణాళికను ప్రకటించింది.

ఆ క్రమంలో చిప్‌మేకర్ సంస్థ ఒక సంవత్సరం క్రితం 2023 చివరి నాటికి 131,900 ఉద్యోగుల నుంచి 124,800కి తగ్గించింది. ఈ ప్లాన్ 2025 నాటికి 8 నుంచి 10 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని కంపెనీ గత ఏడాది ఫిబ్రవరిలో తెలిపింది. డేటా ప్రకారం రెండో త్రైమాసిక ఆదాయం ఒక సంవత్సరం క్రితం మాదిరిగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మళ్లీ ఉద్యోగాల కోత తప్పదని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌తోపాటు అనేక చోట్ల ఇంటెల్ ఉద్యోగాలను తగ్గించే అవకాశం ఉందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఇంటెల్ బెంగుళూరు, హైదరాబాద్‌లలో అత్యాధునిక సౌకర్యాలతో అమెరికా వెలుపల అతిపెద్ద డిజైన్, ఇంజనీరింగ్ కేంద్రాలను నిర్వహిస్తోంది. ఈ కేంద్రాలలో 13,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరు ప్రపంచవ్యాప్తంగా ఇంటెల్ ఉత్పత్తులకు సహకరిస్తున్నారు. అయితే వీరిలో ఎంత మందిని తొలగించే అవకాశం ఉందనేది మాత్రం తెలియలేదు. ఇక ఉద్యోగుల తొలగింపు చేస్తారనే విషయం తెలిసిన టెక్ వర్గాలు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు తమ జాబ్ ఉడుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

ఇంటెల్ ఆర్థికంగా కోలుకోవడం, తగ్గిపోతున్న మార్కెట్ వాటాను పరిష్కరించే ప్రయత్నాల్లో భాగంగా వేలాది ఉద్యోగాలను తగ్గించడానికి సిద్ధంగా ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక తెలిపింది. అయినప్పటికీ కంపెనీ షేర్లు 1 శాతం పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటికే 40 శాతం షేర్లు పడిపోయిన ఇంటెల్‌కి ఇది చిన్న ఉపశమనమని చెప్పవచ్చు. నివేదిక ప్రకారం ఇంటెల్ ఇంకా అధికారికంగా తొలగింపులను ప్రకటించలేదు. అయితే ఈ వారంలోనే ప్రకటన రావచ్చని అంటున్నారు. ఏఐ అప్లికేషన్‌లలో ఉపయోగించే చిప్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌తో ఇంటెల్ సంస్థ కష్టాలను ఎదుర్కొంటోంది.

### సెన్సెక్స్ 286 పాయింట్ల పెరుగుదల




**ముంబయి, జూలై 31 (జనంసాక్షి) :** కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 286 పాయింట్లు పెరిగి 81,741కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 94 పాయింట్లు రాణించి 24,951 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 81,828 గరిష్ట స్థాయిని తాకింది. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ మార్కెట్లకు ప్రధాన మద్దతును అందించాయి. సెన్సెక్స్ 30 సూచీలో జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. రిలయన్స్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## జాతీయం అంతర్జాతీయం

# పక్కా స్కెచ్‌తో హమాస్ చీఫ్ హత్య



**హమాస్, జూలై 31 (జనంసాక్షి) :** హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఇరాన్‌లోని టెహ్రాన్‌లో హనీయా ఉంటున్న నివాసంపై దాడి చేసి హత్య చేసినట్లు తెలిసింది. ఈ హత్యకు బాధ్యులెవరో ఇంకా తేలలేదు. హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియే (61) హత్యకు గురయ్యాడు. టెహ్రాన్‌లోని హనీయా ఇంటిపై జరిగిన దాడిలో హతమైనట్లు ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్ బృందం వెల్లడించింది. తుపాకీ కాల్పుల్లో హనియే హతమైనట్లు సమాచారం. హనియే బాడీ గార్డ్ కూడా హత్యకు గురయ్యాడు. ఇస్మాయిల్ హనియే 2017 నుంచి హమాస్‌కు నాయకుడిగా ఉన్నాడు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెసాష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా హనియే టెహ్రాన్ చేరుకున్నాడు. హనియే మృతికి ఇస్లామిక్ వర్గం సంతాపం తెలిపింది. అయితే హనియే హత్యకు బాధ్యులెవరనేది ఇంకా తేలలేదు. ఇజ్రాయెల్ హత్య చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని ఇజ్రాయిల్ అధికారికంగా ప్రకటించలేదు. హమాస్ నాయకులను హతమారుస్తామని గతంలోనే ఇజ్రాయిల్ శపథం చేసిన సంగతి తెలిసిందే. పక్కా స్కెచ్‌తో హనియేను హత్య చేసినట్లు తెలుస్తోంది. హనియే మరణం కుట్రపూరిత చర్య అంటూ హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బదులు తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ నాయకుడు మరణించాడని హమాస్ ఆరోపిస్తోంది. ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియే మరణం గురించి అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ సమాచారం తెలుసుకుంది. ఈ విషయంపై ఇజ్రాయిల్ మాత్రం అధికారిక ప్రకటన చేయలేదు. 1963లో గాజా సిటీకి సమీపంలోని ఓ శరణార్థి శిబిరంలో హనియా జన్మించగా.. తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు కుడి భుజంగా ఉంటూ.. రాజకీయపరమైన సలహాలు ఇచ్చేవాడు. హమాస్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక ర్యాంక్‌ల్లో పనిచేశాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హత్యకు గురైన తరువాత హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా గాజా పట్టీని పరిపాలించాడు.

## చిక్కుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు..

- గాఢంగా ముద్దులు పెడుతూ రెచ్చిపోయిన మహిళ క్రీడల మంత్రి..



**పారిస్, జూలై 31 (జనంసాక్షి) :** పారిస్ ఒలింపిక్స్ లో ఫ్రాన్స్ అధ్యక్షుడికి ఊహించని పరిణామం ఎదురైంది. ఒక్కసారిగా మహిళా క్రీడల మంది హత్తుకుని ముద్దులు పెట్టేసింది. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. విశ్వక్రీడలు పారిస్ వేదికగా అట్టహసంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పారిస్ లోని.. సీన్ నదిలో ఒలింపిక్స్ ప్రారంభవేడుకల ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ఫ్రాన్స్ అధ్యక్షుడే మేక్రాన్, క్రీడల మంత్రి ఎమిలీ కాస్టెరా కూడా హజరయ్యారు. ఏమైందో కానీ.. మహిళ మంత్రి ఒక్కసారిగా మేక్రాన్ ను గట్టిగా హత్తుకున్నారు. అంతటితో ఆగకుండా.. ఆయనను గాఢంగా ముద్దు పేట్టేశారు. దీంతో అక్కడున్న వారంతా షాక్ తో చూస్తు ఉండిపోయారు. ఈ పరిణామంతో మెక్రాన్ కాస్తంతా అసౌకర్యానికి గురైనట్లు తెలుస్తోంది. ఎమిలీ కాస్టెరా మాత్రం చాలా క్యాజువల్ గా ఉన్నారు. ప్రస్తుతం ఈ ముద్దులకు చెందిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ దృశ్యాన్ని ఫ్రెంచ్ మ్యాగజైన్ మాడమ్ ఫిగారో తన కెమెరాలో బంధించినట్లు తెలుస్తోంది. ఈ ఫొటోను తమ పత్రికలో కథనంగా ప్రచురించింది. 'ఈ ముద్దు చాలా హాట్ గురు.. అంటూ రాసుకొచ్చింది. దీంతో ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫోటోపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రపంచ క్రీడా వేదికల వద్ద ఇలాంటి పనులు ఏంటని తిట్టిపోస్తున్నారు. మరికొందరు మాత్రం.. ఒక.. ఉన్నత హోదాలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఇలాంటి కార్యక్రమంలో ఇలానేనా ప్రవర్తించేది..?' అంటూ చివాట్లు పెడుతున్నారు. . ఈ ముద్దుల ఘటన మాత్రం ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో తెగ వైరల్ గా మారింది. ఇదిలా ఉండగా.. ఒలింపిక్స్ ముందు క్రీడల మంత్రి ఎమిలీ సెన్ నదిలో స్విమ్ చేశారంట. నది చాలా క్లీన్ గా ఉందని అందరికి తెలిసేలా తాను స్విమ్ చేసిందని కూడా ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైన ఈ ముద్దుల వల్ల మాత్రం ఫ్రాన్స్ అధ్యక్షుడికి కొత్త తలనొప్పి తెచ్చిపెట్టిందని కూడా కొందరు వాదిస్తున్నారు.

### ఢిల్లీలో భారీ వర్షాలు..
### సబ్జీ మండి ప్రాంతంలో కుప్పకూలిన భవనం..!!

**న్యూఢిల్లీ, జూలై 31 (జనంసాక్షి) :** ఢిల్లీలో గత కొన్ని గంటలుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం కూడా భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వర్షానికి పలు ప్రాంతాలు జలమయ్యమయ్యాయి. సబ్జీ మండి ప్రాంతంలో ఓ భవనం కుప్పకూలింది. భవనం కింద చాలా మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ ఘటనాస్థలానికి చేరుకుంది. ఈ ఘటన కు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానం

- ఎపికి క్యూ కడుతున్న పారిశ్రామిక వేత్తలు
- అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష
- వివరాలు వెల్లడించిన మంత్రి భరత్



**అమరావతి, జూలై31 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ఉత్తమ పారిశ్రామక విధానాన్ని తీసుకురానున్నామని ఏపీ పరిశ్రమశాఖ మంత్రి టిజి భరత్ వెల్లడించారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014-19 వరకు చంద్రబాబు హయాంలో ఏపీలో పారిశ్రామిక విధానాన్నికి ఆకర్షితులైన అనేక మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చారని వివరించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేండ్లలో పరిశ్రమల ఏర్పాట్లకు ఫ్రెండ్లీ వాతావరణం కల్పించలేకపోయారని ఆరోపించారు. గతంలో పెట్టుబడులకు పారిశ్రామక వేత్తలు భయపడే పరిస్థితి ఉండేదని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ , క్లస్టర్ పాలసీని 45 రోజుల్లో తీసుకురానున్నామని తెలిపారు. ఏపీలో సహజ సిద్ధమైన వనరులున్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్తామని వివరించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపుపై చర్చ జరిగిందన్నారు. ప్రస్తుతం ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డ్రగ్ పార్క్, కడప జిల్ల కొప్పర్తిలో క్లస్టర్లున్నాయని తెలిపారు. కొత్తగా కుప్పం, లేపాక్షి, శ్రీకాకుళం జిల్లా మొల్లపేట, ప్రకాశం జిల్లా దోనకొండలో పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారని వెల్లడించారు. సుమారు 75 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల బీపీసీఎల్ ఇండస్ట్రీ ఏపీకి రాబోతుందని వివరించారు. అంతకుముందు పరిశ్రమల శాఖపై సీఎం చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. గత 5 ఏళ్ల కాలంలో పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒప్పందం చేసుకున్న పారిశ్రామిక వేత్తలు వైసీపీ ప్రభుత్వంలో వెనక్కి వెళ్లారని అధికారులు తెలిపారు. ప్రభుత్వం సహకరించకపోవడం, వివిధ కారణాలతో వేధింపులకు పాల్పడడంతో భూ కేటాయింపులు జరిగిన తరువాత కూడా పలు కంపెనీలు వెళ్లిపోయాయన్నారు. ఇండస్ట్రీ కోసం కేటాయించిన భూముల కబ్జాలతో పాటు..అధికార దుర్వినియోగం జరిగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రం నుంచి విడిచిపోయిన కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తల్లో తిరిగి నమ్మకాన్ని కల్పించేందుకు స్వయంగా తాను మాట్లాడుతానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆయా జిల్లాల్లో ఉన్న భూముల లభ్యత.. ఏఏ ప్రాంతాలు ఇండస్ట్రియల్ క్లస్టర్స్‌కు అనుకూలం అనే అంశాలపై చర్చ జరిగింది. మంత్రులు టిడి భరత్, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

### పూజా ఖేద్కర్‌పై శాశ్వత నిషేధం

**సంచలన నిర్ణయం తీసుకున్న యూపీఎస్సీ..**

**న్యూఢిల్లీ, జూలై 31 (జనంసాక్షి) :** వివాదాస్పద ట్రైనీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ కు యూపీఎస్సీ బిగ్ షాక్ ఇచ్చింది. ఇక మీదట భవిష్యత్తులో యూపీఎస్సీ ఎగ్జామ్ లలో పాల్గొనకుండా డిబార్ చేసింది. పూజా ఖేద్కర్ ఘటన ప్రస్తుతం దేశంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్ర క్యాడర్ కు చెందిన ఈ అధికారిణి పూణెలో ట్రైనింగ్ లో ఉండగా.. తనకు అదనపు సౌకర్యాలు కావాలని అక్కడి కలెక్టర్ తో గొడవ పెట్టుకుంది. అంతేకాకుండా.. కలెక్టర్ లేనప్పుడు ఆయన గదిలోని ఫర్నీచర్ ను తన రూమ్ లోకి షిఫ్ట్ చేసుకుంది. దీంతో ఈ వివాదం కాస్త వెలుగులోకి వచ్చింది. స్థానిక కలెక్టర్ మహరాష్ట్ర సర్కార్ కు ఫిర్యాదుచేశారు. దీంతో పూజా పై విచారణ ప్రారంభమైంది. అంతేకాకుండా.. ఆమె సివిల్స్ ఎక్జామ్ లలో అన్ని ఫేక్ సర్టిఫికేట్ లు సబ్మిట్ చేసినట్లు బైటపడింది. ట్రైనీ ఐఏఎస్ గా ఉన్నప్పుడు, ఒక దొంగతనం కేసులో డీఎస్పీకి ఒత్తిడి తీసుకొచ్చిందంట. పూణేలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టగా.. ఇటీవల అధికారులు దాన్ని కూలగొట్టారు. పూజా ఖేద్కర్ తండ్రి గతంలో ఐఏఎస్ అధికారిగా పనిచేశారు. ఆయన కూడా అధికారిగా ఉన్నప్పుడు పలు అక్రమాలు చేసిన ఘటనలు బైటపడ్డాయి. పూజా ఖేద్కర్ తల్లి ఏకంగా గన్ పట్టుకుని భూమి విషయంలో అమాయకులను బెదిరింపులకు గురిచేంది. ఓబీసీ, దివ్యాంగులకు చెందిన అనేక నకిలీ సర్టిఫికేట్ లను పూజా ఖేద్కర్ యూపీఎస్సీకి సమర్పించింది. అవన్నీ నకిలీవని తెలింది.



## అనధికారిక వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి కలెక్టర్‌కు పిర్యాదు

**మంథని(జనంసాక్షి):** మంథని మున్సిపల్ పరిధిలో అనధికారికంగా నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంథనిలో దాదాపు ఎనిమిది కి పైగా వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. అదే విధంగా కనీస నియమ నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న నీటిని, కెమికల్ తో కూడిన నీటిని సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తున్నారు. వర్ష కాలం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. జిల్లాలో ఎక్కడ లేని విధంగా అధిక ధరలకు నీటిని విక్రయిస్తున్నారు. ఇట్టి అనధికారిక వాటర్ ప్లాంట్ల పై తగు చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు గొర్రెంకాల సురేష్, బావు రవి లు ఉన్నారు.

## అనుమానితులకు గంజాయి పరీక్ష



**రుద్రంగి(జనంసాక్షి):** రుద్రంగి గ్రామపంచాయతీ ఆవరణలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గంజాయి సేవించారనే అనుమానంతో కొందరు యువకులను టెస్ట్ లు చేశారు. గంజాయి రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా ఇటీవల ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహా గంజాయి టెస్ట్ మిషన్లను అందుబాటులో ఉంచారు. గంజాయి సేవించిన వ్యక్తులను టెస్ట్ కిట్ల ద్వారా గుర్తించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని సూచించారు. గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇందూరి రవి, ఓదెలు, తదితరులు ఉన్నారు.

## గీతా కార్మికుడికి పరామర్శ



**జమ్మికుంట, జులై 31 (జనంసాక్షి)**
ఇల్లందకుంట మండలం లోని సీరిసేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాగపురి సంతోష్ గౌడ్ (30) ఇటీవల తాటి చెట్టు ఎక్కి ప్రమాదానికి గురవగా బుధవారం సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామిగౌడ్, నాయకులు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ సంతోష్‌గౌడ్ కుటుంబాన్ని.కాటమయ్య రక్షణ కావచాలు అందించాలని, గత2 సంవత్సరాలుగా ప్రమాదంలో చనిపో యిన గీతా కార్మికులకు ఎక్సగ్రేషియా అందక ఎదురు చూస్తున్నారని వారికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి ముంజాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈఓ ఎం.గంగాధర్

**రాయికల్ (జనంసాక్షి):**
పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంఈఓ ఎం. గంగాధర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాఘవులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య, ఉపాధ్యాయులు రాజారెడ్డి, శ్రీనివాస్,రమేష్, గంగరాజు ఆపరేటర్ రఘుపతి పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి
- ఐబీ అతిథి గృహం ఆధునీకరణ పనులు నెల రోజులలో పూర్తి చేయాలి
- పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని(జనంసాక్షి):** జిల్లా మంథని మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను, మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు. మండలంలోని ఇసుక రీచ్ ల వద్ద కట్టిన ట్రెంచ్ లను కలెక్టర్ పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి**

వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవి సోమనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వెంకటాపూర్ గ్రామంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అడవి సోమనపల్లి పాఠశాలలో కాంపౌండ్ వాల్ గెట్ ఏర్పాటు చేయాలని, కోతుల సమస్య నివారణ కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆరెంజ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో కూలిపోయే స్థితిలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఎంపీడీవో పూర్ణచందర్ రావు ,పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె నవీన్, అసిస్టెంట్ ఇంజనీర్ అనుదీప్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌ఇళ్ల ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి

**త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలి:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ బ్యూరో జులై 31 (జనంసాక్షి):** జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో జిల్లాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయి, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు, ఎన్ని పెండింగ్లో ఉన్నాయి, వాటి గల కారణాలు ఏంటి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... గతంలో జిల్లాకు 6,744 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4,913 ఇండ్లకు అగ్రిమెంటు జరిగిందని,ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని,చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న , చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, హౌసింగ్ ఎస్. ఈ. శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు శ్రీ రామ రక్ష

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**పెద్దపల్లి జూలై 31(జనంసాక్షి)**



శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యత పై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 07 వంకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రతి రోజు చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఈ సంద ర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 1న ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరయ్యే విధంగా ముందస్తు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు పాల్గోనాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి (జనంసాక్షి)**
మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ముత్తారం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఅనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు.ముత్తారం తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

**పెద్దపల్లి జూలై 31(జనంసాక్షి)**
పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దాసరి శివాజీ ఏడాది క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందగా మృతిని కుటుంభానికి చిన్ననాటి స్నేహితులు బాసటగా నిలిచి చేయూతనిచ్చారు. శివాజీ 10వ తరగతి చదువుకున్న నాటి తోటి విధ్యార్థులు అప్పన్నపేటకు చెందిన వారు రూ. 20వేలు, బ్రాహ్మణపల్లి వాసులు రూ. 25 వేలు జమ చేశారు. రూ. 45వేలు శివాజీ కూతురు పేరిట ఫిక్స్ డిపాజిట్ చేసి బుధవారం కుటుంబ సభ్యులకు అందించారు. చేయూత అందించిన వారిలో అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి మిత్రులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిని పలువురు అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని ఆపదలో ఉన్న వారికి తోటివారు సహాయ పడాలని సూచించారు..



## జూకంటికి జర్నలిస్టుల ఘన సత్కారం

**సిరిసిల్ల టౌన్ జులై 31 (జనంసాక్షి)**
సిరిసిల్ల కు చెందిన ప్రముఖ కవి రచయిత జూకంటి జగన్నాథంకు ప్రభుత్వం దాశరథి కృష్ణమాచార్య ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటించడం సిరిసిల్ల ప్రాంతానికి గర్వకారణం అని సీనియర్ ప్రముఖ జర్నలిస్టు కరుణాల భద్రాచలం అన్నారు. సిరిసిల్లలోని ఆయన నివాసంలో సిరిసిల్ల జిల్లా సీనియర్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. కరుణాల భద్రాచలం మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రాంతం నుండి తనదైన శైలిలో ప్రజా జీవితాన్ని కళ్లకు కట్టినట్టుగా రచనలు చేస్తూ, రచనల ద్వారా ప్రపంచానికి బహిర్గతం చేస్తూ స్థానిక సమస్యలతో పాటు అంతర్జాతీయ సమస్యలను కూడా తన కలం ద్వారా ప్రపంచానికి వినిపిస్తూ ప్రశ్నించేలా చేస్తున్నారని కొనియాడారు.మట్టి మనిషి, మన ప్రాంతపు మనిషికి అవార్డు రావడం అభినందనీయమని, ఆయనను సత్కరించుకునే అవకాశం రావడం గొప్ప అదృష్టంగా భావిస్తూ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు ఊరడి మల్లికార్జున్, కాయితి బాలు, అల్లె రమేష్ ఉన్నారు.



## చాలామంది రైతులకు రుణమాఫీ అందని ద్రాక్షే..

**ముస్తాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడం జరుగుతుందన్నారు మండల బిజెపి అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ , బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బుధవారం మండల అధ్యక్షులు అంజన గౌడ్ మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడం జరుగుతుంది, చెప్పింది ఒకటి చేసేది మరొకటా ఒకే పరి మాపి చేయాలి ప్రభుత్వం చెప్పిన మాటలు, అధికారులు పెడచెవి పెడు తున్నారు, రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని వ్యవసాయ కార్యాలయం చుట్టూ బ్యాంకుల చుట్టూ తిపించుకుం టున్నారు ఆధార్‌కార్డు,రేషన్ కార్డు, పాసుబుక్కు లింకులేదని దానిలో దానిలోని భూమి చూపిస్తలేదని ఇలా సర్వాలక్ష సాకులతో ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం , ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సౌల క్రాంతి, ఏళ్ల గిరిధర్ రెడ్డి, బాల్ రెడ్డి, బిజెపి కార్యకర్త పాల్గొన్నారు

# జల్సాలకు బానిసలై దొంగలుగా మారి..

- అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు
- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**సుల్తానాబాద్(జనంసాక్షి):** జలసాలకు బానిసలై అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఆలోచనతో పందెం కోళ్ల దొంగలుగా మారి అడ్డంగా దొరికిపోయారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పందెం కోళ్ల దొంగతనాలు చేస్తూ జైలు జీవితం గడపడం తిరిగి వచ్చి మళ్లీ పందెం కోళ్ల దొంగతనాలు చేయడమే వృత్తిగా ఎంచుకున్న నిందితుల వివరాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, వివరించారు. బుధవారం సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూలై 26 తేదీన సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన చీటీ సతీష్ రావు, కు చెందిన 22 నాటు కోళ్లను దొంగ లించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం సిపి శ్రీనివాసులు, పెద్దపల్లి డిసిపి చేతన, ఆదేశాల మేంకు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ కుమార్, బృందం చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు, నిందితులు మే చర్ల ఏసుబాబు (38) సం బీసీ కాలనీ పరిటాల కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా. గ్యార విష్ణు (26) సం గోకరాజు పల్లి కాలనీ వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. మేచర్ల కిషోర్ (38) సం బీసీ కాలనీ జిమ్మవరం వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. ముగ్గురిపై గతంలో 7 కోళ్ల దొంగతనం కేసులు నమోదయ్యాయని దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకున్న వీరు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో పగలు రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతూ విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం వృత్తిగా ఎంచుకున్నారని వివరించారు. దొంగ లించిన కోళ్లను దొంగలకు చెందిన షిఫ్ట్ కార్ లో విక్రయించేందుకు నిందితులు వెళుతుండగా నూతన టెక్నాలజీని వినియోగించి ఈరోజు ఉదయం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిందితుల తో పాటు 22 నాటు కోళ్లను అదుపులోకి తీసుకున్నామని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై నరేష్ కుమార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ తిరుపతి నాయక్, రమేష్, రాజకుమార్, రమేష్, లను అభినందిస్తూ రివార్డులు అందించారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష

గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ బ్యూరో, జులై 31 (జనంసాక్షి)**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమిక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలని పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సరంక్షించాలి

డీసీఓ రామాంజనేయులు



**వీణవంక(జనంసాక్షి):** చెట్ల నాటి మొక్కలు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల రైతుల సహకారంతో వీణవంక సొసైటీ అభివృద్ధి బాటలో పయనిస్తుందని డీసీఓ రామాంజనేయులు అన్నారు. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో బుధవారం వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ భాగంగా డీసీఓ రామాంజనేయులు. పిఎసిఎస్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి. అధికారులు స్థానిక నాయకులు పాల్గొని సుమారు వెయ్యి మొక్కలు నాటారు.అనంతరం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న పిఎసిఎస్ సొసైటీ భవన నిర్మాణాన్ని డీసీఓ రామాంజనేయ లు. చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి.లు పాలకవర్గంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ మండల వ్యాప్తంగా విస్తరించి రైతులు ఎన్నో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులందరు మరిన్ని సేవలు పొందడానికి సహకార సంఘ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని వ్యవసాయ రైతులు పండించిన వారి ద్రవ్యాన్ని సొసైటీల్ నిలువ చేస్తే భౌతిక సేవలు అందించడానికి సిద్దంగా ఉందని అన్నారు.సొసైటీ స్థిరాస్థుల నిల్వలు పెరగడానికి వీణవంక తోపాటు కోర్కల్ లో స్థలాలు కొని భవన నిర్మాణాలు చేస్తున్నామని పేర్కొన్నారు.వ్యవసాయ రైతుల సహకారంతో ఎరువులు డ్రోనులు తదితర వ్యవసాయ అవసరాలను తీర్చడానికి సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని.ముల్కనూర్ సం ఘంలా వీణవంక సొసైటీ ఎదగాలని ఆకాంక్షించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఖాళీ స్థలంలో చుట్టూ పరహరి గోడ చేపట్టడం పెట్రోల్ బంక్ మంజూరు చేస్తానని డీసీఓ హామీ ఇచ్చారని పిఎసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్. ఎంపీఓ ప్రభాకర్.సొసైటీ సీఈఓ ప్రకాష్ రెడ్డి.పిఎసిఎస్ డైరెక్టర్లు గెల్లు మల్లయ్య. శ్యామ్ సుందర్ రెడ్డి.మడుగూరి సమ్మిరెడ్డి.ఏపీఓ స్వామి.సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సిఐటియు నాయకులు మూషం రమేష్



**సిరిసిల్ల టౌన్ జూలై 31 (జనంసాక్షి)**
సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు నివారించి ఉపాధి కల్పించాలని సిఐటియు నాయకులు మూషం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్లాలో విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు పదవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్సిడీ సమస్యను పరిష్కరించి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదవ రోజుకు చేరాయని గత 8 నెలలుగా పని లేక నేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పదిమంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం కొనసాగించిన బతుకమ్మ చీరలు బంద్ కావడంతో ఈ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించలేకపోగా విద్యుత్ సబ్సిడీని కూడా ఎత్తివేసిందన్నారు. ఎక్కడ లేని విధంగా విద్యుత్ పై యూనిట్ కు 8 రూపాయల 50 పైసలు వేసిందన్నారు. ఇతర రాష్ట్రాల్లో యూనిట్ కు మూడు రూపాయల 30 పైసలు ఉందన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా సబ్సిడీని పూర్తిస్థాయిలో అందించి వస్త్ర పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే టెక్స్ టైల్ పార్కులోని పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. ఇక్కడి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్లలోని సంక్షోభంపై ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా వారు ప్రయత్నం చేయాలని కోరారు. భాస్కర్. రవి, రమేష్, బాలరాజు, ఎల్లయ్య, దేవదాస్, సత్యం, శంకర్, రవి, అశోక్, రవీందర్, ఆసాములు తదితరులు పాల్గొన్నారు

## జిఎస్టీ వాతలపై గడ్కరీ గరం గరం

కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండింతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతమంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకున్నా మళ్లీ రెన్యువల్ చేసుకోవడం లేదని.. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది. బీమా ప్రీమియంలను తరచుగా పెంచడం, ఎక్కువ జీఎస్టీ రేటు కారణంగా చాలా మంది పాలసీదారులు ప్రీమియం చెల్లించలేక పోతున్నారని సంఘం పేర్కొంది.

# ప్రిక్వార్టర్స్ చేరిన లక్ష్యసేన్!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత షట్లర్లు దుమ్మురేపుతున్నారు. ఇప్పటికే మహిళల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రీ క్వార్టర్స్ చేరగా.. తాజాగా పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. బుధవారం జరిగిన తన చివరి లీగ్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ 21-18, 21-12 తేడాతో ప్రపంచ నాలుగో ర్యాంకర్, ఇండోనేషియా షట్లర్ జొనాథన్ క్రిస్టీపై విజయం సాధించింది. తొలి గేమ్‌లో ఇండోనేషియా బాక్సర్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొన్న లక్ష్యసేన్.. ఓ దశలో 2-8తో వెనుకబడి ఓటమి దిశగా సాగాడు. కానీ ఆ తర్వాత అద్భుత పుంజుకొని ఆధిక్యం సాధించడంతో పాటు గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌లోనూ ఇదే జోరును కనబర్చి సునాయసంగా విజయం సాధించాడు. దాంతో గ్రూప్-ఎల్ నుంచి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. మొత్తం 16 గ్రూప్స్ నుంచి ఒక్కో ప్లేయర్ క్వార్టర్ ఫైనల్‌కు చేరనున్నారు. అంతకుముందు తెలుగు తేజం పీవీ సింధు రెండో విజయాన్ని నమోదు చేసింది. తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో సింధు 21-5, 21-10 తేడాతో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాను ఓడించింది. ఈ గెలుపుతో ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకుపడింది. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది.




## పారిస్‌లో రాణిస్తున్న పీవీ సింధు



పారిస్ ఒలింపిక్స్-2024లో భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో బుధవారం జరిగిన ఉమెన్స్ సింగిల్ మ్యాచ్‌లో ఎస్తేనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాపై 21-5, 21-10 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ప్రిక్వార్టర్స్‌కు చేరింది. 73వ ర్యాంకర్ క్రిస్టినా కూబాపై పదో సీడ్ సింధు ఆది నుంచి విరుచుకుపడింది. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటిలోనే మూడు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత సింధు తిరిగి వెనక్కి చూడలేదు. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా తొలి గేమ్‌ను ఏకపక్షంగా మార్చింది. అదే జోరును రెండో గేమ్‌లోనూ కొనసాగించి రౌండ్-16కు చేరింది. మ్యాచ్‌ను 34 నిమిషాల్లోనే ముగించింది. గ్రూప్-ఎమ్‌లో సింధు అగ్రస్థానంలో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో గెలిచి నాలుగు పాయింట్లు సాధించింది. తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన అబ్దుల్ రజాక్‌పై సింధు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించింది. కేవలం 29 నిమిషాల్లోనే 21-9, 21-6తో మ్యాచ్‌ను ముగించింది. కాగా, రియో ఒలింపిక్స్‌లో రజతం, టోక్యోలో కంచు మోత మోగించిన సింధు ఈ విశ్వక్రీడల్లోనూ పతక లక్ష్యంగా బరిలోకి దిగింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింధు పతకం సాధిస్తే .. ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఆమె చరిత్రకెక్కుతుంది. గత కొన్నాళ్లుగా తమ సామర్థ్యానికి తగ్గట్లుగా ప్రదర్శన చేయనప్పటికీ సింధు విశ్వక్రీడల్లో తిరిగి సూపర్ ఫామ్‌లోకి రావడం భారత్‌కు శుభసూచకం.

## మా కుర్రాళ్ల ఆటే ఆకర్షించింది

తాను వేసిన చివరి ఓవర్ మ్యాజిక్ కంటే.. కుర్రాళ్లు ఆడిన ఆటతీరే బాగా ఆకర్షించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 200లకు పైగా స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలన్నాడు. తాను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదని, నాయకుడిగా ఉండాలనేదే తన కోరిక అని చెప్పాడు. మంగళవారం రాత్రి శ్రీలంకతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ విజయంలో సూర్య కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 'చివరి ఓవర్ మ్యాజిక్ కంటే మా కుర్రాళ్లు బ్యాటింగ్ చేసిన ఆటతీరే నన్ను ఆకర్షించింది. బ్యాటింగ్‌లో 30/4, 48/5 స్కోరు సమయంలో మా కుర్రాళ్లు బాగా ఆడడంతో ప్రత్యర్థిపై పోరాడే అవకాశం మాముందుంది. ఈ పిచ్‌పై 140 పరుగులను కాపాడుకోవడం పెద్ద కష్టమేం కాదు. మేము ఫీల్డింగ్ చేసే సమయంలో మా ప్లేయర్స్‌కు ఒకటే చెప్పా. గంటన్నరలో చివరి నిమిషం వరకూ మనస్సును నిమగ్నం చేస్తే విజయం సాధించవచ్చని చెప్పాను. 200ం స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలి. అప్పుడే జీవితం సమతూకంగా అనిపిస్తుంది' అని అన్నాడు. మా యువ ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. దీంతో నా పని తేలికైంది. గ్రౌండ్‌లో, డ్రెస్సింగ్ రూమ్‌లో పాజిటివ్ దృక్పథం ఉంది.




## పుంజుకున్న దీపికా కుమారి



మహిళల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో దీపికా కుమారి ప్రీక్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. ప్యారిస్ ఒలింపిక్స్ మ్యాచ్‌లో దీపిక 6-2తో నెదర్లాండ్స్‌కు చెందిన క్వింటీ రోఫెన్‌ను ఓడించింది. క్వింటిపై దీపిక 2-0తో ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. దీపిక తొలి సెట్‌లో 29 పాయింట్లు సాధించగా.. నెదర్లాండ్స్‌కు చెందిన ఆమె ప్రత్యర్థి 28 పాయింట్లు చేసింది. తొలి సెట్‌లో ఆధిక్యంలోకి వెళ్లిన దీపిక 27-29 స్కోరుతో క్వింటి చేతిలో రెండో సెట్‌ను కోల్పోయింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య మ్యాచ్ 2-2తో సాగింది. అయితే, దీపిక మూడో సెట్‌లో పుంజుకుని 4-2తో ఆధిక్యంలో నిలిచింది. అప్పటికి.. దీపిక 25 పాయింట్లు సాధించగా, క్వింటీ 17 పాయింట్లు చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఈ క్రీడాకారిణి మొదటి షాట్‌ను బయట ఆడడంతో ఆమెకు పాయింట్ రాలేదు. దీంతో తర్వాతి సెట్‌లో దీపిక ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా సులువైన విజయాన్ని నమోదు చేసింది. దీపిక రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆగస్టు 3న జరగనుంది. అందులో దీపిక ప్రత్యర్థి జర్మనీకి చెందిన మిచెల్ క్రోపెన్‌తో తలపడనుంది.

## పతకానికి చేరువలో భారత బాక్సర్ లవ్లీనా!

భారత మహిళా బాక్సర్, ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బోర్గహైన్ మరోసారి సత్తా చాటింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల బాక్సింగ్ 75 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరి మెడల్‌కు అడుగు దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా విజయం సాధిస్తే బ్రాంజ్ మెడల్ ఖాయం అవుతోంది. బాక్సింగ్‌లో సెమీఫైనల్ చేరిన ఇద్దరు అథ్లెట్లకు బ్రాంజ్ మెడల్స్ ఇస్తారనే విషయం తెలిసిందే. మిగతా ఈవెంట్లలా బాక్సింగ్‌లో కాంస్య పోరు నిర్వహించరు. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో లవ్లీనా బోర్గహైన్ 5-0తో నార్వే బాక్సర్ సున్నివా హెూఫ్‌స్టాడ్‌పై విజయం సాధించింది. మ్యాచ్ ఆసాంతం పూర్తి ఆధిపత్యం చెలాయించిన లవ్లీనా.. తన పంచ్ పవర్‌తో ప్రత్యర్థిని చిత్తు చేసింది. ముఖ్యంగా తన డిఫెన్సివ్ టెక్నిక్‌తో జడ్జీలను ఆకట్టుకుంది. టోక్యో ఒలింపిక్స్ 2020లో 69 కేజీల విభాగంలో తలపడిన లవ్లీనా బ్రాంజ్ మెడల్‌తో సత్తా చాటింది. ఈ సారి 75 కేజీల విభాగంలో 8వ సీడ్‌గా బరిలోకి దిగిన లవ్లీనా రెండో పతకంపై గురి పెట్టింది. ఆదివారం(ఆగస్ట్ 4) జరిగే క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా బోర్గహైన్.. చైనా టాప్ సీడ్ బాక్సర్, టోక్యో సిల్వర్ మెడలిస్ట్ లి కియాన్‌తో తలపడనుంది. లవ్లీనా కంటే లి కియాన్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ ఒక్క మ్యాచ్ గెలిస్తే రెండు ఒలింపిక్స్ మెడల్స్ సాధించిన తొలి బాక్సర్‌గా లవ్లీనా చరిత్రకెక్కుతుంది. మహిళల సింగిల్స్ టేబుల్ టెన్నిస్‌లో భారత ప్లేయర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ రౌండ్ 16లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన రౌండ్ 32 మ్యాచ్‌లో శ్రీజ 4-2 తేడాతో సింగపూర్ ప్లేయర్ జియాన్‌ను ఓడించింది. మొత్తం 6 సెట్ల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10 తేడాతో శ్రీజ విజయం సాధించింది. తొలి సెట్‌ను తృటిలో చేజార్చుకున్న శ్రీజ.. రెండో సెట్‌లో పోరాడి గెలిచింది. మూడు, నాలుగు సెట్లలో మాత్రం శ్రీజ అవోకగా విజయం సాధించింది. ఐదో సెట్‌లో సింగపూర్ ప్లేయర్ విజయం సాధించగా.. చివరి సెట్‌లో శ్రీజ గెలుపొందింది. ఈ గెలుపుతో ఒలింపిక్స్ రౌండ్ 16లోకి ప్రవేశించిన రెండో భారత క్రీడాకారిణిగా శ్రీజ రికార్డ్ సాధించింది. ఇప్పటికే మనికా బాత్రా రౌండ్ 16కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

## వాక్ ఫర్ ఇన్నోవేషన్‌తో ప్రతిభ వెలికితీత

**జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజనేయులు**




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 31 (జనం సాక్షి):**
గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులను వెలికి తీసే లక్ష్యంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజనేయులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం నిర్వహించిన వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుండి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య అంటే ఏదైనా ఒక రంగానికి / పరిశ్రమకి లేదా మనం రోజు చేసే కార్యకలాపాలకు ఆంటంకం కలిగించేది అని శారీరక ఒత్తిడి లేకుండా విత్తనాలు నాటడం ఏలా! వ్యవసాయం భుములో రాళ్ళని తీయడం ఏలా! ప్రజలకు నూతన ఆవిష్కరణ సంస్కృతి పై అవగహన కల్పించడం తో పాటు గ్రామీణ ఆవిష్కర్తలు, ప్రజలకు సాధికారత కల్పించడం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలోకి సులువుగా వెళ్ళాలని జిల్లా లోని యువత తమ భాగస్వామ్యం పంచుకోవాలని వారి వారి గ్రామంలోని వాడలోని తెలియజేయాలని కోరారు. డిఇఓ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక జీవనోపాది సవాళ్ళ గురుంచి చర్చలో ప్రజలను నిమగ్నం చేయడం ద్వారా సృజనాత్మక పరిష్కారాలను ప్రారభించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా లీడ్ సాహిల్, గ్రాస్ రూట్ ఫాల్లో రమేష్, డిస్ట్రిక్ట్ ఇన్నోవేషన్ కో ఆర్డినేటర్ వడ్డేపల్లి సుదీర్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, పిడిలు, యూత్ కో ఒర్డినేటార్ కరున్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఫకల్టీస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ, చీటింగ్ కేసులో జిహెచ్ఎంసి అధికారులు అరెస్ట్

**రాజేంద్రనగర్,జూలై 31(జనంసాక్షి) :**
అధికారం అడ్డుగా పెట్టుకొని, నకిలీ పత్రాలు సృష్టించి పథకం ప్రకారం సొమ్ము చేసుకున్న రాజేంద్ర నగర్ జిహెచ్ఎంసి అధికారులులను ఫోర్జరీ చీటింగ్ కేసులో స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఫోర్జరీ మోసం కేసులో నలుగురు జిహెచ్ఎంసి అధికారులు నిందితులుగా బహిరంగ భూములకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించారు. రాజేంద్రనగర్ మండలం ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన 43, 44, 46 జిహెచ్ఎంసి అధికారులను నిర్వహించడం ద్వారా జిహెచ్ఎంసి నుండి బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కుల (టిడిఆర్) సర్టిఫికేట్ పొందారు. ఇందులో నిందితులుగా జిహెచ్ఎంసి టిపిఎస్ మహమ్మద్ ఖబీరుల్లా ఖాన్, ఎన్. కృష్ణ మోహన్, డివై. సిటీ ప్లానర్, కె.శ్రీనివాస్ రెడ్డి, డివై. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఎల్ ఏ, దీపక్ కుమార్, సర్వేయర్, భూసేకరణ డైరీ ఫారం, పీవీఎన్ఆర్ పిల్లర్ నంబర్ 213 నుంచి ఆర్ఆర్ జిల్లా గండిపేట్ మండలం కిస్మత్‌పూర్ గ్రామం వరకు సై నెం. ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన 43, 44, 46. నిందితులు ఎ-1) ముక్రం, ఎ-2) అష్ఫాక్, ఎ-3) ముకద్దీర్ రోడ్డు ప్రభావిత ప్రాంతం ఎ1/ముక్రమ్‌కు చెందినదని పేర్కొంటూ నకిలీ పత్రాలను సమర్పించారు. ఇంకా, ఎ1ముక్రం నుండి ఎ.3 ముఖద్దీర్ వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి ఎ4 మహమ్మద్ కబీర్ ఉల్లా ఖాన్ నుండి 7 దీపక్ కుమార్ వరకు ఫైల్‌ను ఎ1 ముక్రం/ముక్రమ్‌కు అనుకూలంగా ప్రాసెస్ చేయడానికి నిర్వహించారు. ఆ విధంగా, ఎ1 ముఖరం నుండి ఎ.3 ముఖద్దీర్ వరకు, ప్రభుత్వ ఉద్యోగులు/ఎ4 మహమ్మద్ కబీర్ ఉల్లా ఖాన్, నుండి ఎ7 దీపక్ కుమార్ వరకు వాస్తవాలను తప్పుగా చూపడం ద్వారా ఎ1ముక్రంకు అనుకూలంగా ఫైల్‌ను ప్రాసెస్ చేశారు. దీని కారణంగా, ఎ1/ముక్రంకు అనుకూలంగా టిడిఆర్ జారీ చేయబడింది. తదనంతరం, ఎ.1 నుండి ఎ.3 వరకు టిడిఆర్. కోసం రూ. ఒక బిల్డర్‌కు 5.78 కోట్లు విక్రయ ప్రక్రియలను తమలో తాము పంచుకున్నారు. ఈ వ్యవహారంపై రాజేంద్రనగర్ పోలీసులు దృష్టి సారించిఎ4 నుండి ఏ7 వరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## అర్హులైన లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలి

- **మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31 (జనంసాక్షి) :**
కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో బుధవారం డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేతి వృత్తుల వారికీ పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించి పోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. ఈ స్కీం లో దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా 50 వేలురెండు మూడు విడతలలో లక్ష,రెండు లక్షలు అందజేస్తారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పని తీరును మెరుగు పరచుకోవాలన్నారు. పట్టాన ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యా కై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తు కు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్ లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ, పరిశ్రమలు, డిఆర్ డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలనీ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు.రెండవ దశరైతురుణ మాఫీ పూర్తయినందున బ్యాంకర్లు పంటరుణాల పునరుద్దరణ వేగవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టరు వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ఎజిఎం శ్రీలక్ష్మి శ్రావ్య, కెనరా బ్యాంకు డిజిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్బిఐ అధికారి పల్లవి, నాబార్డ్ డిడిఎం పి.అఖిల్, కృష్ణకాంత్ రాయ్, జిఎండిఐసి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీరేఖ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్బిఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు

- **అగస్టు18వ తేది వరకు అవకాశం**
- **పీపుల్స్ డీగ్రీ కళాశాల కోఆర్డినేటర్ నాగేశ్వర్ చారి**

**తాండూరు జులై 31(జనంసాక్షి) :**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పీపుల్స్ డీగ్రీ కళాశాల కోఆర్డిఓనేటర్ నాగేశ్వర్ చారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరికకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణులు అయిన వారు ఓపెన్ డిగ్రీలో చేరవచ్చన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీలో ఆన్‌లైన్ చేరవచ్చన్నారు. ఆగస్టు 18వ తేది వరకు అడ్మిషన్లు చేరేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. అదే విధంగా ఓపెన్ డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు 18వ తేదిలోపు గడువు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు పీపుల్స్ కళాశాలలోని స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## జిహెచ్ఎంసి పార్కులు ఆహ్లాదాన్ని పంచేవిగా ఉండాలి



**జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి**

**శేరిలింగంపల్లి, జూలై 31 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో నెలకొని ఉన్న పార్కులు ప్రజలకు, సీనియర్ సిటిజన్స్ కు ఆహ్లాదకరమైన వాతావరణంలో పంచే విధంగా మన్నికతో కూడుకొని ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని యూసఫ్ గూడా సర్కిల్ కృష్ణ కాంత్ పార్క్, యూసఫ్ గూడ బస్తీ, ఆర్కే కాలనీ, కళ్యాణ్ నగర్ తదితర ప్రాంతాలలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్సి మాట్లాడుతూ... ప్రకృతికి, మనిషికి విడదీయరాని అనుబంధం ఉందని, పచ్చదనం ఎప్పుడూ మనిషికి ఆనందాన్నిస్తుంది అనడంలో సందేహం లేదని తెలిపారు. అందుకే ఆనందోత్సాహాల కోసం నగరంలోని కాలనీలలో దీర్ఘకాలికంగా పార్కులను నెలకొల్పి వాటి మన్నికను పర్యవేక్షిస్తుండడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యూసఫ్ గూడా సర్కిల్ పరిధి కృష్ణ కాంత్ పార్క్ ఎంతో చారిత్రాత్మక నేపథ్యాన్ని కలిగి ఉందని, ఇలాంటి పారుకులను ప్రత్యేక శ్రద్ధతో సుందరంగా తీర్చిదిద్ది స్థానికులకు, సీనియర్ సిటిజన్స్ కు, సేదదీరేందుకై వచ్చిన ఔత్సాహికులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా హార్టికల్చర్ విభాగం అధికారులు నిరంతర పర్యవేక్షణను కొనసాగించాలని సూచించారు. ప్రకృతి పచ్చదనంగా బాసిల్లినప్పుడే పరిశుభ్రమైన వాతావరణం, సకాలంలో వర్షాలు, మనిషి మనుగడకు జీవనాధారమైన నీరు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడానికి దోహదపడాలని జెడ్ సి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయక్, అనిల్ కుమార్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగుల సేవలు మరువలేనివి

**సైబరాబాద్ జాయింట్ సిపి జోయల్ డేవిస్**



**శేరిలింగంపల్లి, జూలై 31 (జనంసాక్షి) :** దశాబ్దాల తరబడి వ్యక్తిగత జీవితాలను, పలు సందర్భాలలో ప్రాణాలను సైతం పణంగాపెట్టి ఉద్యోగాన్ని నిర్వర్తించడంతోపాటు విజయవంతంగా ఉద్యోగ విరమణను పొందిన సదరు ఉద్యోగి ఒక గొప్ప యోధుడని, అతని సేవలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ జాయింట్ సిపి జోయల్ డేవిస్ పేర్కొన్నారు. బుధవారం కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రసంగించారు. ఇందులో భాగంగా వివిధ స్థాయిలలో విధినిర్వహణ చేపట్టి ఉద్యోగ విరమణ పొందిన ఏడుగురు పోలీస్ అధికారులకు కమిషనరేట్ కార్యాలయంలో జాయింట్ సిపి ఘన సన్మానం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ విభాగంలోకి వచ్చే పోలీసు ఉద్యోగ నిర్వహణ బాధ్యత ఎంతో సవాళ్లతో కూడుకుందని, శాంతి భద్రతల పరిరక్షణ, నేర ప్రవృత్తిని నిరోధించడానికై ఎన్నో సందర్భాలలో వ్యక్తిగత జీవితంతో పాటు ప్రాణాలను సైతం పణంగా పెట్టడం పోలీసు ఉద్యోగానికే చెల్లుతుందన్నారు. దశాబ్దాల పాటు సాహసోపేత విధినిర్వహణను విజయవంతంగా పూర్తిచేసి బుధవారం పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు సముచిత గౌరవం, ఉద్యోగ సంతృప్తిని కల్పించాలన్న ప్రధాన ఉద్దేశంతో పదవి విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులకు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఉద్యోగ విరమణలో భాగంగా సన్మానం అందుకున్న వారిలో సి సి ఆర్ బి విభాగం సబ్ ఇన్స్పెక్టర్ ఎం. గజేందర్, చేవెళ్ల ట్రాఫిక్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ జి. విటల్ రెడ్డి, సైబరాబాద్ సిటిసి విభాగం సబ్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మణ్ నాయక్, దుండిగల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వి. చంద్రకళ, శంకర్పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కె. పెంటయ్య, ఏఆర్ ఎస్ఐ లు ఎల్. బీమ్ సింగ్, జి వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కే రంగా రంగనాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ అడ్మిన్ విభాగం ఏడిసిపి రవిచంద్రన్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, ఏఎస్ఐ జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
01 ఆగస్టు 2024

# కార్మికుల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ఏఐటీయూసీ

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఏఐటీయూసీ పని చేస్తోందని మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియాలోని కేకే5,ఇంక్లైన్ గనిలో ఏఐటీయూసీ యూనియన్ అధ్వర్యంలో,కెకె5గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కుల రక్షణ మరియు సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ఏఐటీయూసీ యూనియన్ ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటుందని కార్మిక సోదరులకు తెలియజేసారు. సింగరేణి సంస్థలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు లక్ష్యాన్ని అధిగమించిన సందర్భంగా మందమర్రి ఏరియాలోని కార్మిక సోదరులందరికి అభినందనలు తెలిపారు.. సింగరేణి సంస్థను కార్మిక సోదరులందరు సమిష్టి కృషితో లాబాల్లోకి తెస్తుంటే,, సింగరేణి యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. కార్మికుల సంక్షేమ మరియు రక్షణ విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇకనైనా యాజమాన్యం ఈ విషయంలో తన వైఖరి మార్చుకుని కార్మికుల సంక్షేమ విషయంలో ముందుండాలని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయాలనీ చూస్తుంటే,,ప్రైవేటికరణ ని వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రైవేట్ విషయం లో కేంద్ర ప్రభుత్వనికి మద్దతు పలకడం సిగ్గు చేటు అని అన్నారు. సింగరేణి ప్రైవేట్ కరణకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకి అన్ని కార్మిక సంఘాలు మరియు కార్మిక సోదరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణి లో భూగర్భ గనులు ఒక్కొక్కటిగా మూతపడుతూ ఉంటే సింగరేణి యాజమాన్యం మాత్రం చోద్యం చూస్తున్నదని మండిపడ్డారు. ఇకనైనా సింగరేణి యాజమాన్యం కళ్ళు తెరుచుకొని కొత్త భూగర్భ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం గత రెండు సంవత్సరాలనుండి కార్మికులకు అందజేయాల్సిన సిఎంపిఫ్ చిట్టీలను ఇవ్వడం లేదని,, సరైన సమయంలో కార్మికుల సిఎంపిఫ్ వివరాలను కార్మికులకు తెలపక పోవడం వలన కార్మికులు అయోమయానికి గురి అవుతున్నారని, ఇకనైనా యాజమాన్యం ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపించి వెంటనే సిఎంపిఫ్ చిట్టీలను కార్మికులకు అందజేయాలని యాజమాన్యాన్ని కోరారు. సీఐటీయూ నాయకులు ఏఐటీయూసీ యూనియన్‌పై అనవసరం గా అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికయినా సీఐటీయూ నాయకులు తమ విధానం మార్చుకోకపోతే కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని అన్నారు. యాజమాన్యం కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి లో కూడా పెర్క్స్ పైన ఇన్కమ్ టాక్స్ ని చెల్లించాలని యాజమాన్యం ని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి లో పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్,,ఫిట్ వైస్ ప్రెసిడెంట్ గోవిందుల రమేష్,,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్,,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, కేకే5 మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ నాగేశ్వర్ నాయక్,, పిట్ కమిటీ సభ్యులు సట్ల కొండయ్య,,గుమ్మడి సంపత్,,జువ్వజీ శ్రీనివాస్,,అంథోని దినేష్,,సుంకరి గట్టయ్య,, గోత్త గిరిప్రసాద్,, భూక్యా తిరుపతి,,సాదుల సంపత్,,గాజ హేమ చందర్,,ఏఐటీయూసీ కార్యకర్తలు,, కార్మిక సోదరులు మరియు మహిళా కార్మిక సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి హాస్పిటల్ ఎత్తివేసే ప్రక్రియను సింగరేణి వెంటనే విరమించుకోవాలి

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్

(మందమర్రి, జనంసాక్షి)

బెల్లంపల్లి హాస్పిటల్ ఎత్తివేసే ప్రక్రియను సింగరేణి వెంటనే విరమించుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. సింగరేణికి జీవగడ్డ బెల్లంపల్లి మందమర్రి సోమ గూడెం గోలేటి డోర్లీ తాండూర్ ఐబి చుట్టుపక్కల ఉన్న కార్మికులు కార్మిక కుటుంబాలు బెల్లంపల్లి పట్టణం మీద ఆధారపడి నివసిస్తున్న కార్మికుల ఆరోగ్య విషయమై సింగరేణి యాజమాన్యం రక్షణ చర్యలో భాగంగా వైద్య విధానాన్ని పటిష్ట అనుభవజ్ఞులైన డాక్టర్లను సూపర్ స్పెషాలిటీ డాక్టర్లను సింగరేణి కార్మిక వర్గం ఆరోగ్య విషయంలో నియమాలు పాటించడం లేదన్నారు. డాక్టర్ల కొరత లేకుండా చూడాల్సిన సింగరేణి యాజమాన్యం సింగరేణి కార్మికుల భవిష్యత్తు బెల్లంపల్లి పట్టణంలో లేదనే దురుద్దేశంతో బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ కనుమరుగు చేయుటకు సింగరేణి యాజమాన్యం కుట్రలు చేయడానికి పూనుకున్నదని, దాన్ని వెంటనే సింగరేణి యాజమాన్యం విరమించుకొని బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ ను నూతన ఆధునిక టెక్నాలజీ యంత్రాలను, డాక్టర్లను సమకూర్చాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నదని, బెల్లంపల్లి పట్టణాన్ని ఆధునికరించాల్సిన పల్లె ప్రజలను పట్టణంపై ఆధారపడి జీవిస్తున్నారు ఆ పట్టణంలో సింగరేణి యాజమాన్యంతో డి ఎఫ్ ఐ నిధులతో సమకూర్చాల్సిన వైద్య సేవలను అక్కడి ప్రజలకు అందకుండ చేయడానికి పట్టణ ప్రజలు పల్లె ప్రజలు సింగరేణి యాజమాన్యాన్ని నిలదీయాల్సినటువంటి అవసరం ఉందని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేయుచున్నాము సింగరేణి పై ఆధారపడిన పల్లె ప్రజల పట్టణ ప్రజల వైద్య పరంగా పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నదని విషయాన్ని గ్రహించాలని దానిలో భాగంగానే సింగరేణి పల్లె ప్రాంతాలను పేరుతో సింగరేణి యాజమాన్యం కొన్ని నిధులను కేటాయించిందని విషయాన్ని మర్చిపోకుండా ఉండాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది కాబట్టి సింగరేణికి మమేకమైన పట్టణ పల్లె ప్రాంతాలను ప్రజలను ప్రజల వైద్యానికి సంబంధించిన సింగరేణి ఏరియా హాస్పిటల్ బెల్లంపల్లిలో ఆ హాస్పటల్ భవనాన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం కూడా సింగరేణి యాజమాన్యంపై ఉంది కాబట్టి సింగరేణి యాజమాన్యం విధానాన్ని వ్యతిరేకిస్తూ రేపు జరిగే ఒక రోజు నిరాహార దీక్షలో సింగరేణి కార్మిక వర్గంతో పాటు సింగరేణి పల్లె ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఎమ్మెల్యేలు ఎంపీలు మరియు ప్రజా ప్రతినిధులు సింగరేణి హాస్పిటల్ ను ఎత్తివేయకుండా ఆపుకోవలసిన అవసరం ప్రజాప్రతినిధులపై ఉందని ప్రజా ప్రతినిధులు ప్రజల పక్షాన కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఒకరోజు జరిగే నిరాహార దీక్షలో భాగస్వాములై సింగరేణి యాజమాన్యానికి ఒక నివేదిక పంపించుటకు భాగస్వాములు కావాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేస్తా ఉంది ఈ విధానాన్ని సింగరేణి యాజమాన్యం విరమించుకొని ఏరియా హాస్పిటల్ ను పునరుద్ధరిస్తూ అక్కడ డాక్టర్ల కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సింగరేణి ఎండి గారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షుడు నీరటి రాజన్న దేవి సత్యం జైపాల్ సింగ్ బెల్లంపల్లి మందమరి నాయకులు గుడిసెల శ్రీహరి గోల్ల అంజన్న పాల్గొన్నారు

# బీసీలకు అన్యాయం చేస్తే ప్రత్యేక పార్టీ తప్పదు

- కులగనన చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే తడఖా చూపిస్తాం
- బీసీలకు పిసిసి ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు
- సమగ్ర కులగణన సాధన ముగింపు బహిరంగ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక.



కరీంనగర్ బ్యూరో, జులై 31 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు అన్యాయమే తలపెడుతున్నాయని, ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకొక మాట మాట్లాడుతూ బీసీలను తరతరాలుగా మోసం చేస్తూనే ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీలపై ఇలాగే మోసం చేస్తూ, వివక్షత చూయిస్తూ, అనిచివేస్తే బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్రంలో బీసీల కోసం ఒక రాజకీయ వేదికను తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి "సమగ్ర కులగనన సాధన యాత్ర" పేరుతో కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు సమగ్ర కుల గణన సాధన యాత్ర చేపట్టారు, పది జిల్లాలు, 17 రోజులపాటు కొనసాగిన యాత్ర బుధవారం రోజు కరీంనగర్ జిల్లాకు చేరుకుంది. స్థానిక తెలంగాణ చౌక్ వద్ద సమగ్ర కుల గణన సాధన యాత్రకు వందలాదిమంది బీసీ శ్రేణులు డప్పు చప్పుళ్ళు , డోలు వాయిద్యాలు, బోనాలతో స్వాగతం పలికారు తెలంగాణ చౌక్ నుండి ర్యాలీగా బయలుదేరి రెవిన్యూ గార్డెన్ వరకు చేరుకొని కులగనన సాధన యాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే సమగ్ర గులగనను చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడిచిన సమగ్ర కులగనునకు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం బీసీలను మోసం చేయడమే అన్నారు. సమగ్ర కులగనన చేసి బీసీ రిజర్వేషన్లను పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఎన్నికల ప్రచార సభల్లో సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని గెలిపిస్తే సామాజిక రిజర్వేషన్లు రద్దు చేస్తారని పదే పదే ప్రచారం చేసి ఇప్పుడు తీరా ఎన్నికల తర్వాత కులగలనన చేసి రిజర్వేషన్లు పెంచాలని బీసీలు అడుగుతున్న ఇప్పటివరకు సమాధానం చెప్పకపోవడం ఏమిటని ఆయన నిలదీశారు. కులగణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిసి మంత్రులు తీసుకోవాలని, ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఆబాధ్యత తీసుకొని బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కోరారు. సమగ్ర కులగన చేయకపోతే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఇంకా ఉధృతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చేపట్టి, ఆగస్టు 9వ తేదీన ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. అవసరమైతే రాహుల్ గాంధీని కలిసి కులగనన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన ఆవశ్యకతను ఆయనకు చెప్తామని ఆయన అన్నారు. ఆగస్టు చివరి వారంలో సమగ్ర గుణగణ చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో లక్ష మందితో బీసీ కులగలనన మార్చ్ ను నిర్వహించి హైదరాబాద్ ను దిబ్బందిస్తామని ఆయన హెచ్చరించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, కుదారపు గణేశ్ చారి, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, బాలగోని బాలరాజ్ గౌడ్, శేఖర్ సగర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు టి.విక్రమ్ గౌడ్, జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ కనకాల, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజూ రాకేష్ చారి, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, వరాల జ్యోతి, జివిఎస్ ఆనంద్, మాచర్ల అంజయ్య , రంగు సంపత్, గంగిపెల్లి అరుణ, గాజుల నాగరాజు, సురేందర్, రాష్ట్రం నలుమూలల నుండి వందలాదిమంది పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

- వరంగల్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ ఎంజీఎం జూలై31 (జనంసాక్షి) :** సమీకృత మార్కెట్ (ఐ వి యన్ ఎం)నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లక్ష్మీపురం మార్కెట్ ఆవరణలో నిర్మితమవుతున్న సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్ నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మితమవుతున్న బస్టాండు నిర్మాణ పనులను తిలక్ రోడ్డు పోతన రోడ్ ప్రాంతంలో నిర్మితమవుతున్న స్మశాన వాటిక పనులను కమిషనర్ పరిశీలించారు.







# ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా

- ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు సన్మానం



**హైదరాబాద్, జులై 31 (జనంసాక్షి) :** రాజకీయంగా వెనుకబడిన ఆర్యవైశ్య జాతిని మేల్కొలిపి, వివిధ రాష్ట్రాల్లో నామినేటెడ్ పద వులు దక్కించుకొనేలా ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) తీర్మాణించింది. ఆలిండియా అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ అధ్యక్షతన న్యూఢిల్లీ%ూ%లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన పలువురు వైశ్యనాయకులను ఘనంగా సన్మానించారు. దాదాపు 37మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులుగా వివిధ పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన వారిని సైతం ఒకే వేదికపైకి తీసుకు వచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా వైశ్యజాతి ప్రజా ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని, ఆర్థికంగా వెనుకబడిన వైశ్యజాతి బిడ్డల చదువులు, వారి అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులకు రాజకీయంగా ప్రాధాన్యత దక్కేలా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నాయకులు సురేందర్ గుప్తా, రాజీవ్ మిట్టల్, కక్కిరాల రమేష్, సదరన్ ట్రావెల్స్ ఎండీ కృష్ణ మోహన్, 28 రాష్ట్రాల ఐవీఎఫ్ అధ్యక్షులు, ఐవీఎఫ్ ఫౌండర్ మెంబర్స్, వివిధ రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పాల్గొన్నారు.

# రెండు ఆటోలు ఢీ

- కూలీలకు తీవ్ర గాయాలు

**బోథ్ జూలై 30(జనంసాక్షి) :** బోథ్ మండల కేంద్రము లో బోథ్ కరత్వాడ రోడ్ లో బుధవారం పొద్దుపోయాక జరిగిన రోడ్డు ప్రమాదం లో రెండు ఆటోలు ఒకటిఒకటి ఎదురుగా ఢీకొన్నాయి.ఈ సంఘటన లో కరత్వడ నుండి బోథ్ కు వస్తున్న ఆటో లో 6 మహిళా కూలీలకు, బోథ్ నుండి కరత్వడ వెళు న్న ఆటో లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన లో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము పేర్కొన్నారు.







Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370